19 . 11. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

బుధవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 170 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## రైతులపై ముసలి కన్నీరు కాస్తున్న బీఆర్ఎస్

- కేటీఆర్ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే పాయల్ కౌంటర్

ఆదిలాబాద్ వెలుతురు నవంబర్ 18:

పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నడు రైతులను పట్టించుకోలేదని, ఇప్పుడు అధికారం పోయాక రైతుల పక్షాన పోరాడుతామని ఆ పార్టీ వర్కింగ్

## తుదిదశకు శాసనమండలి పునరుద్ధరణ పనులు

పనులు పరిశీలించి సూచనలు చేసిన సిఎం రేవంత్



## కామన్‌వెల్త్ లర్నింగ్‌తో ఓపెన్ వర్సిటీ ఒప్పందం

సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన అవగాహన



## కోటి మంది మహిళలకు కోటి చీరలు

- అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీర
- నేడు ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పంపిణీ ప్రారంభం
- ఇందిరమ్మ చీరలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 18:



కోటి మంది మహిళలకు కోటి చీరలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందిరమ్మ చీరలకు



## పంచాయతీ ఎన్నికలపై బీజేపీ ఫోకస్

- నేడు హుజూరాబాద్ లో పోలింగ్ బూత్ అధ్యక్షులు, సోషల్ మీడియా వారియర్స్ సమావేశం
- ముఖ్యఅతిథిగా హాజరై దిశా నిర్దేశం చేయనున్న కేంద్ర మంత్రి బండి సంజయ్
- రెండేళ్ల కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేలా కార్యాచరణను ప్రకటించనున్న బండి సంజయ్

## జల్ సంచయ్ జన్ భాగీదారీ అవార్డులు

- అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ రాష్ట్రం
- కేంద్ర జలశక్తి శాఖ ప్రకటన





న్యూఢిల్లీ,నవంబర్18( వెలుతురు):

జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన ఆరో జాతీయ జల అవార్డులు- 2024లో జాతీయ స్థాయిలో తెలంగాణ తొలి ర్యాంకును సాధించింది. కేంద్ర ప్రభుత్వం- 2024లో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 5,20,362 పనులని పూర్తిచేసింది. జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో

# కేంద్రం నిర్దేశించిన లక్ష్యంలో మేమూ భాగస్వామ్యం

- 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో 10శాతం ఉంటాం
- ఫ్యూచర్ సిటీ, ట్రిపుల్ ఆర్, మూసీ రివర్ ఫ్రంట్‌తో మార్పు
- వేగంగా అనుమతులు లభిస్తేనే పురోగతి సాధ్యం
- పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో రేవంత్ రెడ్డి





హైదరాబాద్, నవంబర్18 ( వెలుతురు):

హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో పాటు కొత్త నగరాన్ని నిర్మించాలని భావిస్తున్నట్లు సిఎం రేవంత రెడ్డి వెల్లడించారు. ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. తెలంగాణ రైజింగ్-2047 పేరుతో కొత్త ప్రణాళిక రూపొందించాం. ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ కూడా భాగమవుతుందన్నారు. అయితే తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్రం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని.. తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకంగా మారుతుందని చెప్పారు. హోటల్ ఐటీసీ కోహినూర్‌లో నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో సీఎం మాట్లాడారు. రాష్ట్రాలకు కేంద్రం



## ‘పీపుల్ సెంట్రిక్ డిజిటల్ గవర్నెన్స్’లో రోల్ మోడల్ గా తెలంగాణ

- ఏటా 10 లక్షల మంది యువతకు ‘ఏఐ’పై శిక్షణ
- మా దృష్టిలో టెక్నాలజీ అంటే ఒక సమానత్వ సాధనం
- ‘డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్’లో ఇతర రాష్ట్రాలకు బెంచ్ మార్క్
- ‘మీ సేవ సర్వీసెస్ ఆన్ వాట్సాప్’ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

ఎన్‌కౌంటర్‌లో పార్టీ అగ్రనేత హిడ్మా హతం

ఎదురుకాల్పుల్లో మొత్తం ఆరుగురు మావోల హతం

మారేడుమిల్లి,నవంబర్18( వెలుతురు):



మావోయిస్ట్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే అనేకమంది లొంగిపోగా, పలువురు అగ్రేతలు పోలీస్ తూటాలకు బలయ్యారు. తాజాగా మరో అగ్రనేత హిడ్మా సైతం నేలకొరిగాడు. వచ్చే మార్చి లోగా నక్సల్స్‌ను అంతం చేస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటనకుఅనుగుణంగా ఆపరేషన్ కగార్‌తో బలగాలు దూసుకు పోతున్నాయి. తాజాగా అల్లూరి

# రైతులను అన్నివిధాల మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

- కేంద్ర ప్రభుత్వ ఫసల్ బీమాను రాష్ట్రంలో ప్రవేశ పెట్టకుండా రైతులను అరిగోస పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం
- నల్లగొండ జిల్లా కలెక్టరేట్ వద్ద రైతు దీక్షకు ఏలేటి సంఘీభావం
- దీక్ష విరమింప జేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నల్లగొండ వెలుతురు నవంబర్ 18:

బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నల్లగొండ జిల్లా కలెక్టరేట్ వద్ద బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 24 గంటల పాటు చేపట్టిన రైతు నిరాహార దీక్ష కార్యక్రమానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. అనంతరం నిరాహార దీక్ష చేస్తున్న నాయకులతో దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను తుంగలో తొక్కి రైతులను మోసం చేస్తూ పాలన కొనసాగిస్తున్నారని మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నకలకు ముందు వరంగల్ డిక్లరేషన్ లో చేసిన హామీలను వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు . రైతులు కష్టపడి పండించిన పంట అకాల వర్షాలతో చేతికి రాకుండా పోవడం బాధాకరం అన్నారు. పంట నష్ట పోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాగో నష్ట పరిహారం ఇవ్వడంలేదని, కనీసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన అమలుపరిస్తే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఫసల్ బీమా యోజనను రాష్ట్రం లో అమలు పరచకుండా రైతులను ఈ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. పంట కొనుగోలులో కూడా తప్పు తరుగు పేరిట సంచికి 2 నుంచి 3 కిలోలు దాదాపు క్వింటాల్ కు 7 కిలోల మేర అంటే ఈ రాష్ట్రంలో కొనుగోలు చేసే ధాన్యంలో 7% పైగా తూకంలో కట్ చేసి సంవత్సరానికి 2800 కోట్ల భారీ





# జిన్నింగ్ మిల్లర్లతో మంత్రి తుమ్మల చర్చలు సఫలం

- నేటి నుండి యదావిధిగా పత్తి కొనుగోళ్లు
- త్వరలోనే అన్ని జిల్లాలలో జిన్నింగ్ మిల్లులు ప్రారంభం
- రైతులు ప్రతిపక్ష నాయకుల ఉచ్చులో పడవద్దు
- ప్రభుత్వం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని జిన్నింగ్ మిల్లర్లకు మంత్రి హామీ
- సోయాబీన్ కొనుగోలు పరిమితి కూడా ఎకరానికి 7.62 క్వింటాళ్ల నుండి 10 క్వింటాళ్లకు పెంపు
- కేంద్రం అనాలోచిత నిర్ణయాలతో కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు
- జిన్నింగ్ మిల్లర్లు పోరాడాల్సింది కేంద్రంతో, సీసీఐతో, రైతులకు ఇబ్బందుల సృష్టించడం సరికాదు

జిన్నింగ్ మిల్లర్ల సమస్యలపై సీసీఐ ఎండి లలిత్ కుమార్ గుప్తా, జిన్నింగ్ మిల్లర్ల అసోషియేషన్ తో మంగళవారం రోజున సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల

# 21న జాతీయ రహదారుల దిగ్బంధం

- పత్తి, సోయాబిన్ పంటలను వెంటనే కొనాలి
- పత్తి రైతులకు అండగా ప్రభుత్వం నిలవాలి
- ఆదిలాబాద్ పత్తి మార్కెట్ సందర్శించిన కెటిఆర్




ఆదిలాబాద్,నవంబరు18( వెలుతురు):

అన్నదాతలకు మద్దతుగా ఈ నెల 21న జాతీయ రహదారుల దిగ్బంధం నిర్వహించనున్నట్లు కెటిఆర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ అన్నదాతలు భారీగా తరలి రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. రైతాంగం ముఖ్యంగా పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఆందోళన చేపడుతున్నామని అన్నారు. ఈ క్రమంలో కేటీఆర్ పార్టీ సీనియర్ నేతలతో కలిసి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. ఆదిలాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డులో పత్తి, సోయా రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమకు ఎదురవుతున్న సమస్యలను

# నేడు కడపలో అన్నదాత సుఖీభవ

రైతులకు నగదు బదిలీ చేయనున్న చంద్రబాబు



కడప, నవంబర్18 (వెలుతురు):

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం కడప జిల్లాలో పర్యటించనున్నారు. కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రిలో 'అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్' కార్యక్రమంలో పాల్గొననున్నారు. అక్కడే రైతుల ఖాతాల్లో నగదు జమచేయనున్నారు. సిఎం పర్యటన సందర్భంగా పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 1 గంటకు హెలికాప్టర్‌లో పెండ్లిమర్రికి చేరుకోనున్న సీఎం.. అనంతరం వెల్లటూరులోని మన గ్రోమోర్ ఎరువుల సెంటర్‌ను

## తుదిదశకు శాసనమండలి పునరుద్ధరణ పనులు

**హైదరాబాద్,నవంబర్18( వెలుతురు):**

శాసనమండలి భవనం పనులు చివరిదశకు చేరాయి. పాత శాసనసభ భవనాన్ని అందంగా తీర్చి ముస్తాబు చేస్తున్నారు. దీంట్లో మండలి కార్యకలాలపు జరుగనున్నాయి. దీంతో రెండు సభలు ఒకే ప్రాంగణంలోకి అందుబాటులోకి రానున్నాయి. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో కలిసి అసెంబ్లీ ఆవరణలోని శాసన మండలి మరమ్మతు పనులు పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. పనులను సమీక్షించిన సిఎం పలు సూచనలు చేశారు. తుదిదశకు చేరుకున్న పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు మండలిని జూబ్లీహాల్‌లో నిర్వహిస్తున్నారు. దీంతో మండలికి వెళ్లాలంటే మంత్రులకు ఇబ్బందికరంగా మారింది. అలాగే ఏదైనా సమావేశం నిర్వహించేందుకు గతంలో జూబ్లీహాల్‌ను ఉపయోగించేవారు. తిరిగి దానిని పాతపద్దతిలో పునరుద్ధరించే అవకాశాలు ఉన్నాయి. అసెంబ్లీ కార్యదర్శ నరసింహాచార్యులు పలువురు అధికారులు కూడా స్పీకర్ వెంట వచ్చారు.

## కామన్‌వెల్త్ లర్నింగ్‌తో ఓపెన్ వర్సిటీ ఒప్పందం

**హైదరాబాద్,నవంబర్18( వెలుతురు):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ ఏర్పాటుకు కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ తో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ అవగాహన ఒప్పందంతో ప్రముఖ డిజిటల్ విశ్వవిద్యాలయంగా ఓపెన్ వర్సిటీ అభివృద్ధి చెందనున్నది. బోధన, అభ్యాసం, పరిశోధనలను మెరుగుపరచడానికి అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేస్తుంది. టెక్నాలజీ ద్వారా నాణ్యమైన విద్యను అందించనున్నది. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచడంతో పాటు వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలను బలోపేతం చేయడంతో పాటు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఒక నాలెడ్జ్ హబ్ గా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ మేరకు దాని సిఇవో అధ్యక్షుడు పీటర్ స్కాట్ కు ముఖ్యమంత్రి వివరించారు. ఈ సమావేశంలో కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ అధ్యక్షుడు పీటర్ స్కాట్, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, వైస్ చాన్స్ లర్ ఘంటా చక్రపాణి, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలకు కోటి చీరలు



సంబంధించి మంగళవారం మంత్రి సీతక్కతో కలిసి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరను అందించాలని అధికారులకు సూచించారు. బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించనున్నారు. చీరలను పూర్తిగా సిరిసిల్ల చేనేత కార్మికులు తయారు చేస్తున్నారు. ఉత్పత్తి ఆలస్యం అవుతున్న నేపథ్యంలో ఉత్పత్తికి అనుగుణంగా రెండు దశలుగా చీరల పంపిణీ చేపట్టాలని సీఎం అధికారులకు సూచించారు. తొలి దశలో గ్రామీణ ప్రాంతాల్లో చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఇందిరా గాంధీ జయంతి నుంచి డిసెంబరు 9 తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం వరకు గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. రెండవ దశలో పట్టణ ప్రాంతాల్లో మార్చి 1నుంచి మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం వరకు మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో చీరల నాణ్యత విషయంలో రాజీపడొద్దని, మహిళలకు నాణ్యమైన చీరలను అందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. సాంకేతికను వినియోగించుకుని ఇందిరమ్మ చీరల పంపిణీ పారదర్శకంగా జరిగేలా చూడాలని, పంపిణీ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మధ్యాహ్నం 12 గంటలకు నెక్లెస్ రోడ్ లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ చీరల పంపిణీని లాంఛనంగా ప్రారంభిస్తారు. అనంతరం సెక్రటేరియట్ నుంచి గ్రామీణ ప్రాంత మహిళలతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి మాట్లాడుతారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందుబాటులో ఉన్న కలెక్టరేట్ల నుంచి వీడియోకాన్ఫరెన్స్ లో పాల్గొనాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, ప్రిన్సిపల్ సెక్రెటరీ హ్యాండ్లూమ్స్ శైలజా రామయ్యర్, ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్. శ్రీధర్, సెర్ప్ సీఈవో డి.దివ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై ముసలి కన్నీరు కాస్తున్న బీఆర్ఎస్

ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ మండిపడ్డారు, ఆదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్, మాజీ మంత్రి జోగు రామన్న బిజెపి ప్రభుత్వం పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ రైతులకు మద్దతు ధర కల్పించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. దీనికోసం వేల కోట్ల నిధులను వెచ్చించి సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టడం జరుగుతుందన్నారు. గత 12 ఏళ్లుగా సిసిఐ కొనసాగిస్తున్న నిబంధనలే ఇప్పుడు కొనసాగుతున్నాయని, అందులో ఎలాంటి మార్పు లేదన్నారు. కేవలం రాజకీయం కోసం బిఆర్ఎస్ సీసీఐ కొత్త నిబంధనలను తీసుకువచ్చిందని అసత్య ప్రచారం చేస్తూ, రైతులను పక్కతో పట్టిస్తున్నారని మండిపడ్డారు. లిబీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలనే రైతుల ముసుగులో మాట్లాడించి కేంద్ర ప్రభుత్వంపై, సిసిఐ సంస్థ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు, రైతులపై ఎంతగా ప్రేమ ఉంటే కేంద్రం తీసుకువచ్చిన ఫసల్ బీమా యోజన పథకాన్ని గత ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. గతంలో ఆదిలాబాద్ జిల్లాకు వచ్చిన టెక్స్టైల్ పార్కు ఇతర జిల్లాకు మళ్లీ పోతుంటే గతంలో మాట్లాడని అప్పటి మంత్రి జోగు రామన్న ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని మాట్లాడుతున్నారని. ఈ మీడియ సమావేశంలో పలువురు బీజేపీ నాయకులు కిసాన్. మూర్చ అధ్యక్షులు దయాకర్. లాలా మున్నా సంతోష్. క్రాంతి. దినేష్ మాటోరియా కృష్ణ యాదవ్. శ్రీనివాస్ .భీమ్సేన్ రెడ్డి. మోహన అగర్వాల్. శ్రీనివాస్ యాదవ్. కేశవ్. రాజన్న తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ ఎన్నికలపై బీజేపీ ఫోకస్

**కరీంనగర్ వెలుతురు నవంబర్ 18:**

డిసెంబర్ లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ఈ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. ప్రధానంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అత్యధికంగా సర్పంచ్, వార్డు స్థానాలను కైవసం చేసుకోవమే లక్ష్యంగా కసరత్తు చేస్తోంది. ఇప్పటికే గ్రామాల వారీగా సర్పంచ్ అభ్యర్థుల ఎంపికపై సర్వేలు చేయిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్.... ఎన్నికలను పార్టీ క్యాడర్ ను సమాయత్తం చేసేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా నేడు(19.11.2025) హుజూరాబాద్ పట్టణంలోని మధువన్ గార్డెన్స్ లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యదర్శులు, సోషల్ మీడియా వారియర్స్ తో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. హుజూరాబాద్ లో జరగబోయే పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. మరోవైపు ఈ సమావేశాన్ని దృష్టిలో ఉంచుకుని హుజూరాబాద్ పట్టణంలో కాషాయ శ్రేణులు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పట్టణ కూడళ్లలో కాషాయ జెండాలతో అందంగా అలంకరణ చేశారు. దీంతో హుజూరాబాద్ పట్టణం కాషాయమయమైంది. ఈ సమావేశంలో ప్రధానంగా రెండు అంశాలపై బండి సంజయ్ చర్చించనున్నారు. ఒకవైపు పంచాయతీ ఎన్నికలకు క్యాడర్ ను సిద్ధం చేస్తూనే మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగట్టేందుకు యాక్షన్ ప్లాన్ ను కూడా ప్రకటించనున్నారు. రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనా విజయోత్సవాల పేరుతో ఉత్సవాలు నిర్వహించేందుకు సిద్ధమవుతుండగా, అందుకు భిన్నంగా కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలకు జరిగిన అన్యాయాలపై కరపత్రాలను రూపొందించి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని భావిస్తున్నారు. దీనికి సంబంధించిన కార్యాచరణను రేపటి సమావేశంలో ప్రకటించనున్నారు.

## కేంద్రం నిర్దేశించిన లక్ష్యంలో మేమూ భాగస్వామ్యం

సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. కేంద్రం నిర్దేశించుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో రాష్ట్ర వాటా 10 శాతం ఉండాలని భావిస్తున్నట్లు ఈ సందర్భంగా సిఎం వెల్లడించారు. జీడీపీలో ప్రధానంగా 5 మెట్రోపాలిటన్ నగరాలైన ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ దేశానికి ఎంతో కీలకంగా ఉన్నాయి. కేంద్రం సహకరించకుంటే రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు, ఆర్ఆర్ఆర్, మూసీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాల్సి ఉందన్నారు దేశానికి పెద్దన్నగా ఉన్న ప్రధాని మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి. మోదీ గుజరాత్ మోడల్ రూపొందించుకున్నట్లే మేం తెలంగాణ మోడల్ తీసుకొచ్చాం. ఆయన సబర్మతి నది ప్రక్షాళన చేపట్టినట్లే మేం మూసీ పునరుజ్జీవం చేస్తున్నాం. గుజరాత్‌కు మోదీ ఇచ్చిన సహకారాన్నే మేం తెలంగాణకు కోరుతున్నాం అని వివరించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రాజకీయాలు చేద్దాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. తరవాత అభివృద్ధి గురించే మాట్లాడుతామని అన్నారు. అభివృద్ధిలో దూసుకు వెళ్లాలన్నదే తమ అభిమతమని అన్నారు. మా పోటీ ఇతర రాష్ట్రాలతో కాదని, టోక్యో, సింగపూర్ లాంటి వాటితోనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, ఏపీ మంత్రి పొంగూరు నారాయణ, గుజరాత్ మంత్రి కనుభాయ్ మోహన్‌లాల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

## 'పీపుల్ సెంట్రిక్ డిజిటల్ గవర్నెన్స్'లో రోల్ మోడల్ గా తెలంగాణ

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 18:**

'పీపుల్ సెంట్రిక్ డిజిటల్ గవర్నెన్స్'లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఏటా 10 లక్షల మంది తెలంగాణ యువతను 'ఏఐ' నిపుణులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మెటా, మీ సేవ సంయుక్త భాగస్వామ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన 'మీ సేవ సర్వీసెస్ ఆన్ వాట్సాప్'ను మంగళవారం బంజారాహిల్స్ లోని తాజ్ కృష్ణాలో ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 'గవర్నెన్స్' అంటే కేవలం నాలుగు గోడల మధ్య పాలించడం కాదన్నారు. రాచరిక పోకడలతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసేలా వ్యవహరించిందన్నారు. ప్రజలను పాలనలో భాగస్వామ్యం చేస్తూ... టెక్నాలజీ సాయంతో పౌర సేవలను వారి ముంగిటకే చేరుస్తూ 'గుడ్ గవర్నెన్స్'వైపు అడుగులు వేస్తున్నామన్నారు. మా ప్రభుత్వం టెక్నాలజీని కేవలం సాఫ్ట్ వేర్ గా మాత్రమే చూడటం లేదని, ఒక సమానత్వ సాధనంగా చూస్తున్నామన్నారు. టెక్నాలజీ ఫలాలను రాష్ట్రంలోని మారుమూల ప్రాంతంలో ఉన్న చివరి వ్యక్తి వరకూ చేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. దేశంలోనే తొలిసారిగా అందుబాటులోకి తెచ్చిన ఏఐ ఆధారిత తెలంగాణ డిజిటల్ ఎక్స్ ఛేంజ్, ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, తెలంగాణ ఇన్నోవేషన్ హబ్ తో 'డిజిటల్



ట్రాన్స్ఫర్మేషన్'లో తెలంగాణ ఒక బెంచ్ మార్క్‌ను సెట్ చేస్తోందన్నారు. తాజాగా ఇతర రాష్ట్రాలు తెలంగాణను అనుసరించేలా మీ సేవ ద్వారా అందించే 580కు పైగా 38 ప్రభుత్వ విభాగాలకు చెందిన పౌర సేవలను ఫింగర్ టిప్స్ పై వాట్సాప్ లో ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ డిజిటల్ యుగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జెన్ ఏఐ, మొబైల్ ఫస్ట్ అప్రోచ్ ద్వారా పౌర సేవల డెలివరీ ముఖ చిత్రాన్ని మార్చిన ఘనత 'తెలంగాణ'కే దక్కిందన్నారు. త్వరలోనే తెలుగు, ఉర్దూలోనూ ఈ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. రాబోయే రోజుల్లో ఇతర ప్రభుత్వ విభాగాలకు ఈ వాట్సాప్ సేవలను విస్తరిస్తామన్నారు. టైప్ చేయాల్సిన అవసరం లేకుండా వాయిస్ కమాండ్ తోనే అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, మీ సేవ కమిషనర్ రవి కిరణ్, మెటా ప్రతినిధి నటాషా తదితరులు పాల్గొన్నారు.

## జల్ సంచయ్ జన్ భాగీదారీ అవార్డులు

ఉత్తమ ప్రతిభ కనబర్చిన రాష్ట్రాలకు భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము మంగళవారం పురస్కారాలు ప్రదానం చేశారు. జల్ సంచయ్ జన్ భాగీదారీని ఉత్తమంగా అమలు చేసిన రాష్ట్రాలు, జిల్లాలు, స్థానిక సంస్థలకు కేంద్రప్రభుత్వం 100 అవార్డులను ప్రకటించింది. ఇందులో మూడు రాష్ట్రాలు, 67 జిల్లాలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లు, ఒక పట్టణ స్థానిక సంస్థ, రెండు భాగస్వామ్య మంత్రిత్వ శాఖలు/విభాగాలు, రెండు పరిశ్రమలు, మూడు ఎన్‌జీఓలు, ఇద్దరు దాతలు, 14 మంది నోడల్ అధికారులు ఉన్నారు. క్షేత్రస్థాయిలో జల సంరక్షణలో ప్రజలు, సంఘాలు, కార్పొరేట్ సంస్థలను భాగస్వాములను చేసే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. రాష్ట్రాలను ఐదు జోన్లుగా విభజించారు. ప్రతి ఒక్కరూ కనీసం 10 వేల కృత్రిమ రీఛార్జ్, స్టోరేజ్ నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశిరచారు. ఇందులో రూఫ్‌టాప్ వాన నీటి సంరక్షణ, చెరువులు, కుంటలు, బావుల పునరుద్ధరణ కార్యక్రమాలను చేర్చారు. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మున్సిపల్ కార్పొరేషన్లను మూడు కేటగిరీలుగా విభజించి అవార్డులు ప్రకటించారు. మొదటి కేటగిరీలో ఎంపికైన వాటికి రూ.2 కోట్లు, రెండో కేటగిరీలో కోటి రూపాయలు, మూడో కేటగిరీలో రూ.25 లక్షల నగదు బహుమతి ప్రకటించారు. జిల్లాల విభాగంలో కేటగిరీ-1 కింద దక్షిణ జోన్ నుంచి మూడు జిల్లాలను ఎంపిక చేయగా.. ఆ మూడింటినీ తెలంగాణ రాష్ట్రం కైవసం చేసుకుంది. ఒక్కో జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున మొత్తం రూ.6 కోట్ల నగదు బహుమతి అందజేసింది. ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలు ఈ నగదు బహుమతిని సాధించాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) ఏరియాలో జల సంరక్షణ చర్యలు చేపట్టినందుకు.. హైదరాబాద్ మెట్రో కార్పొరేషన్ నీటి సరఫరా, మురుగునీటి బోర్డు మున్సిపల్ కార్పొరేషన్ల విభాగంలో రెండో ర్యాంకు సాధించింది. రూ.2 కోట్ల నగదు బహుమతిని సొంతం చేసుకొంది. ఈ విభాగంలో కేటగిరీ-2లో వరంగల్, నిర్మల్, జనగామ, జిల్లాలు దక్షిణ జోన్‌లో తొలి మూడు స్థానాల్లో నిలిచి రూ.కోటి చొప్పున బహుమతి గెలుచుకున్నాయి. కేటగిరీ-3లో భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ 1, 3 ర్యాంకుల్లో నిలిచి.. రూ.25 లక్షల చొప్పున నగదు బహుమతి సొంతం చేసుకున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కుమురం భీం ఆసిఫాబాద్, మెదక్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాలకు నోడల్ అధికారిగా వ్యవహరించిన కేంద్ర జల సంఘానికి చెందిన ఎ.సతీశ్‌కు కూడా అవార్డు దక్కింది.

## నేడు కడపలో అన్నదాత సుఖీభవ

పరిశీలించనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం 1.40 గంటలకు పెండ్లిమర్రిలో నిర్వహించే ప్రజావేదిక ప్రోగ్రాంలో చంద్రబాబు పాల్గొంటారు. బుధవారం నాడు సాయంత్రం 4.20 గంటలకు చిన్నదొరసారి ప్లలెలో రైతులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి మాట్లాడనున్నారు. అలాగే, సాయంత్రం 5.15 గంటలకు వెల్లటూరులో పార్టీ స్థానిక నేతలతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఆ తర్వాత సాయంత్రం 6.40 గంటలకు కడప ఎయిర్‌పోర్ట్ నుంచి సీఎం చంద్రబాబు విజయవాడకు తిరిగి పయనం కానున్నారు.

## రైతులను అన్నివిధాల మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్



కుంభకోణం సివిల్ సప్లై శాఖలో చేస్తున్నారని దుయ్యబట్టారు. మరి ఈ డబ్బు ఎవరి ఖాతాలోకి వెళ్తున్నాయి సమాధానం చెప్పాలన్నారు. రైతు సంఘాల లెక్కల ప్రకారం దాదాపు 10 లక్షల ఎకరాల పంట నష్టం జరిగిందని చెప్తున్నారు. 5 లక్షల ఎకరాలకైనా పంట నష్ట పరిహారం ఇస్తారనుకుంటే, కేవలం 1 లక్ష ఎకరాల్లో పంట నష్టం జరిగిందని మంత్రి చేస్తున్నారు. అది కూడా కేవలం ఎకరానికి 10 వేలు ఇస్తామంటూ మభ్యపెడుతున్నారు. ఎకరానికి పెట్టుబడి 30 నుండి 40 వేలు ఐతే కనీసం పెట్టుబడి సాయం చేయకుండా ఎగ్గొట్టి, ఇప్పుడు నష్ట పరిహారం సైతం 10వేలు ఇస్తామంటూ రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక సీజన్ రైతు బందు ఎగొట్టారు, రెండు సీజన్ ల బోనస్ ఎగ్గొట్టారు. వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు కేవలం సన్న వడ్లకు ఇస్తామంటూ ముఖ్యమంత్రి మాట మారుస్తున్నారని అన్నారు. బూటకపు మాటలు చెప్తూ ప్రజలను, రైతులను మోసం చేయాలని చూస్తున్నారు. స్థానిక ఎన్నికలు నిర్వహించే దమ్ము ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న రిజర్వేషన్ లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు . ఒక పక్క అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ విద్యార్థులను, ఉద్యోగులను, నిరుద్యోగులను మహిళలను ఇలా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. విద్యార్థులకు దాదాపు 10వేల కోట్ల ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా మోసం చేస్తున్నారని అన్నారు. మహిళలకు 2500 లు, విద్యార్థులకు స్కూటీ లు, నిరుద్యోగులకు భృతి, ఇలా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చ లేదని అన్నారు. ఉద్యమాల గడ్డ నల్గొండ మీద మొదలైన ఈ ఉద్యమం ప్రతీ జిల్లాకు విస్తరింప జేస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లాకు చెందిన పలువురు ఇతర పార్టీల నాయకులు మహేశ్వర్ రెడ్డి సమక్షంలో బీజేపీ చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, చెల్లా శ్రీలత రెడ్డి, జిల్లా బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## జిన్నింగ్ మిల్లర్లతో మంత్రి తుమ్మల చర్చలు సఫలం

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 18:**

మంగళవారం రోజున సచివాలయంలో సీసీఐ సిఎండి, లలిత్ కుమార్ గుప్తా, జిన్నింగ్ మిల్లర్ల అసోషియేషన్ తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశమై, జిన్నింగ్ మిల్లర్ల సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో జిన్నింగ్ మిల్లర్లు తమ సమస్యలను మంత్రిగారికి వివరించగా, మంత్రిగారు వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతుల సమస్యలను రెట్టింపు చేసేలా జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు సమ్మెకు దిగడం సమంజసం కాదని అన్నారు. జిన్నింగ్ మిల్లుల సమస్యలపై సమ్మెలాంటి విధానంతో కాకుండా, సామరస్యంగా కేంద్రంతో పోరాడుదామని, అందుకోసం ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా జిన్నింగ్ మిల్లర్ల సమస్యలపై ఒక నివేదిక తయారుచేసి కేంద్ర జౌళిశాఖ అధికారులకు పంపాల్సిందిగా వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్రమోహన్ గారిని మంత్రిగారు ఆదేశించారు. జిన్నింగ్ మిల్లుల సమస్యలను పరిష్కరించేందకు ప్రభుత్వం అన్నివిధాలుగా ప్రయత్నాలు చేస్తుందని, రేపటి నుండి పత్తి కొనుగోళ్ళు యధాతథంగా ప్రారంభించాలని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలను మంత్రిగారు కోరారు. తక్షణమే అన్ని జిల్లాలలో నోటిఫై చేసిన అన్ని జిన్నింగ్ మిల్లులను ప్రారంభించాలని అన్నారు. అదేవిధంగా రైతుల సంక్షేమం కోసం కేంద్రం ప్రభుత్వం కొనకపోయినా మా ప్రభుత్వం ఇప్పటికే మొక్కజొన్న కొనుగోళ్ల పరిమితిని 18 క్వింటాళ్ల నుండి 25 క్వింటాళ్లకు పెంచి కొనుగోళ్లు చేస్తున్నది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాఫెడ్ సేకరించే 25శాతం సోయా చిక్కుడు పరిమితిని కూడా ఎకరానికి 6.72 క్వింటాళ్ల నుండి 10 క్వింటాళ్లకు పెంచి సేకరించాల్సిందిగా మార్క్ ఫెడ్ అధికారులను మంత్రి ఆదేశించారు. కౌలు రైతులకు ఇబ్బందులు కలగకుండా నాఫెడ్ తీసుకొచ్చిన ఆధార్ అథెంటికేషన్ తో పాటు మొబైల్ ఒటిపి తో కూడా కొనుగోళు జరపాలని మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో రైతుల ఇబ్బందులుః మంత్రి తుమ్మల సీజన్ ఆరంభంలో పత్తి కొనుగోళ్లలలో రైతుల సౌలభ్యం కోసం, వారు కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కపాస్



కిసాన్ అనే యాప్ ను తీసుకొచ్చింది. కాని దాని ద్వారా రైతుల సేవలకు సౌలభ్యం కలగకపోగా, రైతులకు మరిన్ని ఇబ్బందులు తలెత్తాయి. రైతుల నమోదు ప్రక్రియలో, మొబైల్ ఓటిపిలో సమస్యలతో రైతులు ఇబ్బందులు పడ్డారు. ఇక ఎలాగోలా యాప్ నమోదు చేసుకున్న రైతులు తమ పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తే, అక్కడ కూడా కేంద్రం మరో నిబంధన పెట్టింది. సీజన్ మొదట్లో ఎకరానికి 12 క్వింటాళ్ల లెక్కన కొనుగోలు చేసి, ఒక్కసారిగా ఆ పరిమితిని 7 కు తగ్గించి, ఎకరానికి 7 క్వింటాళ్ల లెక్కన కొనుగోలు చేస్తామనడంతో, రైతులు తమ మిగిలిన పంటను ఎక్కడా అమ్ముకోవాలో తేల్చుకోలేని పరిస్థితిని ఏర్పాటు చేసింది. ఇక తేమశాతం అనే మరో కఠిన నిబంధన పెట్టి, రైతులకు ఊపిరిసలపకుండా చేసింది. అప్పటికే రాష్ట్రంలో అకాల వర్షాలు, మొంథా తుపాను వంటి సహజ విపత్తులు వచ్చి, రైతులు తీవ్రంగా నష్టపోయినప్పటికి, అవన్ని పట్టని కేంద్ర ప్రభుత్వం 8నుండి12 శాతం ఉన్న పత్తిని మాత్రమే కొంటామని చెప్పి, రైతుల గోస పుచ్చుకుంది. అనంతరం జిన్నింగ్ మిల్లుల విషయంలో కూడా కేంద్రమే నిర్ణయం తీసుకుంటామని చెప్పి, జిన్నింగ్ మిల్లులను తామే కేటాయిస్తామని, కేటాయించిన జిన్నింగ్ మిల్లులను ఎల్1 నుండి ఎల్ 12 లుగా విభజించి, జిన్నింగ్ మిల్లర్లను కూడా ఇబ్బందులకు గురిచేసింది. కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించిన జిన్నింగ్ మిల్లుర్లు, పత్తి కొనుగోళ్లు నిలిపేస్తామనే నిర్ణయానికి వచ్చారు. వీటన్నింటికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అనాలోచిన నిర్ణయాలే కారణం అని మంత్రిగారు అన్నారు. జిన్నింగ్ మిల్లర్లకు కేంద్ర తీసుకునే నిర్ణయాలపై అసంతృప్తి ఉంటే, వారు కేంద్రంతో పోరాడాలని కాని రైతులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించకూడదని మంత్రిగారు అభిప్రాయపడ్డారు.

రాష్ట్ర ప్రభుత్వానికి పత్తి కొనుగోళ్లలో ఎలాంటి సంబంధం లేకున్నా, రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో జిన్నింగ్ మిల్లుర్ల సమస్యలపై మాట్లాడటం జరిగిందని అన్నారు. తమ ఉనికిని చాటుకోవాలనే ఉద్దేశంతోనే బిఆర్ఎస్ నాయకులు, లేని గొప్పలు చెప్పుకుంటూ రైతులను, తెలంగాణ ప్రజానికాన్ని మోసం చేయాలని చూస్తున్నారని మంత్రిగారు ఘాటుగా విమర్శించారు. ఇన్ని రోజులు తెలంగాణ రైతులు పడుతున్న కష్టాలు కానరాని బిఆర్ఎస్ నాయకులకు, తీరా మా ప్రభుత్వం చొరవ చూపి జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో మాట్లాడి వారిని ఒప్పిస్తే, అదేదో తాము ప్రశ్నిస్తేనే చేసినట్టు గొప్పలు చెప్పుకుంటు తిరుగుతున్నారని అన్నారు. పత్తి రైతుల కోసం మా ప్రజా ప్రభుత్వం తీసుకున్న చొరవ ఎలాంటిదో తెలంగాణ రైతాంగానికి తెలుసు గాని, బిఆర్ఎస్ నాయకులు మాత్రం కళ్లు ఉన్న కబోదిలాగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. పత్తి కొనుగోళ్లలో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేకున్నా, తెలంగాణ రైతులు ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశ్యంతో, కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తూనే ఉన్నామని, కేంద్ర మంత్రులను, అధికారులకు పదేపదే విజప్తులు చేశామని తెలిపారు. తేమ శాతం, పత్తి కొనుగోళ్లలో పరిమితులు విధించడంపై మా ఎంపీలు కేంద్ర మంత్రులను కలవడంతో పాటు మా అధికారులు నిరంతరం కేంద్ర అధికారులతో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇక జిన్నింగ్ మిల్లులు సమ్మె అని చెప్పడంతోనే కేంద్ర జౌళిశాఖ మంత్రికి లేఖలు రాయడంతో పాటు, వారి అధికారులతో మాట్లాడటం జరిగిందని, ఇదే విషయమై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారితో కూడా చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. తీరా ఇప్పుడు సమస్యలు ఒక కొలిక్కి వచ్చే సమయంలో బిఆర్ఎస్ నాయకులు వచ్చి, ఇదంతా మేము ప్రశ్నిస్తేనే అయిందనడం, 'వాన వచ్చాక మేఘాలను లెక్కేసినట్టు'గా ఉందన్నారు. రైతుల విషయంలో మాకు మూడోవ్యక్తి జోక్యం అవసరం లేదని, రైతుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి ఉద్ఘాటించారు.

## 56వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తెలంగాణ నృత్యం గుస్సాడి ప్రదర్శన



**హైదరాబాద్, వెలుతురు 18 నవంబర్ 2025:**
నవంబర్ 20 నుంచి 28, 2025 వరకు గోవాలో జరగనున్న 56వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం (ఐఎఫ్‌ఎఫ్ఐ)లో తెలంగాణ గిరిజన నృత్యం గుస్సాడిని ప్రదర్శించనున్నారు. ప్రతిష్ఠాత్మక ఐఎఫ్ఎఫ్ఐలో దేశంలోని అత్యుత్తమ సినిమాలను ప్రదర్శించటమే కాక.. నూతన దృష్టికోణం, వైవిధ్యమైన కథనాలు, వినూత్నమైన కళలకు వేదికగా నిలుస్తుంది. ఈ చిత్రోత్సవం సాంస్కృతిక వైవిధ్యాన్ని వేడుకగా జరుపుకుంటుంది. చలన చిత్రోత్సవంలో సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సాంస్కృతిక ప్రచార కార్యక్రమాల్లో భాగంగా, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సంగీత, నాటక విభాగం) వివిధ గిరిజన, జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఇవ్వనుంది. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ వేడుకలో ప్రదర్శనలు ఇచ్చేందుకు దేశవ్యాప్తంగా 10 సంప్రదాయ నృత్య బృందాలను ఎంపిక చేయటం, భారత సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా నవంబర్ 20వ తేదీన ప్రారంభ వేడుకలో తెలంగాణ గోండు గిరిజన కళాకారులు సంప్రదాయ గుస్సాడి నృత్యాన్ని ప్రదర్శిస్తారు. ఈ కళాకారులు గోవాలోని తాజ్ సిద్ధాదే హెూటల్, కళా అకాడమీ, శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియం, ఐనాక్స్, ఇతర ప్రదేశాలతో పాటు ఐఎఫ్ఎఫ్ఐ వేదికపైన కూడా ప్రదర్శన ఇవ్వనున్నారు. గుస్సాడి బృందంలోని కళాకారులు.. కనక సుదర్శన్, సాయిరాజ్, జుంగ్కు సంజయ్ కుమార్, అత్రం దేవురావ్, సోయమ్ రమేశ్, యర్మ హనుమంతు, బోవన్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పరమైన రిజర్వేషన్ల వల్ల బీసీలకు నష్టం

**- మేకపోతుల నరేందర్ గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 18:**
బీసీ రిజర్వేషన్లు 42% చట్టబద్ధంగా కల్పించాలి కానీ పార్టీ పరంగా ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం సమంజసం కాదని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ అన్నారు బీసీలకు కాంగ్రెస్ అధిష్టానం పై నమ్మకం పోతుంది అని హెచ్చరించారు, కామారెడ్డి డిక్లరేషన్ మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండాలన్నారు ఒకవైపు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా రిజర్వేషన్లు పెంచుతామని చెపుతుంటే రాష్ట్ర%శ% లో మాత్రం రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాజకీయాలు చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నాం, ఇదేవిదంగా వ్యవహరిస్తే ప్రభుత్వ నికి బీసీలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు

## వాల్డార్ఫ్ విధానంతో థ్రయా స్కూల్ ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.





**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 18:**
సృజనాత్మకత, జిజ్ఞాస, విలువల వికాసానికి ప్రాధాన్యం ఇచ్చే వాల్డార్ఫ్ విధానాన్ని అనుసరిస్తూ జన్వాడలో ఏర్పాటు చేసిన థ్రయా స్కూల్ ను రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఆధునిక యుగంలో పిల్లలకు పుస్తక విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా సమానంగా అవసరమని మంత్రి పేర్కొన్నారు. స్కూల్ ప్రమోటర్లు శ్రీమతి మీను చౌదరి, శ్రీ భరత్ పవులూరి గార్లను మంత్రి అభినందించారు. సంప్రదాయ విధానాలకు భిన్నంగా, పిల్లల ఆలోచనా స్వేచ్ఛను పెంపొందించేలా విద్యా వాతావరణం సృష్టించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమానికి శ్లోక వాల్డార్ఫ్ స్కూల్ స్థాపకురాలు శ్రీమతి నిర్మల డయాజ్ హాజరయ్యారు. ఆమె పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్య ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా ప్రబోధం కోసం కూడా కావాలి అని మంత్రి స్పష్టం చేశారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి “అవుట్ ఆఫ్ ది బాక్స్” ఆలోచనలకు ప్రేరణగా నిలిచే విధంగా పిల్లల్లో కల్పనాశక్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే సామర్థ్యం థ్రయా స్కూల్‌కు ఉందని మంత్రి తెలిపారు. నూతన తరానికి విలువలతో కూడిన విద్య అందించడంలో థ్రయా స్కూల్ ఆదర్శంగా నిలవాలని మంత్రి ఆకాంక్షించారు

## మహిళా జర్నలిస్టులపై ఆన్‌లైన్‌లో వస్తున్న బెదిరింపులు, దుర్భాషలపై కఠిన చర్యలు..!!



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 18:**
మహిళా జర్నలిస్టులపై ఆన్‌లైన్‌లో వస్తున్న బెదిరింపులు, దుర్భాషలపై కఠిన చర్యలు తీసుకుంటామని నగర పోలీసు కమిషనర్ వి.సి. సజ్జనార్ హామీ ఇచ్చారు. స్వతంత్ర జర్నలిస్టు తులసి చందు సహా పలువురు మహిళా జర్నలిస్టులు మంగళవారం కమిషనర్‌కు ఫిర్యాదు సమర్పించారు. తమపై జరుగుతున్న నిరంతర ట్రోలింగ్, వేధింపులు, బెదిరింపులు, అసభ్య దాడుల వివరాలను వారు అందించారు.ట్రోలింగ్ వీడియోలు చూపించిన జర్నలిస్టులు.. జర్నలిస్టుల ప్రతినిధి బృందం ట్రోలింగ్ స్వరూపాన్ని చూపించే అనేక వీడియోలను కమిషనర్‌కు ప్లే చేసి చూపించింది. పలు సోషల్ మీడియా హ్యాండిల్లు నిరంతరం విద్వేష వ్యాఖ్యలు, అసభ్య పోస్టులు, దాడులు చేస్తూ మహిళా జర్నలిస్టులను అవమానించాలని, భయపెట్టాలని చూస్తున్నాయని వారు తెలిపారు. సజ్జనార్ అందుబాటులో ఉన్న లింకులు, స్క్రీన్‌షాట్లు, వీడియోలను తన కార్యాలయానికి ఇవ్వాలని కోరారు. “చర్యలు తీసుకుంటాం. మీరు త్వరలో చూస్తారు. చర్యల తర్వాత మళ్లీ మాట్లాడుతాను,” అని ఆయన జర్నలిస్టులకు చెప్పినట్లు తెలుస్తోంది.

**'బెదిరింపులు - దూషణలు సమన్వయంగా జరుగుతున్నాయి'**

రాతపూర్వకంగా ఇచ్చిన ఫిర్యాదులో మహిళా జర్నలిస్టులు తమపై “క్రమబద్ధమైన ఆన్‌లైన్ వేధింపుల ధోరణి” కొనసాగుతోందని తెలిపారు. కొన్ని హ్యాండిల్లు, ఉద్దేశపూర్వకంగా అసభ్య వ్యాఖ్యలు, ప్రాణహానికర బెదిరింపులు, అవహేళనాత్మక పోస్టులు, వీడియోలు షేర్ చేస్తున్నాయని చెప్పారు. తమ నివాస చిరునామాలు తెలుసునని కొందరు బహిరంగంగా చెప్పిన విషయాన్ని కూడా వారు ఫిర్యాదులో చేర్చారు. ఈ ట్రోలింగ్ భయం కలిగించడం, తమ వృత్తిపరమైన పనిని అడ్డుకోవడమే లక్ష్యంగా కనిపిస్తోందని వారు పేర్కొన్నారు. విద్వేషపూరిత, మతపరమైన ఉద్రిక్తత కలిగించే కంటెంట్‌ను కూడా ఈ హ్యాండిల్లు విస్తృతంగా పోస్ట్ చేస్తున్నాయని తెలిపారు. సంబంధిత హ్యాండిల్లు, వ్యక్తులపై దర్యాప్తు చేసి, ఐపీసీ, ఐటీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఆన్‌లైన్ – భౌతిక రక్షణను కల్పించాలని కోరారు. ఈ వేధింపులు మీడియా స్వేచ్ఛపై దాడి మాత్రమేనని, మహిళా జర్నలిస్టుల గౌరవాన్ని దెబ్బతీస్తున్నాయని చెప్పారు. హైదరాబాద్ సిటీ పోలీసులు సమర్పించిన సమాచారాన్ని పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టనున్నారు..

## డ్రగ్స్‌కు దూరంగా.. మంచి లక్ష్యాలకు దగ్గరగా ఉండాలి

- **సరదాతో అలవాటయ్యే చెడు అలవాటు జీవితాన్ని నాశనం చేస్తాయి**
- **తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు వారి గురించి ఒక్కసారి ఆలోచించండి!**
- **మంచి భవిష్యత్తు కోసం చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి.**
- **బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి**
- **మత్తురహిత తెలంగాణ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఉక్కుపాదం**
- **వైద్య విద్యార్థులకు, యువతకు పిలుపునిచ్చిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్**




**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 18:**
తెలంగాణ రాష్ట్రాన్ని మత్తు పదార్థాల బారి నుండి పూర్తిగా



బయటపడే రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టిందని ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు & ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేసారు. .డ్రగ్స్‌కు దూరంగా జీవిత లక్ష్యాలకు దగ్గరగా” అనే సందేశాన్ని ప్రతి విద్యార్థి, యువకుడి వద్దకు చేరేలా సమగ్రమైన అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మంగళవారం గాంధీ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట దివ్యాంగులు వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధకారిత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నషాముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవంలో భాగంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా మాదకద్రవ్యాల దుష్ప్రభాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా మంత్రి అడ్లూరి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా చదువు, ఉద్యోగ అవకాశాలు, వ్యక్తిత్వ వికాసం వైపు నిలబెట్టడం కోసం మా ప్రభుత్వము ఒక ప్రధాన బాధ్యతగా తీసుకుందని మంత్రి పేర్కొన్నారు. మత్తు పదార్థాల పెరుగుతున్న దుష్ప్రభావాల నేపథ్యంలో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు ప్రారంభించిందని అన్నారు. రాష్ట్రంలో డ్రగ్ సరఫరా మార్గాలను పూర్తిగా నిర్మిలించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈగల్ స్పెషల్ యూనిట్ కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. నగరాల్లో, విద్యాసంస్థల పరిసరాల్లో, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల్లో, డార్క్‌నెట్ ద్వారా జరిగే లావాదేవీలపై ఈగల్ టీమ్ నిరంతరం నిఘా పెట్టుతోందని చెప్పారు. రియల్ టైమ్ ఇంటెలిజెన్స్, డేటా విశ్లేషణ, వేగవంతమైన ఆపరేషన్లతో ఈ వ్యవస్థ రాష్ట్ర పోలీసింగ్ విధానాన్ని కొత్త దిశగా నడిపించిందని అన్నారు. డ్రగ్ మాఫియాను ఒక్కో దశలో ఛేదిస్తూ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని, నేర ప్రపంచాన్ని కట్టడి చేయాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని మంత్రి వెల్లడించారు. “మత్తు వ్యసనం వ్యక్తిగత అలవాటు కాదు..ఇది కుటుంబాలను కూల్చివేసే ఒక అగ్నికీల” అని మంత్రి పేర్కొన్నారు. యువత రక్షణ తెలంగాణ భవిష్యత్తు రక్షణేనని ముఖ్యమంత్రి అభిప్రాయమని చెప్పారు. యువత కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, కళాశాలల్లో కౌన్సెలింగ్ సేవలు, స్పోర్ట్స్ -కల్చరల్ ఈవెంట్లు, డ్రగ్ ఫ్రీ క్యాంపెయిన్‌లు, మారథాన్‌లు నిర్వహిస్తూ సానుకూల వాతావరణం ఏర్పడుతోందని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి వర్గం భాగస్వామ్యం అవసరమని అన్నారు. డ్రగ్స్‌కు దూరంగా కెరీర్‌కు దగ్గరగా, విజయాలకు దగ్గరగా, భవిష్యత్తుకు దగ్గరగా” అనే నినాదాన్ని విద్యార్థి జీవన సూత్రంగా తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. డ్రగ్స్ కొద్ది రోజుల ‘కిక్’తో మొదలై, భవిష్యత్తును చీకటిలోకి నెట్టేస్తుంది. మనం చూస్తున్న కేసుల్లో అనేక మంది విద్యార్థులు అలవాటు బారిన పడి చదువు, అవకాశాలు, కుటుంబాలను కోల్పోతున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ భవిష్యత్తు పై ఒక పెద్దముప్పుగా పరిణమించిందని ” అని అన్నారు. ప్రవర్తనలో మార్పులు, అర్ధరాత్రి తిరగడం, కొత్త అలవాట్లు...ఇవన్నీ మత్తు వ్యసన సూచనలుగా కనిపిస్తాయని, వెంటనే కౌన్సెలింగ్‌కు తీసుకెళ్లాలని సూచించారు. విద్యాసంస్థల్లో ప్రత్యేక క్లబ్‌లు ఏర్పాటు చేసి విద్యార్థులపై నిఘా కొనసాగించాలని సూచించారు.మత్తు నిరోధక చర్యల్లో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా NMBA కమిటీలు ఏర్పాటు చేసి, పాఠశాలలు – కళాశాలల్లో క్లబ్‌లు స్థాపించామని మంత్రి వివరించారు. ఇప్పటివరకు 15,891 విద్యాసంస్థల్లో 7,018 కార్యక్రమాల ద్వారా 1.45 కోట్ల మందికి అవగాహన కల్పించామని చెప్పారు. ఇది దేశంలోనే అతిపెద్ద డ్రగ్స్ అవగాహన కార్యక్రమమని మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు.. యువత పునరావాసానికి ప్రత్యేక చర్యల భాగంగా సైదాబాద్ అబ్జర్వేషన్ హెూమ్‌లో పిల్లల కోసం డీ-అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసినట్టు, చెర్లపల్లి, నిజామాబాద్, చంచల్గూడ, సంగారెడ్డిలో జైళ్లలో ప్రత్యేక



చికిత్సా సేవలు ప్రారంభించామని చెప్పారు. అలాగే పది జిల్లాల్లో NGOలతో కలిసి పునరావాస కేంద్రాలు, త్వరలో పన్నెండు జిల్లా ఆసుపత్రుల్లో కొత్త చికిత్సా కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.డ్రగ్స్ ఒకరి జీవితాన్ని నాశనం చేస్తే ప్రభావం మొత్తం కుటుంబంపై పడుతుంది. కానీ మత్తును వదిలేస్తే కొత్త జీవితం మొదలవుతుందనీ మంత్రి అడ్లూరి చెప్పారు. మాదకద్రవ్య రహిత తెలంగాణ కోసం ప్రభుత్వం – సమాజం – యువత కలిసి ముందుకు సాగాలి” అని మంత్రి పిలుపునిచ్చారు. గాంధీ మెడికల్ కాలేజీలో నిర్వహించిన డీ-అడిక్షన్ మాస్ ప్లెడ్జ్ పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాదకద్రవ్యాల నిరోధక 2025 ప్రతిజ్ఞను వైద్య విద్యార్థులచేత చేయించారు.మాదకద్రవ్యాల నిర్మూలనలో సేవలందిస్తున్న వాలంటీర్లను మంత్రి సన్మానించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాకారులు ప్రదర్శించిన నాటక ప్రదర్శన, ఆటలు,పాటలు యువతలో మత్తు వ్యసనంపై అవగాహన కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉమెన్ , చైల్డ్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి అనితా రామచంద్రన్, టీజీ ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సీనియర్ సిటిజన్ , ట్రాన్స్‌జెండర్ విభాగం డైరెక్టర్ శైలజ, హైదరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ శ్రీకాంత్, గాంధీ హాస్పిటల్ సూపరిండెంటెంట్ డాక్టర్ వాణి, గాంధీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా, యాంటీ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎంఎల్ఏ నవీన్ కుమార్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలతో పాటు సామాజిక సేవ

**- రేఖ బోయలపల్లి ఉపాధ్యక్షురాలు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్**





**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 18:**
జూబ్లీహిల్స్ ఏమ్మెల్యే వళ్యాల నవీన్ కుమార్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని,యూసుఫ్‌గూడ పార్టీ కార్యాలయం వద్ద రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ చెట్కూరి కమలాకర్ యాదవ్ ఆధ్వర్యంలో 15 మంది యువజన కాంగ్రెస్ సోదరులు రక్తదానం చేయడం విశేషం. ఈ పుణ్యకార్యాన్ని పురస్కరించుకుని రక్తదానం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులను అభినందిస్తూ బ్లడ్ డొనేషన్ కార్డులను అందజేయడం జరిగింది.



## బూటకపు ఎన్‌కౌంటర్లతో మానవ హననం

**- కేంద్రానివి జంగిల్‌రాజ్ విధానలు: కూనంనేని**

**హైదరాబాద్,నవంబర్18( వెలుతురు):**
మావోయిస్టులను చంపుకుంటూ పోవడమంటే మానవ హననం తప్ప మరొకటి కాదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు జంగిల్ రాజ్ పరిపాలనకు పరాకాష్ట అని పేర్కొన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల పోలీసులు కూడా ఇందులో పావులుగా మారారని ఆయన మండిపడ్డారు. ఈ రోజు మారేడుమిల్లిలో జరిగిన హిడ్మా ఎన్‌కౌంటర్, అంతకుముందు మావోయిస్టులపై జరిగిన ఎన్‌కౌంటర్స్ మొత్తం ఫేక్ అని కూనంనేని అన్నారు.బూటకపు ఎన్ కౌంటర్స్‌తో మనుషులను చంపుకునే వ్యవస్థ ప్రపంచంలో ఎక్కడా లేదని కూనంనేని సాంబశివ రావు ÷ర్ అయ్యారు. మావోయిస్టులు ఏదైనా నేరాలు చేసివుంటే వారిని అరెస్టు చేసి, చట్టభద్దంగా విచారణ జరిపించాలే తప్ప ఇలాంటి ఫేక్ ఎన్‌కౌంటర్‌లు చేయడం విచారణకరమన్నారు. మావోయిస్టులపై జరుగుతున్న ఎన్‌కౌంటర్లపై విచారణ జరిపించాలని కూనంనేని సాంబశివ రావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పేరుమార్చి బనకచర్ల నిర్మాణం

**- ఎపి తీరుపై పాటిల్ మందు అభ్యంతరం**


**- ఢిల్లీలో తెలంగాణ మంత్రి ఉత్తమ్ వెల్లడి**

**న్యూఢిల్లీ,నవంబర్18( వెలుతురు):**
పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం పేరు మార్చి చేపడుతోందని, ఆ ప్రాజెక్టును పూర్తిగా వ్యతిరేకించామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి పాటిల్‌తో భేటీ అనంతరం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీ ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయి. ఆ ప్రాజెక్టును పరిగణనలోకి తీసుకోవద్దని కేంద్రమంత్రిని కోరామని తెలిపారు. ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు భూ సేకరణ కోసం కర్ణాటక జీవో జారీ చేసింది. 519 మీటర్లకంటే ఎక్కువ ఎత్తు పెంచవద్దని సుప్రీంకోర్టు స్టే ఉంది. స్టే ఉండగానే కర్ణాటక ప్రభుత్వం ఎత్తు పెంచేందుకు చర్యలు చేపట్టింది. కర్ణాటక ప్రభుత్వం తెచ్చిన జీవోను కేంద్రజలశక్తి మంత్రి దృష్టికి తీసుకెళ్లాం. తెలంగాణలోని పలు ఇరిగేషన్ ప్రాజెక్టులను నిధులివ్వాలని కోరామని అన్నారు. మా ప్రభుత్వంలో కేఆర్‌ఎంబీ టెలిమెట్రీ స్టేషన్ పనుల్లో పురోగతి వచ్చింది. కేఆర్‌ఎంబీ టెలిమెట్రీ స్టేషన్ పనులు త్వరగా పూర్తి చేయాని అడిగాం.. మరో 20 టెలిమెట్రీ స్టేషన్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఫేజ్-2లో 9, ఫేజ్-3లో 11 నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.



# సంపాదకీయం..

# భారత్‌కు తలనొప్పిగా బంగ్లా పరిణామాలు !



ఏదేశాన్ని తిన్నగా బతకనీయకుండా ఆటలాడడం అమెరికాకు అలవాటుగా మారింది. అన్ని దేశాలపైనా ఆంక్షలు విధించడం, మోయలేని సుంకాలు విధించడం, బెదిరించడం పరిపాటిగా మారింది. తాజాగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తే, 500 శాతం పన్నులు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిం చారు. ప్రపంచ దేశాలన్నీ తన కనుసన్నల్లో ఉండాలన్న కోరిక అమెరికాలో బలంగా నాటుకుంటోంది. అందుకు అవసరమైన అన్ని కుయుక్తులు పన్నుతోంది. ఒక్కో దేశంలో వేలుపెడుతూ వాటిని కంట్రోల్ చేస్తోంది. ఇజ్రాయిల్‌ను అడ్డం పెట్టుకుని పాలస్తీనాపై దాడికి తెగించింది. ఇరాన్, ఖతార్‌లపైనా విరుచుకు పడింది. అలాంటి అవకాశం లేని చోట్ల రాజకీయంగా వేలుపెట్టి అక్కడున్న పాలకులను మార్చేస్తోంది. ఒక్క భారత్‌లోనే అది సాధ్యం కావడం లేదు. చైనాలో అస్సలు సాధ్యం కాదు. భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం కావడం, విభిన్న మతాలు, కులాల సమాహారం కావడంతో ఇక్కడ దాని పప్పులు ఉడకలేదు. ఇక్కడా రకరకాల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇటీవలి వరుస ఆందోళనలు చూస్తుంటే సిఐఎ బాగా పని చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. మన పక్కనే ఉన్న బంగ్లాదేశ్‌లో హసీనా ప్రభుత్వాన్ని గద్దె దించడంలో పరోక్షంగా అమెరికా పాత్ర ఉంది. అలాగే పాక్‌ను మరోమారు దువ్వుతున్నారు. నేపాల్‌లో గొడవలు సృష్టించారు. భారత్‌ను దెబ్బతీసేందుకు చుట్టుపక్కల దేశాల్లో అలజడులు సృష్టిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై ఆంక్షలు విధించారు. వీసాల విషయంలో అనేక రకాల నిబంధలను పెట్టారు. బంగ్లాదేశ్‌నే తీసుకుంటే అక్కడా అలజడుల వెనక అమెరికా హస్తం ఉందని అంతర్జాతీయ నిపుణులు ఆరోపిస్తున్నారు. ఇతరదేశాల్లో వేలు పెట్టడం వల్ల తాము చాలా నష్టపోయామని అమెరికా ఇంటిలిజెన్స్ చీఫ్ తులసీగబ్బార్ ఆమధ్య అంగీకరించారు. అయినా వెనకటి గుణమేల మారు అన్న చందంగా అమెరికా పరిస్థితి ఉంది. బంగాదేశ్‌లనే తీసుకుంటే అక్కడ హసీనాను గద్దె దించడం, యూనస్‌ను గద్దెనెక్కించడం చకచకా జరిగి పోయాయి. ఇప్పుడు హసీనాకు ఉరిశిక్షను కూడా విధించారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం రసాయన ఆయుధాల పేరుతో ఇరాక్‌పై దాడిచేసి అక్కడ సద్దాం హుస్సేన్ ప్రభుత్వాన్ని అమెరికా గద్దె దింపింది. అలాగే సద్దాంను విచారణ పేరుతో బంధించి ఉరితీసే వరకు నిద్రపోలేదు. సరిగ్గా ఇప్పుడు బంగ్లాదేశ్‌లో జరుగుతున్న తీరు కూడా ఇరాక్‌ను పోలివుంది. హసీనా భారత్‌కు అనుకూలంగా ఉండడాన్ని అమెరికా జీర్ణించుకోవడం లేదని అర్థం అవుతోంది. అందుకే ఆమెను పదవీచ్యుతురాలిని చేశాక భారత్‌లో ఆశ్రయం పొందారు. ఇప్పుడు బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మరణశిక్షకు అర్హురాలని అక్కడి ట్రిబ్యునల్ నిర్ణయించింది. ముగ్గురు సభ్యుల ఈ ట్రిబ్యునల్ హసీనా ఎన్నో దుర్మార్గాలకు పాల్పడిందని ఏకరువు పెట్టింది. తనకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్నవారిని కాల్చిపారేయమని ఆమె ఆదేశించారని, డ్రోన్లు, హెలికాప్టర్లు ఉపయోగించి మరీ నిరసనకారులపై మారణాయుధాలతో విరుచుకుపడమని భద్రతాబలగాలను ఒత్తిడిచేశారని న్యాయమూర్తులు తేల్చారు. అధికారంలో కొనసాగడానికి అత్యంత అమానుషంగా ప్రవర్తించా రంటూ, తీవ్రంగా గాయపడిన నిరసనకారులను సకాలంలో ఆస్పత్రికి తరలించడానికి కూడా భద్రతాదళాలు నిరాకరించాయని న్యాయమూర్తులు ప్రకటించారు. తీర్పు ఇవ్వడంలో జాప్యం జరిగినందుకు క్షమించమని కూడా ఒక న్యాయమూర్తి అన్నారు. తీర్పు వెలువడగానే, యూనిస్ ప్రభుత్వం హసీనాను తమకు అప్పగించమని డిమాండ్ చేయడం చూస్తూనే ఉన్నాం. ట్రిబ్యునల్ తీర్పు ఎలా రాబోతున్నదో ఊహకు అందనిదేమీ కాదు. సరిగ్గా యాభైయేళ్ళక్రితం జరిగిన సైనిక కుట్రలో తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులను కోల్పోయి, ఆరేళ్ళపాటు భారత్‌లో ఇందిర నీడన తలదాచుకొని, తిరిగి స్వదేశంలో కాలూని అధికారాన్ని చేజిక్కించుకున్న హసీనా గతం ఇప్పుడు అందరికీ గుర్తుకువస్తోంది. జియావుర్ రహ్మాన్ భార్య ఖలీదాజియామీద అలుపెరగని, సాహసోపేత పోరాటాలు చేశారు. ఇద్దరు బేగంల మధ్య సాగిన ఆధిపత్య పోరాటంలో ముజబూర్ రహ్మాన్ కుమార్తె పైచేయి సాధించారు. ఖలీదా సహా బీఎన్పీ అధినాయకుల నిర్బంధాలు, ఆ పార్టీకి అండగా ఉన్న జమాతే వంటే ఇస్లామిక్ ఛాందసశక్తులను అధికారికంగానూ, అనధికారికగానూ హసీనా చీల్చిచెండాడారు. హసీనా పాలనలో బంగ్లాదేశ్ వేగంగా వృద్ధిచెందింది. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు పూర్తయ్యాయి, పేదరిక నిర్మూలనలోనూ మంచిపేరు తెచ్చుకుంది. తనకు వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమంపట్ల హసీనా నిర్దయగా వ్యవహరించారన్నదీ వాస్తవమే. ఆ తరువాత ఆమె దిగివచ్చినా, అప్పటికే పరిస్థితి చేజారింది. రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం తన లక్ష్యాన్ని సాధించు కున్న తరువాత నిజానికి చల్లారినా, స్వల్పకాలంలోనే తిరిగి రాజుకోవడం వెనుక జమాత్ ఇస్లామీ, బీఎన్పీ ఉండటంతో ఆమె కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందని అంటారు. పాకిస్థాన్ ఒత్తిడి కారణంగా అమెరికా, దాని మిత్రదేశాలు కొన్ని ఆమెకు పూర్తి వ్యతిరేకంగా వ్యహరించాయి. ఆమె ఢిల్లీ పారిపోయి వచ్చిన తరువాత, బంగ్లాదేశ్‌లో అప్పటినుంచి ఇప్పటివరకూ సాగిన పరిణామాలన్నీ ఆమె పట్ల ఏయే శక్తులు ఏ లక్ష్యాల సాధనకోసం కత్తికట్టాయో తెలియచెబుతాయి. గృహనిర్బంధంలో ఉన్న ఖలీదా విదేశీ చికిత్సతో ఎన్నికలకు సిద్ధపడటం, వేలాదిమంది జమాత్ యోధులు జైళ్ళ నుంచి బయటకు రావడం, ముజబూర్ రహ్మాన్ విగ్రహాలను మాత్రమే కాదు, ఆయన ఆధ్వర్యంలో సాగిన విముక్తి పోరాటాన్ని సైతం చరిత్ర నుంచి చెరిపేసి, అప్పట్లో ఊచకోతకోసిన పాకిస్థాన్‌ను ఘనంగా ఊరేగించడం చూస్తూనే ఉన్నాం. ఓ రకంగా పాకిస్థాన్ ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిది. ఇలా భారత్‌కు వ్యతిరేకంగా పాక్‌ను, బంగ్లాదేశ్‌ను ఎగదోయడం వెనక ఎవరున్నారన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికే పలుమార్లు ఆమె అప్పగిం చాలని యూనిస్ ప్రభుత్వం కోరుతూ వచ్చింది. ఇప్పుడు ఉరిశిక్ష విధించారు. కనుక భారత్ మీద ఒత్తిడి పెంచేందుకు ఇప్పుడు మరో ఆయుధం చేతికి అందివచ్చింది. ఇదంతా పెద్దన్న ఆడిస్తున్న నాటకమని తెలుసుకోవడానికి పెద్దగా తెలివి తేటలు అక్కర్లేదు.

## మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌ను ధృవీకరించిన లడ్డా

**- హిడ్మా సహా ఆరుగురు మృతి చెందారని వెల్లడి**

**- డెడ్‌బాడీలను పోస్ట్‌మార్టమ్ కోసం రంపచోడవరం తరలింపు**



**రంపచోడవరం,నవంబర్18( వెలుతురు):**

అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారని ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్‌చంద్ర లడ్డా తెలిపారు. మంగళవారం ఉదయం 6-7 గంటల మధ్య భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయని చెప్పారు. ఎన్‌కౌంటర్ వివరాలను అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్‌తో కలిసి ఆయన వెల్లడించారు. గత రెండు రోజులుగా ఇంటెలిజెన్స్ సమాచారంతో గాలింపు చర్యలను విస్తృతంగా చేపట్టామని మహేశ్‌చంద్ర లడ్డా తెలిపారు. కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోందని చెప్పారు. మావోయిస్టుల నుంచి వివిధ రకాలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. మరోవైపు కృష్ణా జిల్లాతో పాటు విజయవాడ, కాకినాడలో మొత్తం 31 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా తెలిపారు. వీరిలో 9 మంది కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నారని వివరించారు. ఎన్÷-కౌంటర్ ప్రాంతంలో మరో ఐదుగురు మావోయిస్టులు అక్కడి నుంచి తప్పించు కున్నారని చెప్పారు. ఇటీవల మావోయిస్టులకు సహకరిస్తున్న 31 మందిని అదుపులోకి తీసుకున్నామని, ఇంకా మరో 26 మందిని అదుపులోకి తీసుకోవాల్సి ఉందని అడిషనల్ డీజీ తెలిపారు. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టులు ఛత్తీస్‌ఘడ్‌కు చెందినవారని గుర్తించామని, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందిస్తున్నామని వెల్లడించారు.

## క్రమంగా తగ్గుతున్న బంగారం ధరలు

**- రూ.1.25 లక్షల వద్ద కొనసాగుతున్న తులం రేటు**

**హైదరాబాద్,నవంబర్18( వెలుతురు):**

దేశీయంగా పసిడి ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ బంగారం ధరలుతగ్గుముఖం పట్టాయి. మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1.25 లక్షలు పలుకుతోంది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం రూ.1.14 లక్షల వద్ద కొనసాగుతోంది. అటు వెండి ధర సైతం కిలో రూ.1.56 లక్షలుగా ఉంది. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా బంగారం ధరలు ఎప్పటికప్పుడు మారుతూ ఉంటాయి. ఈనెల 13వ తేదీన 10 గ్రాముల పసిడి రూ.1.30 లక్షల వద్ద ఉంది. ఐదు రోజుల వ్యవధిలో రూ.5వేల మేర తగ్గింది. వెండి కిలో రూ.1.70 లక్షలు ఉండేది. అప్పటితో పోలిస్తే దాదాపు రూ.15వేలు తగ్గింది. అప్పట్లో అంతర్జాతీయంగా ఔన్సు బంగారం 4200 డాలర్లుగా ఉండగా.. ఇప్పుడు 4010 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ప్రస్తుతం ఔన్సు 49 డాలర్లుగా ఉంది. ఈ ధరలను అనుసరించి దేశీయంగానూ ధరలు తగ్గుముఖం పట్టాయి. సాధారణంగా బంగారానికి, అమెరికాలోని వడ్డీ రేట్లకు విలోమ సంబంధం ఉంటుంది. ఫెడ్ వడ్డీ రేట్లు పెంచినప్పుడు బంగారం ధర పడుతుంది. తగ్గినప్పుడు పెరుగుతుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అమెరికా డాలర్ బలపడటం, వచ్చే నెల ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు క్షీణించడంతో పసిడికి డిమాండ్ తగ్గింది. దీనికితోడు డాలర్ ఇండెక్స్ బలపడడమూ మరో కారణమని అనలిస్టులు పేర్కొంటున్నారు. అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ ముగిసిన నేపథ్యంలో కీలక ఎకనామిక్ డేటా ఈ వారం వెలువడనుంది. ఫెడ్ గత మీటింగ్‌కు సంబంధించిన మినిట్స్, సెప్టెంబర్ నెలకు సంబంధించి జాబ్స్ డేటా ఈ బుధ, గురువారాల్లో వెలువడనుంది. ఈ డేటా ఫెడ్ వడ్డీ రేట్ల నిర్ణయాన్ని, బంగారం ధరలను ప్రభావితం చేయనుంది. వాస్తవానికి వచ్చే నెలలో మరోమారు వడ్డీ రేట్లలో కోత ఉంటుందని తొలుత అంచనాలు ఉన్నప్పటికీ.. ఫెడ్ అధికారులు మాత్రం దీనిని తోసిపుచ్చుతున్నారు.

# పత్తికి మద్దతు ధర ఇచ్చి కొనాలి

**ఢిల్లీకి వెళ్లి పత్తి సమస్యలు ప్రధానికి తెలిపాలి**

**లేదంటే సిఎం ఇంటిముందే పత్తిపోసి ధర్నా చేస్తా**

**వరంగల్ ఎనుమాముల మార్కెట్ సందర్శించిన హరీష్ రావు**



**వరంగల్,నవంబరు18( వెలుతురు):**

పత్తి రైతుకు మద్దతు ధర ఇవ్వకపోతే తెల్ల బంగారాన్ని రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలస్ ముందు పోసి ఇంటిని ముట్టడిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను హరీష్ రావు, బీఆర్ఎస్ నేతలు పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... పత్తి కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఖరితో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. సీసీఐ తుగ్లక్ చర్యల వల్ల రైతులు రోడ్డున పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు విధిలేక దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నిలువునా ముంచుతున్నాయని మాజీ మంత్రి



విమర్శించారు. రేవంత్ రెడ్డి అరవైసార్లు ఢిల్లీకి వెళ్లారని.. మూటలు పంపుతున్నారు గానీ రైతుల సమస్యలు బడేబాయ్‌కు చెప్పరా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెట్టారని.. మరి రైతులకు మద్దతు ధర ఇప్పించరా అంటూ నిలదీశారు. కపాస్ యాప్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలకంటే పంటపొలాల్లో దిష్టి బొమ్మలు నయమంటూ వ్యాఖ్యలు చేశారు. విదేశాల నుంచి పత్తి దిగుమతి చేసుకునేందుకు నిబంధనలు సడలించారని.. కానీ రైతులకు మాత్రం న్యాయం చేయడం లేదని మండిపడ్డారు. ఇప్పటి వరకూ 406 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. రైతులు కన్నీళ్లు పెట్టుకుంటుంటే సీఎం రేవంత్ రెడ్డి విజయోత్సవాలు జరుపుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తుఫానుతో పంటలు నష్టపోయిన రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని రైతులకు న్యాయం చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. కాగా.. హరీష్ రావుతో పాటు పత్తియార్డును బీఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి దయాకర్ రావు, మధుసూదనాచారి, చల్లా ధర్మారెడ్డి, మాలోత్ కవిత పరిశీలించారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు నుంచి కాంట దాకా అన్నీ సమస్యలేనని ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సమయానికి ఎరువులందవు, కరెంటు సరిగ్గా రాదు, రుణమాఫీ లేదు, బోనస్, పంటల బీమా ఊసేలేదని మండిపడ్డారు. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పిన ఒక్క హామీ అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందా అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లు, కార్పొరేట్లకు లాభం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మేలుకోకపోతే తెల్ల బంగారం పత్తిని తెచ్చి జూబ్లీహిల్స్ ప్యాలెస్ ముందు పోస్తామని హెచ్చరించారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందన్నారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ని సందర్శించాక పత్తి రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. రాష్ట్రంలో పత్తి రైతులు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. తెలంగాణలో 50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల, బీజేపీ తప్పుడు విధానాల వల్ల పత్తి రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. సీసీఐ తుగ్లక్ వంటి పిచ్చి నిర్ణయాలు తీసుకొని రైతులను ఇబ్బందుల గురి చేస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లులన్నీ రెండు రోజులుగా మూతపడ్డాయి. పత్తి రైతులంతా అయోమయంలో ఉన్నారు. ఈరోజు రైతులకు పత్తిని అమ్ముకోవడానికి అవకాశం లేక అడ్డగోలుగా దళారులకు అమ్ముకునే పరిస్థితి వచ్చింది. పత్తికి మద్దతు ధర రూ. 8,100. కానీ, రూ.6 వేలకే రైతులు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. క్వింటాల్ మీద రూ.2000ల చొప్పున పత్తి రైతులు నష్టపోతున్నారు. మాటల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరచేతిలో వైకుంఠం చూపించి, చేతల్లో నరకం చూపిస్తున్నాయని అన్నారు. వరదలు, తుఫాన్‌ల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతే తుగ్లక్ నిర్ణయాలతో మరింత ఇబ్బంది పెట్టడం సరికాదు. ఒకవైపు అకాల వర్షాలతో పంట దిగుబడి తగ్గిపోయింది. పంట చేనులన్నీ దెబ్బతిన్నాయి. పెట్టిన పెట్టుబడులు రాక రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చింది. ఎల్ వన్, ఎల్ టు, ఎల్ త్రీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. 8 నుంచి 12 శాతం తేమ విధానాన్ని సవరించి, కపాస్ యాప్‌ని రద్దు చేయండి. స్మార్ట్ ఫోన్లు లేకపోవడం వల్ల కపాస్ యాప్‌లో నమోదు చేయడం రైతులకు కష్టమైన పని. గత సంవత్సరం లాగానే 12 క్వింటాల పత్తి కొనాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. బీజేపీ ఎంపీలు ఒక్కసారి కూడా నోరు విప్పరు. రైతుల గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అడగరు. కేసీఆర్‌ని, బీఆర్ఎస్‌ని తిట్టడం తప్ప బీజేపీ ఎంపీలకు మరో పని చాతకాదు. కాంగ్రెస్ ప్రశ్నించదు. బీజేపీ అడగదు అంటూ మండిపడ్డారు. రైతులను తీవ్రంగా ఇబ్బందులు పెట్టినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా?. యూరియా బస్తాల కోసం రైతులను లైన్‌లో నిల్చోపెట్టినందుకు విజయోత్సవాలా?. ములుగు నియోజకవర్గంలో చింతకుంట, మంగపేట మండలాల నుంచి వచ్చిన రైతు వెంకటేశ్వర్లు, రైతు లక్ష్మయ్య మక్కలు అమ్మడానికి ఎనుమాముల మార్కెట్‌కి వచ్చారు. క్వింటల్ మక్కలు రూ.1800 కు రైతులు అమ్ముతున్నారు, రూ.2400 మక్కకు మద్దతు ధర. మక్క రైతులు ఒక క్వింటాలకు రూ.570 నష్టపోతున్నారు. ఎవరికైనా మక్క రైతులకు పైసలు విడుదల చేశారా అని మార్క్ ఫెడ్ అధికారులను అడిగితే.. రాష్ట్ర ప్రభుత్వం ఒక రూపాయి కూడా విడుదల చేయలేదని సమాధానం ఇచ్చారు. పోయిన యాసంగిలో రైతులకు రావలసిన రూ.1,100 కోట్ల బోనస్‌ని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఈ సంవత్సరం కొన్న రైతులకు కూడా రూ.1,400 కోట్ల బకాయిలు పడ్డాయి. పంటల భీమా తెస్తామన్న కాంగ్రెస్ పార్టీ రెండేళ్లు అయినా పంటల బీమాను రైతులకు అందించడంలో విఫలమైంది. పంటల బీమా ఉండి ఉంటే నష్టపోయిన పంటకు రైతులకు నష్టపరిహారాలు అందేది కదా. బోనస్ ఎగ్గొడివితి. రైతుబంధు రెండు పంటలకు ఎగబెట్టింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. కరెంటు నుండి కాంట దాకా అన్నీ సమస్యలే. కరెంటు లోవోల్టేజ్ వల్ల ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయన్నారు. రైతుబంధు రాదు. రుణమాఫీ జరగదు. బోనస్ ఎగ బెడతావు. పంటల బీమా లేదు. ఇంతే కదా రేవంత్ రెడ్డి. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పిన ఒక్క హామీ అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందా? అని ప్రశ్నించారు. సిఎం రేవంత్ ఢిల్లీకి పోయి ప్రధానమంత్రిని కలిసి నిబంధనలు ఎత్తివేసి పత్తికొనే విధంగా చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. వరంగల్ వరదల్లో 20 వేల ఇండ్లు మునిగిపోయాయి. సకాలంలో గేట్లు ఎత్తి ఉంటే వరంగల్ నగరం ముగిపోయేది కాదు. మునిగిపోయిన ఇళ్లకు రూ. 15 వేలు ఇస్తామన్నారు. రెండు నెలలు అయింది ఒక రూపాయి ఇవ్వలేదు. వెంటనే నష్టపరిహారం విడుదల చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# 21న “తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలు”

**- పోస్టర్ విడుదల చేసిన ముదిరాజ్ మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కుంభం చందు ముదిరాజ్, ముదిరాజ్ మహా సభ నాయకులు**



**వెలుతురు, కల్వకుర్తి నవంబర్ 18 :**
తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండా ను ముదిరాజుల ఎజెండాను బలంగా ముందుకు తీసుకొనిపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముదిరాజ్ మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కుంభం చందు ముదిరాజ్ అన్నారు. ముదిరాజుల అభివృద్ధి కోసం మనం సాధించాల్సింది ఎంతో ఉందని, అందుకు ప్రతి ఒక్క ముదిరాజ్ సోదరులు ఐక్యంగా ముందు కు రావాలని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఈ నేల 21న జరిగే ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకల పోస్టర్ విడుదల కార్యక్రమం కల్వకుర్తిలో నిర్వహించారు. అనంతరం కుంభం చం దు ముదిరాజ్ మాట్లాడుతూ..బీసీలకి 42% రిజర్వేషన్ కల్పించి, అందులో ముదిరాజులకి జనాభా ప్రాతిప దికన రిజర్వేషన్ ని కల్పించాలి, ముదిరాజు లను తక్షణమే %దీజ- ఱ% నుండి %దీజ-ూ% లోకి మార్చాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ము దిరాజ్ కో ఆపరేటివ్ సొసైటీస్ కార్పొరే షన్ కి 1000 కోట్ల నిధులు సమకూర్చి, తెలంగాణ మత్స్య శాఖకి 3000 కోట్లు కేటాయించి, వివిధ పథకాల ద్వారా ఆర్థికంగా వెనకబడి ఉన్న ముదిరాజు లను ఆదుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక జనాభా ఉన్న ముదిరాజ్ కులస్థులకి ఎక్కువ సంఖ్యలో సీట్లు కేటా యించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. ఈ నెల 21న ముదిరాజులందరు ఎవ రి గ్రామంలో వారు ఉదయం 9:00 గంట లకు జెండా ఎగురవేసి “తెలంగాణ ముది రాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుక లు, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవా న్ని ఘనంగా నిర్వహించుకోవాలని సూ చించారు. ప్రతి ఒక్క ముదిరాజులు ఈ కార్యక్రమంలో హాజరై కార్యక్రమం విజ యవంతం చేయాలని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నా యకులు జమ్ముల శ్రీకాంత్ ముదిరాజ్, బండారి శ్రీను ముదిరాజ్, తిరుప తయ్య ముదిరాజ్, బాలయ్య ముదిరాజ్, గుంటి ప్రవీణ్ ముది రాజ్,గోపి ముదిరాజ్, రాజ శేఖర్ ముదిరాజ్,సాయి ముదిరాజ్,నాగ ముదిరాజ్,అశోక్ ముదిరాజ్,శివ ముది రాజ్, బాలు ముదిరాజ్, వినోద్ ముదిరా జ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తాం

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**





**గాజులరామారం వెలుతురు నవంబర్ 18:**
మంగళవారం రోజున 125 - గాజులరామారం డివిజన్ “ఎయిరో నగర్” కాలనీలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా పార్కుల అభివృద్ధి, అంతర్గత రోడ్ల మరమ్మత్తులతో పాటు మౌలిక వసతుల కల్పనపై విన్నవించారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరంలో మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తూ గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా “ఎయిరో నగర్” అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు హనుమంతరావు, మాజీ వార్డు సభ్యులు అంజన్ గౌడ్, అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అంజన్ గౌడ్, నాయకులు ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, బోయిని మహేష్, ప్రసాద్, గౌస్, శ్రవణ్, మహిళా నాయకురాలు మామి, ఎయిరో నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి.రాజగోపాల్, కోశాధికారి కె.సాయి ప్రసాద్, డైరెక్టర్లు ఏసీఎస్ రావు, ఉమారాణి, కాలనీ వాసులు సుబ్బు యార్లగడ్డ, వివిధ శాఖల అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ అధికారుల ప్రజాభాట..





**మేడిపల్లి నవంబర్ 18 వెలుతురు:**
పిర్జాదిగూడ 26వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరిఅంజి రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమాన్ని విద్యుత్ అధికారులు మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ అమర్ సింగ్,ఎస్.పి.డి.సి.ఎల్ డైరెక్టర్ చక్రపాణి పాల్గొని స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా డైరెక్టర్ చక్రపాణి కాలనీ ప్రజలతో కలిసి డివిజన్ లోని వివిధ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.పీర్జాదిగూడలో ఇప్పుడు ఉన్న సబ్ స్టేషన్ కు అదనంగా కొత్త సబ్ స్టేషన్ నిర్మించడానికి అనువైన స్థలాన్ని ఇప్పించాలని మాజీ మేయర్ అమర్ సింగ్ ని డైరెక్టర్ చక్రపాణి కోరగా మాజీ మేయర్ అమర్ సింగ్ సానుకూలంగా స్పందించారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ ప్రజలకు ఎలాంటి విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ఈ సందర్భంగా కోరిన అమర్ సింగ్ విద్యుత్ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ సర్కిల్ ఎస్.ఇ ప్రతిమ సోను,డి.ఇ కీసర లింగయ్య,ఏ.డి విజయ్ కుమార్ రెడ్డి,ఏ.ఇ సత్యనారాయణ రెడ్డి,కాలనీవాసులు శివరామిరెడ్డి,ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘాలు అభివృద్ధిపై దృష్టి సారించాలి....

**- ఇందిరా నగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే కృష్ణారావు...**



**కూకట్ పల్లి నవంబర్ 18 వెలుతురు:**
సంక్షేమ సంఘాల నిర్వాహకులు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఇందిరా నగర్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన కమిటీ సభ్యులను కృష్ణారావు ఆయన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. నూతన సంక్షేమ సంఘం అధ్యక్షులు సిహెచ్.గిరిసాగర్, ప్రధాన కార్యదర్శిగా కే.పరుశరాం , కోశాదికారి ఎమ్.చక్రవర్తి లతోపాటు కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ వారు బస్తీ సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడాలని తాను కమిటీకి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తానని కృష్ణారావు హామీ ఇచ్చారు. అనంతరం ఇందిరా నగర్ సంక్షేమ సంఘం సభ్యులు కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ను, బాలనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# తెలంగాణ రాష్ట్రంలో త్రో బాల్ కమిటీ లు నేటి నుండి రద్దు...

**- టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ సెవెన్ సైడ్ అధ్యక్షులు సత్యం శ్రీరంగం...**



**కూకట్ పల్లి నవంబర్ 18 వెలుతురు:**
త్రో బాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్రంలో త్రోబాల్ అసోసియేషన్ సెవెన్ సైడ్ భవిష్యత్తు, పటిష్టత కొరకు త్వరలో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తాము అని తెలియజేస్తూ రాష్ట్రంలో గతంలో ఉన్న త్రోబాల్ సంబంధించిన అన్ని కమిటీలను రద్దు చేస్తున్నట్లు టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర త్రో బాల్ అసోసియేషన్ సెవెన్ సైడ్ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రోబాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా అధ్యక్షులు రామన్ కుమార్ సాహ్ని, జనరల్ సెక్రటరీ గౌతమ్ కుమార్ సింగ్ సూచనలతో, సహాయ సహకారాలతో తెలంగాణ క్రీడాకారుల పటిష్టత, భవిష్యత్తు కోసం రాష్ట్ర వ్యాప్తంగా త్రోబాల్ క్రీడాభివృద్ధికి తోడ్పడుతామని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి జనరల్ బాడీ మీటింగ్‌లు జరగకపోవడం, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించకపోవడం, కార్యదర్శి ఏకపక్షంగా సభ్యులను తొలగించడం, అంకితభావంతో పనిచేసే సభ్యులను పక్కన పెట్టే ప్రయత్నాలు, క్రీడాకారుల సంక్షేమంపై దృష్టి పెట్టకపోవడం, క్రీడపై సాంకేతిక అవగాహన లేకపోవడం, అలాగే త్రోబాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా ( TFI ) నిబంధనలు పాటించకుండా అనుబంధ రుసుములు కూడా చెల్లించకపోవడం వంటి తీవ్రమైన అవకతవకలు జరుగుతున్నాయనే కారణాలతో కేంద్ర కమిటీ సూచనల మేరకు అన్ని కమిటీలను రద్దు చేయడం జరిగింది అని అన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్ లో త్రోబాల్ క్రీడాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారంతో ముందుకు తీసుకుపోతామని తెలిపారు.ద

# వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం...



**కూకట్ పల్లి నవంబర్ 18 వెలుతురు:**
కార్తీక మాసం పురస్కరించుకుని కూకట్ పల్లి పాత శివాలయంలో మంగళవారం శివ పార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్యాణం అనంతరం వివేకానంద నగర్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, రంగారావు దంపతులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దంపతులిద్దరని ఘనంగా శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య పరీక్షల శిబిరం...



**కూకట్ పల్లి నవంబర్ 18 వెలుతురు:**
కూకట్ పల్లి, కెపిహెచ్బి కాలనీ, సర్దార్ పటేల్ నగర్ లో మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇనిస్ట్యూట్ వారి సౌజన్యంతో మంగళవారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి బాబు చౌదరి మాట్లాడుతూ ఈ స్క్రీనింగ్ శిబిరంలో సుమారు 250 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయగా సుమారుగా పదిమందికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించినట్లు పేర్కొన్నారు. క్యాన్సర్ పట్ల అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలని ఈ క్యాన్సర్ పరీక్ష భయంతో కాకుండా బాధ్యతతో ప్రతి ఒక్క వ్యక్తి చేయించుకోవాలని అన్నారు. గత నెల నిర్వహించిన శిబిరంలో కూడా దాదాపు 300 మందికి పరీక్షలు చేయగా పదిమందికి క్యాన్సర్ లక్షణాలున్నట్లు గుర్తించిన నేపథ్యంలో మనం తినే తిండి వల్ల పీల్చే గాలి వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గమనించి రాబోయే రోజుల్లో కూడా క్యాన్సర్ అవగాహన క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బసవతారకం హాస్పిటల్ డాక్టర్లు ప్రవల్లిక, జ్యోతి, మన్విత, అరవింద్, లక్ష్మణ్, లైన్స్ రేఖ, ప్రతిభ, సత్య, వర్ధిని, నవీన్ కాజా, దత్తు, త్రినాధ్, సురేష్, రత్నాకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# భారి వర్షాలకు దెబ్బతిన్న ముచర్ల కుంట తండా రోడ్డును మరమ్మతులు చేయించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మెగావత్ లక్ష్మణ్ నాయక్

**అభినందనలు తెలిపిన ముచ్చర్ల కుంట తండా వాసులు**

**మంచాల వెలుతురు నవంబర్ 18:**
మంచాల మండలం పటేల్ చెరువు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని ముచర్ల కుంట తండా రోడ్డు బారి వర్షాలకు దెబ్బతిని వాగ్రెలు పడి తండా వాసుల రాక పోకలకు ఇబ్బంది కరంగా మారింది వాహనదారులు త్రీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ముచ్చర్ల కుంట తండా వాసులు అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోక పోవడంతో ఈవిషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మెగావత్ లక్ష్మణ్ నాయక్ స్పందించి భారీ వర్షాలకు దెబ్బ తిన్న రోడ్డును పరిశీలించి తన సొంత డబ్బులతో జెసిపి తో రోడ్డు మరమ్మతులు చేయించాడు ఈ సందర్భంగా ముచ్చర్ల కుంట తండా వాసులు లక్ష్మణ్ నాయక్ కు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా మేఘావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ పటేల్ చెరువు తండా రోడ్డు నుండి ముచ్చర్ల కుంట తండా వరకు బీటీ రోడ్డు పూర్తిగా వేయకపోవడంతో భారీ వర్షాలకు రోడ్డు దెబ్బతింటుంది అని అన్నారు వెంటనే అధికారులు స్పందించి ముచ్చర్ల కుంట తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం అధి కారులు చర్యలు తీసుకొని బిటి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలి ముచ్చర్ల కుంట తండా వాసులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉదావత్ శ్రీనివాస్ నాయక్ మాత్రు నాయక్ జె నాను నాయక్ ఉదావత్ శంకర్ నాయక్ గణేష్ నాయక్ జె నరేష్ వి రవి గన్సీరామ్ మోత్య చందు సూర్య తదితరులు పాల్గొన్నారు





# కత్బుల్లాపూర్ వెంకటేశ్వర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికల్లో బాసుపల్లి నాగదదీప్ గౌడ్ ప్యానల్ విజయం సాధించారు

**కుత్బుల్లాపూర్ వెలుతురు మంగళవారం18:**
కుత్బుల్లాపూర్ డివిజన్ వెంకటేశ్వర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ జరిగిన ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా బాసుపల్లి నాగదీప్ గౌడ్,జనరల్ సెక్రటరీ మనోహర్ ముదిరాజ్ గువ్వల, ట్రెజరర్ సేగురి జ్ఞానేశ్వరగౌడ్, వైస్ ప్రెసిడెంట్ పటలరమణ మూర్తి, జాయింట్ సెక్రటరీ వరద శ్రీనివాస్ రావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆంజనేయ రెడ్డి మదిరే గెలుపొందారు అనంతరం నాగదీప్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారుల సహ సహకారంతో మా కాలనీ లో పెండింగ్ లో ఉన్న రోడ్స్, డ్రైనేజీ పైపులైన్లు, త్రాగునీటి సమస్య ముఖ్యమైనది మరియు వర్షాకాలంలో నాలా పొంగి కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు ఈ సమస్యల పరిస్కారం కొరకు పాటుపడతా అని తెలిపారు.

## పార్టీ పరంగా సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించడం పట్ల బీసీ జేఏసీ ఆగ్రహం

**- అఖిలపక్షన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి తీసుకెళ్లాలీ**

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్**



**మిర్యాలగూడ వెలుతురు నవంబర్ 18:**

పార్టీ పరంగా సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించడం పట్ల బీసీ జేఏసీ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు. డిసెంబరు ఒకటో తేదీ నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ బీసీ రిజర్వేషన్లపై పోరాడాలనీ బీసీ రిజర్వేషన్లు పెంచకుండా సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తే సహించేది లేదన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జాజుల మాట్లాడుతూ క్యాబినెట్ నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకొవాలని పార్టీ పరంగా కాకుండా చట్ట పరంగానే 42శాతం బిసి రిజర్వేషన్లను కల్పించే విధంగా వచ్చే ఈ పార్లమెంట్ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలి. అఖిలపక్షాన్ని వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి తీసుకుపోవాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన రిజర్వేషన్ల గురించి ప్రైవేట్ బిల్లు పెట్టాలని అన్నారు. లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ మహేష్ కుమ్మరి కుంట్ల సుధాకర్ దోనేటి అశోక్ తదితరులు పాల్గొన్నారు

## చండూరు మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయం

**- అనంత చంద్ర శేఖర్ గౌడ్**




**చండూరు వెలుతురు నవంబర్ 18:**

మంగళవారం రోజున ఉదయం మన ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో 1,6,7,8,10 వార్డులోని సీసీ రోడ్డులు మరియు డ్రైనేజ్ సమస్యలు ఇతర సమస్యల గురించి తెలుసుకొని పరిష్కరించుటకు ప్రతి గల్లి తిరిగి తెలుసుకోవడం జరిగింది ప్రతి సమస్య త్వరితగతిన పూర్తి చేస్తామని తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ కమిషనర్ మల్లేష్ మరియు సిబ్బంది ప్రతి సమస్యను రికార్డు చేసుకోవడం జరిగింది. మాజీ వైస్ చైర్మన్ తోటి సుజాత వెంకటేష్ యాదవ్,మాజీ కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్,నల్లగంటి మల్లేశం మాజీ సర్పంచ్, సంకోజు బ్రహ్మం, కారింగు రామ్మూర్తి , గండూరి జనార్ధన్,కల్లెట్ల మారయ్య, బెల్లంకొండ శేకర్, మాస కృష్ణ, ధోటి శివ, ఖలీ6ల్, మొగుదాల్ల శేఖర్, రావిరాల రాజు, సంకోజు మహేష్ తదితరులు పాల్గొన్నారు ..

## తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి



**మరమ్మతులు చేస్తున్న కేంద్ర ప్రాథమిక పాఠశాల**

**తిరుమలగిరి (సాగర్) వెలుతురు న్యూస్, నవంబర్ 18:**



మండల కేంద్రంలో మంగళవారం రోజున ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించి రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే వరి ధాన్యాన్ని ఐకెపి కేంద్రంలో అమ్ముకోవాలని సూచించారు. అలాగే తిరుమలగిరి మార్కెట్ యార్డులో నాలుగు ఎకరాల భూమిని ప్రభుత్వ కార్యాలయాల కొరకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అందులో ఎమ్మార్వో ఆఫీస్, ఎంపీడీవో ఆఫీస్, పి హెచ్ సి సెంటర్ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. తిరుమలగిరి (సాగర్) మండల ప్రజల కోరిక అయినటువంటి డబల్ రోడ్డు కూడా త్వరలో సాంక్షన్ చేయించి టెండర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామంలోని కేంద్ర ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరడంతో 10 లక్షల రూపాయలు శాంక్షన్ చేయించి మరమ్మతులు కూడా చేయించడం జరుగుతుంది. పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో కానీ అభివృద్ధి రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా సాధ్యమవుతుందని వివరించారు. కార్యక్రమంలో హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ అంగోస్ భగవాన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం నవీన్ రెడ్డి, శాగం రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో అవార్డు పొందిన ఫోటో జర్నలిస్టు పుట్టా నాగేశ్వరరావు ని సన్మాంచిన ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

**తిరుమలగిరి వెలుతురు నవంబర్ 18:**



తిరుమలగిరి మండల కేంద్రంలో జాతీయస్థాయిలో అవార్డు పొందిన ఫోటో జర్నలిస్టు పుట్టా నాగేశ్వరరావు ని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నల్గొండ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుపులేటి కృష్ణ, ఉమ్మడి అనుముల మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొని జాతీయ స్థాయిలో ఒరిస్సా రాష్ట్రం నుంచి ఫోటో జర్నలిస్టు అవార్డు శుభాకాంక్షలు తెలియజేశారు

## జిల్లా స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ బృందాల తనిఖీ...

**- మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలిస్తున్న పర్యవేక్షణ బృందం**

**- ఉపాధ్యాయులకు సూచనలు అందిస్తున్న పర్యవేక్షణ బృందం నోడల్ అధికారి వివి నాయక్**

**సూర్యాపేట వెలుతురు నవంబర్ 18:**

తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు పాఠశాలల్లో తనిఖీలను రాష్ట్రస్థాయి విద్యాశాఖ ఉన్నతాధికారులు, ఆర్జేడీలు, డీఈఓలు, సెక్టోరియల్ అధికారులు ఎంఈవోలు,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తనిఖీ చేసేవారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల ప్రకారం ఈ విద్యా సంవత్సరంనుండి ఈ తనిఖీ కొరకు జిల్లా స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లాలో ఉన్నత పాఠశాలలకు 4 ప్రాథమికోన్నత పాఠశాలకు 1 ప్రాథమిక పాఠశాలకు 6 చొప్పున మొత్తం 11 బృందాలను ఏర్పాటు చేసి మొత్తం 57 మంది ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖకు డిప్యూటేషన్ పై తీసుకున్నారు వీరంతా జిల్లా విద్యాశాఖ అధికారి పరిధిలోనే విధులు నిర్వహించాల్సి ఉంటుంది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ స్థానిక సంస్థల పాఠశాలల్లో ఆకస్మికంగా తనిఖీ చేయడం,తనిఖీ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం, విద్యాబోధనలో నాణ్యత, విద్యార్థుల హాజరు మౌలిక సదుపాయాల కల్పన,విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేలా కృషి చేయడం ఈ తనిఖీల ముఖ్య ఉద్దేశ్యం.

ప్రభుత్వ పాఠశాలల ఆకస్మిక తనిఖీ




సూర్యాపేట జిల్లా ప్యానల్ పర్యవేక్షణ బృందం మంగళవారం రోజున ప్రాథమిక పాఠశాల చివ్వెంల మండలం ప్రాథమిక పాఠశాల కుడకుడ మరియు ఆత్మకూరు(ఎస్ )మండలం కాల భావ్ సింగ్ తండా పాఠశాలలను ప్రాథమిక పాఠశాల నోడల్ అధికారి వాంకుడోత్ వెంకన్న నాయక్ మరియు సభ్యులు కస్తూరి కిషన్ ప్రసాద్,గుణగంటి నరసింహారావు ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ పర్యవేక్షణలో భాగంగా విద్యార్థుల నమోదు, హాజరు, ఉత్తీర్ణత, పాఠశాల మౌలిక వసతుల కల్పన, త్రాగునీటి సౌకర్యం,పిల్లలు సంతోషకర వాతావరణంలో బోధనాభ్యాసన ప్రక్రియలో పాల్గొంటున్నారా? ఈ ప్రక్రియలో ఉపాధ్యాయులు బోదనోపకరాలను ఏమేరకు ఉపయోగిస్తున్నారు? పాఠ్యపుస్తకం,వర్క్ బుక్ లెర్నింగ్ అవుట్ కమ్స్ అలైన్మెంట్లో ఉన్నాయా? మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యతతో వండారా? ఉపాధ్యాయుల హాజరు మరియు పాఠశాలలో నిర్వహించవలసిన అన్ని రకాల రిజిస్టర్స్ రికార్డులను, ఫార్మేటివ్,సమ్మేటివ్ మూల్యాంకనం పేపర్లను,విద్యార్థినీ విద్యార్థులలో ఆంగ్లము మరియు తెలుగు గణితము పరిసరాల విజ్ఞానం రాత అంశాలు,రీడింగ్ క్యాంపెయిన్ పరిశీలించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్,పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు సకాలంలో అందాయా? వైద్య ఆరోగ్య శాఖ తరపున విద్యార్థుల ఆరోగ్య తనిఖీ చేశారా? తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు తగు సూచనలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీర భార్గవ జ్యోతి,శ్రీనివాస్,రవీందర్ సత్తయ్య, అనురాధ, రాంబాయి కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు

**- పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు..**

**- భవిష్యత్తు అవసరాల కోసమే పరిరక్షణ..**

**- భూముల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..**

**- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**వెలుతురు పటాన్చెరు/అమీన్పూర్ నవంబర్ 18:**



శరవేగంగా విస్తరిస్తున్న పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రజల భవిష్యత్తు అవసరాల కోసం ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూములు కబ్జాలకు గురికాకుండా చర్యలు తీసుకోబోతున్నట్లు స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భూముల పరిరక్షణకు ప్రజలందరూ సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట రెయిన్బో మెడోస్ కాలనీలో ప్రభుత్వ భూమి వివాదంపై ఎమ్మార్వో వెంకటేశం, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కృష్ణ లతో కలిసి ఆయన మంగళవారం క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, రెవెన్యూ అధికారులు, గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, డెవలపర్స్ తో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంతింటి కలను సాకారం చేసుకోవాలన్న లక్ష్యంతో ఇళ్లను కొలుగోలు చేసిన కాలనీ వాసులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వమని హామీ ఇచ్చారు. అందరి సమక్షంలో మరోమారు జాయింట్ సర్వే నిర్వహించి పూర్తి న్యాయం చేస్తామని తెలిపారు. రాష్ట్ర రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న పటాన్చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామస్థాయి నుండి ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూముల వివరాలను సేకరించి.. కబ్జాలకు గురికాకుండా పూర్తిస్థాయి రక్షణ ఏర్పాట్లు చేయబోతున్నట్లు తెలిపారు. గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలు, మున్సిపాలిటీల పరిధిలో ప్రభుత్వ పార్కులు, రహదారులను కబ్జా చేసి.. డబుల్ రిజిస్ట్రేషన్లు చేస్తూ కొనుగోలుదారులను మోసం చేస్తే చట్టరీత్య కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు. గజం భూమి కబ్జాకు గురైన కబ్జాదారులు జైలు ఊచలు లెక్క పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కొన్ని మండలాల పరిధిలో ప్రభుత్వ విద్యాసంస్థలు నెలకొల్పడానికి ప్రభుత్వ భూములు దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ కార్యాలయాలు, కమ్యూనిటీ ఫంక్షన్ హల్లు, విద్యాసంస్థలు, సబ్ స్టేషన్లు, గోదాముల, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలను వినియోగించబోతున్నట్లు తెలిపారు.

## నవంబర్ 28న సూర్యాపేటలో గీతన్నల రణభేరి పోస్టర్ ఆవిష్కరణ

**- వేలాదిమంది గీత కార్మికులు తరలిరావాలని కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు యం.వి.రమణ పిలుపు.**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 18:**




కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభల సందర్భంగా నవంబర్ 28వ తేదీన సూర్యాపేటలో భారీ ప్రదర్శన,బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దీనికి రాష్ట్ర నలుమూలల నుండి గీత కార్మికులు వేలాదిగా తరలిరావాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి.రమణ పిలుపునిచ్చారు. మంగళవారం రోజున హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉషాగొని వెంకట నర్సయ్య తదితరులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ సభ అనంతరం 29,30 తేదీలలో జరిగే ప్రతినిధుల మహాసభలో రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. 1957లో రాష్ట్రంలో మొట్టమొదట ఏర్పడ్డ సంఘం కల్లుగీత కార్మిక సంఘం. ఈ 68 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాటాలు,ఉద్యమాలు నిర్వహించాం. సొసైటీలు, టిఎఫ్ టి లు, పెన్షన్, ఎక్సిగ్రేషియా లాంటి కొన్ని హక్కులు సాధించుకున్నాము. మరెన్నో సాధించుకోవాల్సి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తి గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టింపే లేదు. కేంద్ర బిజెపి ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి ఒక్క పథకం కూడా పెట్టలేదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. అధికారులకు, మంత్రులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్సిగ్రేషియా 10 లక్షలకు పెంచాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ జాప్యం లేకుండా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్సిగ్రేషియా వెంటనే విడుదల చేయాలని, నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమిస్తామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు అంబాల శ్రీనివాస్,మేడ్చల్ మల్కాజిగిరి కార్యదర్శి సట్ల ప్రభాకర్ గౌడ్,సహాయ కార్యదర్శి సుధాగని రమేష్ గౌడ్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వర్కాల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మాస కళ్యాణోత్సవం కార్తీకమాస బోజనాలు

### పూజల్లో పాల్గొన్న పాలకూరీ నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు

మునుగోడు వెలుతురు నవంబర్ 18: మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ ప్రాచీన శివరామ ఆలయములో మాస శివరాత్రి సందర్భంగా శివ పార్వతుల మాస కళ్యాణోత్సవం ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందం వైభవంగా నిర్వహించారు.. గ్రామ పంచాయతీ మాజీ కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు కుటుంబసభ్యులతో కలిసి పాల్గొని పూజలు నిర్వహించారు.... కార్తికమాసం సందర్భంగా శివశక్తి పీఠం ఆధ్వర్యములో కార్తీకమాస వనబోజనాలు నిర్వహించారు.. అయ్యప్ప, హనుమాన్, శివ స్వాములు పాల్గొన్నారు..యడవల్లి సురేష్ కుమార్,శ్రీరామోజు వెంకటేశ్వర్లు, తంగెళ్ల బిక్షం, పెరుమాల్ల ప్రమోద్ కుమార్, బక్కతట్ల స్వామి,శివరాం,అర్చకులు శ్రీరామోజు మహేష్, బొల్లోజు శ్రీకాంత్,సతీష్, ముషం ప్రణీత్, స్వాములు గ్రామస్థులు పాల్గొన్నారు.





# గ్రామీణస్థాయి ఆటగాళ్లలో ఉన్న నైపుణ్యాలు వెలికితీసేందుకు కృషి

**- హద్నూర్ వాలీబాల్ సీజన్.1 టౌర్నీని ఉద్దేశించి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాక్సుద్ అలీ....**





**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 18:**
గ్రామీణ స్థాయి ఆటగాళ్లలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు త్వరలో మరిన్ని టోర్నమెంట్లో నిర్వహిస్తామని రోజు రోజుకు విపరీతమైన పని ఒత్తిడి వల్ల యువకులు క్రీడలకు దూరమవుతున్నారని జయరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాక్సుద్ అలీ అన్నారు. శనివారం రాత్రి సంగారెడ్డి జిల్లా శాసనసభ పరిది న్యాల్కల్ మండలంలోని హద్నూర్ గ్రామంలో రెండు రోజులుగా జరుగుతున్న హద్నూర్ గ్రామ వాలీబాల్ లీగ్.1 పోటీలు అట్టహాసంగా ముగిశాయి. టౌర్ని ముగింపులో ముఖ్య అతిధులుగా గ్రామ పెద్దలు శ్రీధర్ మహరాజ్, సీనియర్ నాయకులు మాక్సుద్ అలీ హాజరయ్యారు. టౌర్ని ఫైనల్ పోటీ టీం మస్తాన్ జైన్ మరియు జైపాల్ రెడ్డి జట్ల మధ్య జరిగిన పోటీల్లో టీం మస్తాన్ జట్టు విజేత నిలిచింది. టౌర్ని యువజన కాంగ్రెస్ మండల నాయకులు మీర్ జాహిరుద్దీన్ మూర్తుజ, జిషన్ పటేల్ పర్యవేక్షణలో సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో యువజన కాంగ్రెస్ పటిష్టత కోసం అందరి సమన్వయంతో ముందుకు సాగి ఏకతాటిపై తీసుకొచ్చేందుకు కృషి చెస్తమని అన్నారు. కార్యక్రమంలో మీర్ రియజుద్దీన్, మీర్ సమియుద్దీన్ అలీ, అబ్దుల్ శుకుర్, ఇలియస్ పటేల్, వసంత్ కుమార్, మణిక్ రెడ్డి, స్వామిదస్, గున్ రెడ్డి, సంగారెడ్డి, అబు బక్కర్, రాజు, ఆసీఫ్, నర్సింలు, నజ్జు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# టీసీఏ అధ్యక్షుడిగా బీబీ పాటిల్ ఎన్నిక

**- న్యాల్కల్ మండల బీజేపీ అధ్యక్షుడు మల్లేష్ గంగ్వార్ ఘన సన్మానం...**



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 18:**
తెలంగాణ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (TCA) 2025-28 సంవత్సరాల అధ్యక్షుడిగా జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ రాష్ట్ర నాయకులు బీబీ పాటిల్ ఎన్నికైన నేపథ్యంలో శుభాకాంక్షల వెల్లువ కొనసాగుతోంది. ఈ క్రమంలో న్యాల్కల్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్లేష్ గంగ్వార్ ప్రత్యేకంగా బీబీ పాటిల్ ని కలిసి శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ గంగ్వార్ మాట్లాడుతూ తెలంగాణ క్రికెట్ అభివృద్ధికి బీబీ పాటిల్ ఎన్నిక ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. క్రీడల రంగంపై ఆయనకున్న లోతైన అవగాహన, క్రికెటర్లలో ప్రతిభను వెలికి తీసే దృష్టి, రాష్ట్ర యువతకు అవకాశాలు కల్పించాలనే సంకల్పం కారణంగానే ఈ పదవిని అప్పగించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే పలువురు క్రీడాకారులను ప్రోత్సహించి మంచి వేదికలను సిద్ధం చేసిన నాయకత్వం బీబీ పాటిల్ గారిదేనని ఆయన గుర్తుచేశారు. టీసీఏ అధ్యక్షుడిగా ఆయన చేపట్టిన బాధ్యతలు రాష్ట్ర క్రికెట్‌కు కొత్త దిశ చూపుతాయని, గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్‌ను మరింత విస్తరించేందుకు పాటిల్ గారు కృషి చేస్తారనే నమ్మకం వ్యక్తం చేశారు. ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని, తెలంగాణ క్రికెట్ జాతీయ స్థాయిలో ప్రతిష్ఠను పొందాలని భగవంతుడిని కోరుకుంటున్నట్టు మల్లేష్ గంగ్వార్ తెలిపారు.

# రంజోల్ హైస్కూల్లో ఘనంగా డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం

**- యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఎక్సైజ్ శాఖ పిలుపు...**





**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 18:**
రంజోల్ ప్రభుత్వ హైస్కూల్లో డ్రగ్స్ మెనేస్‌పై అవగాహన కల్పించే ఉద్దేశంతో "Say No to Drugs" పేరుతో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ హైస్కూల్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ నానో సింగ్ రాథోర్ పర్యవేక్షణలో ఎక్సైజ్ శాఖ – జహీరాబాద్ సహకారంతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్.ఐ. బి.రమేశ్, మోహన్ పాల్గొని విద్యార్థులకు మత్తుపదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. డ్రగ్స్ వ్యక్తిని శారీరకంగా, మానసికంగా బలహీనపరచడమే కాకుండా కుటుంబాలను, సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయని తెలిపారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా సక్రమ దారి చూపడం అందరి బాధ్యత అని, డ్రగ్ ఫ్రీ భారత్ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. పాఠశాల సిబ్బంది జి.నర్సింలు, మొహ్మద్ సలాహుద్దీన్, శ్రీశైలంలు కూడా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మత్తుపదార్థాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, నర్సింహారెడ్డి, సూర్య, రవిప్రకాశ్, జ్యోతి, రాజేశ్వరి, నిర్మల తదితరులు పాల్గొన్నారు. అలాగే జీఎంఆర్ కాలేజీ, దిగ్వాల్ బి.ఎడ్ ట్రైనీలు కూడా కార్యక్రమంలో భాగమయ్యారు. ఈ కార్యక్రమానికి ఖాజా నిజాముద్దీన్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమం ముగింపులో అన్ని విద్యార్థులు, సిబ్బంది కలిసి ఆంటీ – డ్రగ్ ప్రతిజ్ఞ చేశారు.

# జిల్లా స్థాయి సైన్స్ ఫేయిర్ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కార్

**- ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**










**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 18 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఇ తక్షిల పాఠశాలలో ఈరోజు నారాయణఖేడ్ నియోజకవర్గ చరిత్రలోనే ఎప్పుడూ నిర్వహించనీ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారి ప్రత్యేక చొరవతో జిల్లా విద్యాధికారుల సాహకారంతో ఖేడ్ లో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించిగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అడిషనల్ కలెక్టర్ చంద్ర శేఖర్ సబ్ కలెక్టర్ ఉమా హారతి,జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గం జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించలని మా ప్రాంత విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో లో ర్యాంకులు సాధించారని ఈ సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థులు ఇంకా ఎక్కువ విషయాలు తెలుసుకోనీ ఇంకా ఎక్కువగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తారని దీనికి గాను మా నియోజకవర్గం లో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించడానికి సహకరించిన జిల్లా కలెక్టర్ గారికి జిల్లా విద్యా అధికారులకు మరియు ముఖ్యంగా మా ప్రాంత ఎంఈఓ లు ఉపాధ్యాయులకు మా ఖేడ్ నియోజకవర్గ ప్రజల తరఫున విద్యార్థుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో వారితోపాటు ఖేడ్ మండలకు సంబంధించిన ఎంఈఓ లు మరియు ఉపాధ్యాలు, విద్యార్థులు,ముక్య నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# శివపార్వతుల కళ్యాణం,దీపోత్సవానికి సిద్ధమైన ముత్యాల పోచమ్మ మహంకాళి ఆలయం





**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 18 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలోని ముత్యాల పోచమ్మ మహంకాళి ఆలయంలో బుధవారం సాయంత్రం ఆలయ అర్చకులు, భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న శివపార్వతుల కళ్యాణం,కుంకుమార్చన కార్యక్రమాలకు పోచమ్మ మహంకాళి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ కార్తీక మాసం శివకేశవులకు అత్యంత ప్రీతిపాత్రమైందని పరమ పవిత్రమైన ఈ మాసంలో మహిళలు దీపారాధన చేయడం వల్ల సకల శుభాలు కలుగుతాయన్నారు. బుధవారం సాయంత్ర నిర్వహించే శివపార్వతుల కళ్యాణం, దీపోత్సవ కార్యక్రమాలలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని చెప్పారు.

## కార్తీక మాసం విశిష్టమైన మాసం

**- చండి ఉపాసకులు బ్రహ్మశ్రీ గురురాజు శర్మ**



కార్తీక మాసం శివునికి, విష్ణువుకు ప్రీతికరమైనది, కాబట్టి దీనిని ఆధ్యాత్మికంగా చాలా ముఖ్యమైనదిగా భావిస్తారు. ఈ మాసంలో స్నానం, దానం, ఉపవాసాలు, దీపారాధనలు చేయడం ద్వారా పాపాలు తొలగిపోయి, పుణ్యం లభిస్తుందని నమ్ముతారు. ఈ నెలలో పౌర్ణమి నాడు చంద్రుడు కృత్తికా నక్షత్రంతో కలిసి ఉంటాడు కాబట్టి దీనికి కార్తీక మాసం అని పేరు వచ్చింది. ఈ మాసంలో చేసే దానాలు, ధర్మాలు, పూజలు, వ్రతాలు ఎంతో పుణ్యాన్నిస్తాయి. కార్తీక మాసంలో హరిహరులను ఆరాధించడం విశేష ఫలితాలనిస్తుంది. కార్తీక సోమవారాలలో శివుడిని పూజించడం,కార్తీక పౌర్ణమి నాడు విష్ణువుకు సంబంధించిన వ్రతాలు చేయడం,ఈ మాసంలో దీపారాధన చేయడం వల్ల ఆధ్యాత్మిక ప్రయోజనాలు కలుగుతాయని, ఇది మన సంస్కృతిలో ఒక ముఖ్యమైన ప్రక్రియ.

# ఘనంగా జిల్లా రథసారధి గోదావరి అంజిరెడ్డి జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన న్యాల్కల్ బీజేపీ మండల అధ్యక్షులు మల్లేష్ గంగ్వార్...**



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 18:**
భారతీయ జనతా పార్టీ జిల్లా రథసారధి గోదావరి అంజిరెడ్డి జన్మదినం సందర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల బీజేపీ అధ్యక్షులు మల్లేష్ గంగ్వార్ రామచంద్రపురం నివాసంలో శాలువా కప్పి సన్మానం చేసి, బొకే అందిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన గోదావరి అంజిరెడ్డి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ప్రతి గ్రామంలో విజయం సాధించాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త నిబద్ధతతో పని చేయాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీలపై బీజేపీ జెండా ఎగరవేసేలా, పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి చేరవేసేలా ప్రతి కార్యకర్త శ్రమించాల్సిన అవసరం ఉందని సూచించారు. పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమై పని చేయడం తప్పనిసరి అని, ప్రతి గ్రామంలో పార్టీకి గట్టి ఆధారం ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ముందుకు సాగాలని ఆమె ఉద్బోధించారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో అవేర్నెస్ కార్యక్రమం

**- విద్యార్థులు శుభ్రత పాటించి పరిశుభ్రంగా ఉండాలి**

**- ఆరుట్ల ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ దీపిక**

**మంచాల వెలుతురు నవంబర్ 18:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో విద్యార్థులు తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తల పైన ఆరుట్ల ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో అవేర్నెస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు తెలంగాణ పబ్లిక్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్ధగోని గిరిధర్ గౌడ్, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ దీపిక డాక్టర్ వెంకట్ రాజ్ మాట్లాడుతూ చలి తీవ్రంగా ఉంది విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి చాలసేపు మౌత్ వాష్ చేసుకుని తర్వాత వేడినీళ్లతో స్నానం వేడివేడి ఆహారం గోరువెచ్చటి నీళ్లు ఉతికిన బట్టలు ధరించాలి మలేరియా డెంగ్యూ లాంటి వ్యాధులు చలికాలంలో మట్టిలో ఆడకూడదు ఒక మంచి విద్యార్థులుగా అన్ని అలవాట్లు తెలుసుకోవాలని అన్నారు తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఇంటర్నేషనల్ స్థాయిలో ఇసుకపోవడానికి ఆరోగ్య సూత్రాలు ఎంతో అవాసరం ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల యందు నైపుణ్యత తీసుకురావడం కోసం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యుడు కంబాలపల్లి భాస్కర్ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మోహన్ గౌడ్ హెల్త్ వెంకట్ రెడ్డి కళావతి, పాల్గొన్న ఉపాధ్యాయులు కంబాలపల్లి శ్రీకాంత్ రమేష్.హాథిరాం చిన్నికృష్ణ కరుణాకర్ రెడ్డి శ్రీలత రజిని అలివేలు ఆశావర్కర్లు అమృత అలివేలు పుష్పలత తదితరులు పాల్గొన్నారు



# కత్బుల్లాపూర్ వెంకటేశ్వర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికల్లో బాసుపల్లి నాగదీప్ గౌడ్ ప్యానల్ విజయం సాధించారు



**మంచాల వెలుతురు నవంబర్ 18:**
కుత్బుల్లాపూర్ డివిజన్ వెంకటేశ్వర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ జరిగిన ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా బాసుపల్లి నాగదీప్ గౌడ్,జనరల్ సెక్రటరీ మనోహర్ ముదిరాజ్ గువ్వల, ట్రెజరర్ సేగురి జ్ఞానేశ్వరగౌడ్, వైస్ ప్రెసిడెంట్ పటలరమణమూర్తి, జాయింట్ సెక్రటరీ వరద శ్రీనివాస్ రావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆంజనేయ రెడ్డి మదిరే గెలుపొందారు అనంతరం నాగదీప్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారుల సహ సహకారంతో మా కాలనీ లో పెండింగ్ లో ఉన్న రోడ్స్, డ్రైనేజీ పైపులైన్లు, త్రాగునీటి సమస్య ముఖ్యమైనది మరియు వర్షాకాలంలో నాలా పోంగి కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు ఈ సమస్యల పరిస్కారం కొరకు పాటుపడతా అని తెలిపారు.

## దేగపూడి కల్వర్లు కూలడంతో నిలిచిన రాకపోకలు

**నెల్లూరు,నవంబర్18( వెలుతురు):**
నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం దేగపూడి వద్ద కల్వర్టు కూలింది. దీంతో రాపూరు– నెల్లూరు ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. మొంథా తుపానుతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కల్వర్టు కుంగిపోగా.. తాజాగా కూలిపోయింది. ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం కారణంగానే కల్వర్టు కూలిపోయిందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు– రాజంపేట మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## రాయపోల్ గ్రామంలో మహాపడి పూజ మహోత్సవంలో పాల్గొన్న ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం వెలుతురు నవంబర్ 18:**
ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ బుయ్య సుధాకర్ గౌడ్ గురుస్వామి (18 వ మెట్టు) నిర్వహించిన మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన టిపిసిసి సభ్యులు ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఈసందర్భంగా నిరంజన్ రెడ్డి అయ్యప్పస్వామి చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో నాయకులు డొంకని మహేందర్ గౌడ్ ఎస్ కే జావేద్ ఆర్కే ప్రవీణ్ మధుసూదన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీటీసీ విష్ణువర్ధన్ రెడ్డి మరియు వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు భక్తులు బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలి ఆర్ కృష్ణయ్య



**బషీర్ బాగ్ వెలుతురు 18 నవంబర్:**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, పార్టీ అధ్యకులు పదేపదే ప్రకటించి నమ్మించి మోసం చేశారని బీసీ జాక్ చైర్మన్, ఎంపీ. ఆర్ కృష్ణయ్య విమర్శించారు. ఇప్పుడేమో అది కాదని పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని సోమవారం (నిన్న) క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం దుర్మార్గం అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి బాణాల అజయ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన ఎంపీ కృష్ణయ్య హాజరై ప్రసంగించారు. ప్రభుత్వం మొదటి నుండే వివిధ పార్టీల మద్దతు ద్వారా పోరాడితే సాధించే అవకాశం ఉన్న చిత్తశుద్ధితో ప్రయత్నం చేయడం లేదని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకత్వం వహించే ఇండియా కూటమికి లోక్ సభలో 240 మంది ఎంపీలు ఉన్న ఒక్కరోజు పార్లమెంట్ ప్రశ్నించలేదని ఆరోపించారు. సోమవారం జరిగిన క్యాబినెట్ లో మొదటగా గ్రామ పంచాయితీ ఎన్నికలు జరుపుతాం అని ప్రకటించారు. గ్రామ పంచాయితీ ఎన్నికలు పార్టీపరంగా ఉండవు. పార్టీ పరంగా ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని కృష్ణయ్య ప్రశ్నించారు. మార్చి లోపు ఎన్నికలు పూర్తి చేయకపోతే 3వేల కోట్లు వృథా అవుతాయని ముఖ్యమంత్రి అంటున్నారు. 3 వేల కోట్ల బడ్జెటు కంటే బీసీ రిజర్వేషన్లు ముఖ్యం ఆయన అన్నారు. హై కోర్ట్ లో కేసు బలంగా వుందని గెలుస్తామన్నారు. కోర్ట్ తీర్పు వచ్చే వరకు సీఎం పునరాలోచన చేయాలని ఆయన అన్నారు. లేని పక్షంలో రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని కృష్ణయ్య హెచ్చరించారు. అన్ని పార్టీలు బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఈనెల 21న నిరసన కార్యక్రమాలు చేపట్టుతామని తెలిపారు. శీతకాల పార్లమెంట్ సమావేశంలో ఇండియా కూటమి బీసీ బిల్లు కై పార్లమెంట్ ను స్తంభింప చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు నీల వెంకటేష్,రాజ్ కుమార్, భీమరాజ్, రాజేందర్, అంజి, రాందేవ్, రాజు నేత, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాడపు ఆగయ్యకు కేంద్ర మంత్రి బండి సంజయ్ నివాళి



**కరీంనగర్ వెలుతురు నవంబర్ 18:**
సీనియర్ నటుడు నందమూరి తారక రామారావు వీరాభిమాని, కరీంనగర్ జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకుడు కళ్యాడపు ఆగయ్య మరణంపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. ఆగయ్య భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన బండి సంజయ్ ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కళ్యాడపు ఆగయ్య సీనియర్ ఎన్టీఆర్ వీరాభిమాని. ఆయనపై అభిమానంతో తెలుగుదేశం పార్టీలో చేరి చివరి దాకా అందులోనే కొనసాగారు. కరీంనగర్ మున్సిపల్ కాంట్రాక్టర్ గా, కరీంనగర్ మున్నూరుకాపు వసతి గృహం ట్రస్ట్ సభ్యులుగా ఆగయ్య సేవలు అందించారని బండి సంజయ్ గుర్తు తెలిపారు.

## సత్యసాయి శతజయంతి ఉత్సవాలు

**- హాజరైన నటి ఐశ్వర్యా రాయ్, సచిన్ టెండూల్కర్**

**పుట్టపర్తి,నవంబర్ 18( వెలుతురు):**
శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తికి ప్రముఖ సినీ నటి ఐశ్వర్యరాయ్, భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తరలివచ్చారు. సత్యసాయి శతజయంతి ఉత్సవాలకు హాజరయ్యారు. సాయి కుల్వంత్ హాల్లో బాబా మహా సమాధిని సినీ నటి ఐశ్వర్యరాయ్ దర్శించుకున్నారు. అటు, సత్యసాయి శతజయంతి ఉత్సవాలకు హాజరయ్యేందుకు భారత మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కూడా పుట్టపర్తి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రశాంతి నిలయంలో సచిన్ టెండూల్కర్ తో మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అంతకుముందు, సాయి కుల్వంత్ హాల్లో సత్యసాయి మహా సమాధిని సచిన్ టెండూల్కర్ దర్శించుకున్నారు.

## ఇంజాపూర్ లోని వెంకటేశ్వర కాలనీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన రావులకోల్ నరేష్ ప్రజాపతి



వెంకటేశ్వర కాలనీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన రావులకోల్ నరేష్ ప్రజాపతి





**తుర్కయంజాల్ వెలుతురు నవంబర్ 18:**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ లో గల వెంకటేశ్వర కాలనీ నూతన అధ్యక్షునిగా స్థానిక నాయకులు రావులకోల్ నరేష్ ప్రజాపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటేశ్వర కాలనీ వాసుల సహకారంతో కాలనీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకున్నందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు ,కాలనీలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం చేయించడానికి స్థానిక కాలనీ పెద్దల ఆశీర్వాదంతో మరియు ప్రభుత్వ పెద్దలతో, ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసి వెంకటేశ్వర కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతానని వారన్నారు, ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన దుడుకు పాండు కోశాధికారిగా జటావత్ హరినాయక్ గౌరవ అధ్యక్షులుగా రాజేంద్రప్రసాద్ ధర్మారావు న్యాయ సలహాదారునిగా కొంపల్లి సాంబశివుడు మాజీ అధ్యక్షులు బోరం వెంకటేష్ కార్యక్రమంలో పాల్గొన్న మిగతా సభ్యులందరికీ

# చిన్న నిర్లక్ష్యం..పెద్ద ముప్పు

- కరెంటు విషయంలో అప్రమత్తత అవసరం
- ఇనుప స్తంభాలు, తెగిన తీగలకు దూరం ఉండాలి
- కార్యాలయాలు, ఇళ్లల్లో ఎర్తింగ్ తప్పనిసరి
- వర్షం పడినప్పుడు విద్యుత్ లైన్ల కింద నడవొద్దు
- తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం రోజున (సిఈఐజి) ఆఫీసులో సమావేశం మైనా సందర్భంగా వివిధ అంశాల పైన చర్చ గోస్ట్
- ప్రధాన విద్యుత్ తనిఖీ అధికారి కే. నందకుమార్





**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 18:**
కరెంటు విషయంలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని.. తడిసిన గోడల వద్ద స్విచ్చర్డులను ముట్టుకో వద్దు వల్ల ప్రమాదాలు సంభవిస్తాయని ప్రభుత్వ ప్రధాన విద్యుత్ తనిఖీ అధి కారి (సీఈఐజీ) కె. నందకుమార్ తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఉద్దేశించి సూచిం చారు. తడి చేతులతో తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఉద్దేశించిరెంట్ పరికరాలు ముట్టు కోవద్దని, వర్షం పడినప్పుడు రైల్వే విద్యుత్లైన్ల కిందకు గొడుగులతో వెళ్లొదని హితవుపలికారు. షార్ట్ సర్క్యూట్ ప్రమాదాల్లో 90 శాతం జాగ్రత్తలు పాటించకపోవడం వల్లే జరుగుతున్నాయని వివ రించారు. ప్రస్తుతం వానలు కురుస్తుండడంతో కరెంటు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. ఏమరుపాటుగా ఉంటే మొదటికే మోసం వస్తుందని హెచ్చరించారు. కరెంటు తీగలు, ఇనుప స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, ఇళ్లల్లో స్విచ్బోర్డులు, బాత్రూంలో గీజర్లు, బోరు, సంపు మోటారు.. ఇలా వేటితోనూ నిర్లక్ష్యంగా ఉన్నా.. ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదముందని హెచ్చరించారు. ఆఫీ సులు, గృహాల్లో లోడ్కు తగినట్లు ఎర్తింగ్ ఉండేలా చూసుకోవాలని, ఎర్తింగ్ కారణంగా షార్ట్సర్క్యూట్ ప్రమాదాల తీవ్రత తగ్గుతుందన్నారు. అతుకులతో కూడిన వైరింగ్ను తొలగించి కొత్తవి బిగించుకోవడం శ్రేయస్కరమని ఆయన చెప్పారు.. ఇంకా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవా లంటే.. వర్షాలు పడినప్పుడు ఇనుప విద్యుత్ స్తంభాలు ముట్టుకో వద్దు. కరెంట్ వైర్లతోపాటు కుప్పలుగా ప్రైవేట్ తీగల్లో ఏ తీగ నుంచైనా ఎర్తింగ్ వస్తే కరెంట్షాక్ తగిలే ప్రమాదముంది. ఇళ్లల్లో చాలామంది ఐరన్ తీగలను బట్టలు ఆరేసేం దుకు వినియోగిస్తుంటారు. ఆ తీగలకు ఎక్కడైనా 'చిన్నగా విద్యుత్ వైర్ తగిలినా మొత్తం షాక్ కొట్టే అవకాశం ఉంది. సంపులో నీళ్లు పట్టేటప్పుడు మోటర్లు వాడుతూ ఇష్టానుసారంగా తీగలు ముట్టుకుంటారు. తడిచేతులతో తగిలినపుడు ప్రమాదానికి ఆస్కారముంది. మోటర్లు, స్విచ్బోర్డులు బటన్లు వేసేటప్పుడు రబ్బర్ చెప్పులు వేసుకోవాలి. వర్షం పడినప్పుడు ట్రాన్స్ఫార్మర్లకు దూరంగా ఉండాలి. ఉరుములు, మెరుపుల సమయంలో చెట్ల కింద నిలబడకూడదు. ఈదురుగాలులకు చెట్లకొమ్మలు విద్యుత్ తీగలపై పడి తెగిపోతే వాటికి దూరంగా ఉండాలి. గీజర్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. గీజర్లో ఎక్కడ చిన్న సమస్య తలెత్తినా వెంటనే ఈఎల్సీబీ ట్రిప్ అవుతుంది. బాత్రూ మల్లో స్విచ్ బోర్డులు పెట్టకూడదు అన్ని ఎలక్ట్రికల్ కాంట్రాక్టులు ఉద్దేశించి చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఈ ఏ. రాజు. రాష్ట్ర అధ్యక్షుడు జిసి రెడ్డి. ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ గౌడ్. రాష్ట్ర సహాయదారుడు మరియు మాజీ ఎలక్ట్రికల్ లైసెన్స్ ఇన్ బోర్డ్ సభ్యుడు నక్క యాదగిరి. బోర్డు సభ్యులు వేమా బెనర్జీ. రాజు మహారాజ్. నామిని వెంకటేష్.చిన్న పుల్లారావు. రాఘవేంద్రరావు. విజయ పాల్ రెడ్డి. రాజేష్. నర్సింగ్ రావు. నాగయ్య. మహేష్. భరత్ రెడ్డి. తదితర కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## మన సొంత ఇల్లు కట్టుకునే సమయంలో ఎంత శ్రద్ధగా జాగ్రత్తలు తీసుకుంటామో, విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలల భవనాలు కట్టే సమయంలో కూడా అంతే శ్రద్ధగా జాగ్రత్తగా కట్టాలి

- కేజీబీవీ, మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలలకు వెంటనే ప్రత్యేకమైన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు ఫోన్లో ఆదేశం
- నారాయణపూర్ కస్తూరిబా బాలికల పాఠశాల నూతన బిల్డింగ్ ఆధునిక వసతుల కల్పనపై చౌటుప్పల్ లోని వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ, ఇంజనీరింగ్ విభాగం అధికారుల సమీక్షలో...
- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**చౌటుప్పల్ వెలుతురు నవంబర్ 18:**
తరగతి గదిలో విద్యార్థులు ఏకాగ్రతతో శ్రద్ధగా చదవాలంటే మెరుగైన సదుపాయాలు ఉండాలనే ఆలోచనతో పనిచేస్తున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు.. దాంట్లో భాగంగానే మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో 1.50 కోట్ల రూపాయల సొంత నిధులతో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించారు.. నియోజకవర్గంలోని 18 రెసిడెన్షియల్ పాఠశాలలో కూడా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నారు... దాంట్లో భాగంగానే మంగళవారం రోజున చౌటుప్పల్ లోని తన వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో నారాయణపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా నూతన భవనాల నిర్మాణం, నూతన బాత్రూంలు టాయిలెట్స్ నిర్మాణం, డైనింగ్ హాల్స్, వంటగది, ప్రహరీ గోడ నిర్మాణం, ఆ ఒక్కటం ఆధునీకరణ తో పాటు విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారం కోసం విద్యాశాఖ అధికారులు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వ నుండి మంజూరై వస్తున్న నిధుల కు తోడు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తరఫున కూడా సొంత నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.. నారాయణపూర్ కస్తూరిబా బాలికల పాఠశాల నూతన భవనాల నిర్మాణ నమూనాను ఎమ్మెల్యే కి చూయించారు అధికారులు.. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యార్థినుల అవసరాలకు అనుగుణంగా భవనాల నిర్మాణ నమూనాలో పలు మార్పులు చేయాలని సూచించారు. వీలైనంత త్వరగా నూతన భవనాల నిర్మాణం చేపట్టాలని అధికారులను కాంట్రాక్టర్ ని ఆదేశించారు ఈ చలికాలంలో విద్యార్థులు చన్నీళ్లతో స్నానాలు చేయడం చాలా కష్టంగా ఉంటుందని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడినీటి కోసం గీజర్లు ఏర్పాటు చేస్తామని వీటి తో పాటు, ఇన్వర్టర్, డైనింగ్ హాల్, టాయిలెట్స్ కి సహకారం అందిస్తామన్నారు... రాత్రి సమయంలో వసతి గృహాలలో విద్యార్థులు ఇబ్బందులు పడొద్దని నారాయణపురం మండల కేంద్రంలోని కేజీబీవీ మోడల్ స్కూల్, చౌటుప్పల్ లోని కేజీబీవీ మోడల్ స్కూల్ గురుకుల పాఠశాల, చౌటుప్పల్ మండలం తూప్రాన్పేటలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలకు విద్యుత్ సమస్య రాకుండా ప్రతి పాఠశాలకు 100 కేవీ ట్రాన్స్ఫార్మర్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను ఫోన్లో ఆదేశించారు... ఈ సమీక్ష సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈవో) సత్యనారాయణ, చౌటుప్పల్ ఎంఈఓ గురువారెడ్డి, డిఈ శివ కుమార్, కాంట్రాక్టర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు....

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు–మావోయిస్టుల మధ్య ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో మోస్ట్వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు మడ్వి హిడ్మా, ఆయన భార్య రాజే, అనుచరులు మల్లా, దేవే, చెల్లూరి నారాయణ అలియాస్ సురేశ్, టెక్ శంకర్ ఉన్నారు. హిడ్మాపై కోటి, ఆయన భార్యపై 50 లక్షల రివార్డు ఉన్నాయి. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి ఆ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతున్నట్లు ఏపీ డీజీపీ హరీశ్కుమార్ గుప్తా తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై సమాచారం నేపథ్యంలో కూంబింగ్ నిర్వహించినట్లు చెప్పారు. ఛత్తీస్గఢ్లోని సుక్మా జిల్లా పూర్వాటి గ్రామంలో జన్మించిన మడ్వి హిడ్మా.. బస్తర్ ప్రాంతంలో దళంలో కీలక సభ్యుడిగా ఎదిగారు. చిన్నవయసులోనే మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడయ్యారు. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరుపొందారు. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ పనిచేశారు. మరోవైపు ఛత్తీస్గఢ్లోని సుక్మా జిల్లాలోనూ ఎదురుకాల్పులు జరిగాయి. మంగళవారం ఉదయం ఎర్రబోరు ప్రాంతంలో మావోయిస్టులు-భద్రతా బలగాల మధ్య జరిగిన కాల్పుల్లో ఓ మావోయిస్టు మృతిచెందారు. ఆ ప్రాంతంలో ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. ఈ క్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవుల్లో భారీ ఎన్కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన భారీ ఎన్కౌంటర్లో అగ్రనేత మడ్వి హిడ్మా మృతి చెందారు. హిడ్మాతో పాటు ఆయన భార్య అనుచరులతో కలిపి మొత్తం ఆరుగురు ఈ ఎన్కౌంటర్లో ప్రాణాలు కోల్పోయారు. హిడ్మా ఛత్తీస్గఢ్లోని సుక్మా జిల్లా పర్వతి గ్రామానికి చెందిన స్థానిక మురియా తెగకు చెందిన వ్యక్తి . 1981వ సంవత్సరంలో జన్మించిన హిడ్మా 10వ తరగతి వరకు మాత్రమే చదువుకున్నాడు. 2000 ప్రాంతంలో మావోయిస్ట్ ఉద్యమంలో చేరి, క్రమంగా అగ్రస్థానానికి ఎదిగాడు. ప్రస్తుతం సీపీఐ (మావోయిస్ట్), పీఎల్జీఏ బెటాలియన్ 1 కమాండర్గా దండకారణ్య ప్రాంతంలో (ఛత్తీస్గఢ్, బీజాపూర్, దంతేవాడ ప్రాంతాలు) పనిచేస్తున్నాడు. 2010లో జరిగిన దంతేవాడ దాడి (76 సీఆర్పీఎఫ్ సిబ్బంది హతం), 2013 జీరామ్ ఘాటి నరమేధం వంటి పలు పెద్ద దాడుల్లో ప్రధాన సూత్రధారి హిడ్మా అని ఆరోపణలు ఉన్నాయి. ఏదాది హిడ్మా సీపీఐ (మావోయిస్ట్) దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సెక్రటరీగా పదోన్నతి పొందినట్లు పోలీసుల వద్ద సమాచారం ఉంది. హిడ్మాను పట్టుకోవడం కోసం పోలీసులు ఎంతగానో ప్రయత్నిస్తున్నారు. అతడి ఆచూకీ తెలిపిన వారికి బహుమతులు కూడా ప్రకటించారు. అడవుల భౌగోళిక పరిజ్ఞానం, గెరిల్లా యుద్ధ వ్యూహాలు, స్థానిక నెట్వర్క్లను ఉపయోగించడంలో హిడ్మా సిద్ధహస్తుడు. దీంతో అతడిని భద్రతా దళాలు చాలా కాలం పట్టుకోలేకపోయాయి. 2004 నుంచి ఇప్పటివరకు అతను 20కి పైగా ప్రధాన దాడుల్లో పాల్గొన్నట్లు భద్రతా సంస్థలు అంచనా వేస్తున్నాయి. వేలాది మంది సిబ్బందితో పెద్ద ఎత్తున చేపట్టిన ఆపరేషన్లు కూడా హిడ్మాను పట్టుకోలేకపోయాయి. ఎట్టకేలకు మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో హిడ్మా, అతడి అనుచరులు షెల్టర్ తీసుకున్నారనే విశ్వసనీయ సమాచారం పోలీసులకు చిక్కింది. భద్రతా బలగాలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో హిడ్మాతో సహా ఆరుగురు మరణించినట్లు పోలీసులు తెలిపారు.

https://epaper.velthuru.com

# భారతీయ సంస్కృతి, సనాతన ధర్మమే మన బలం



- వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది
- ఎవరేమనుకున్నా... హిందూ సనాతన ధర్మ పరిరక్షణ కోసం పోరాడుతూనే ఉంటా
- కుటుంబ వారసత్వ రాజకీయాలతో దేశానికి ముప్పు
- యువకులారా.... రాజకీయాల్లోకి రండి
- రాజకీయ సమీకరణలు మార్చండి
- దేశం ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు పాకిస్తాన్ వంటి దేశాలు కుట్ర చేస్తున్నాయి
- సర్దార్ పటేల్ స్ఫూర్తితో ఐక్యంగా ఉంటూ విచ్ఛిన్న శక్తుల ఆట కట్టిద్దాం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్...
- సిరిసిల్లలో సర్దార్ 150ఏ యూనిటీ మార్చ్ లో పాల్గొన్న కేంద్ర మంత్రి
- వేలాది మంది యువతతో కలిసి బతుకమ్మ ఘాట్ నుండి కొత్త చెరువు వరకు పాదయాత్ర
- దేశ ఐక్యతకు పాటుపడదామంటూ యువతితో కలిసి ప్రతిజ చేసిన బండి సంజయ్

**సిరిసిల్ల వెలుతురు నవంబర్ 18:**

భారతదేశ ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు పాకిస్తాన్ వంటి ఉగ్రవాద దేశాలు కుట్ర చేస్తున్నాయని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సర్దార్ పటేల్ స్ఫూర్తితో నరేంద్రమోదీ ప్రభుత్వ ఆధ్వర్యంలో అందరం ఐక్యంగా ఉంటూ విచ్ఛిన్న శక్తుల ఆట కట్టించి దేశాన్ని ఐక్యంగా ఉంటూ అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. మన సంస్కృతి, సాంప్రదాయం, సనాతన ధర్మమే భారతదేశానికి బలమని, మన మట్టిలోనే ఆ బలం ఉందని అన్నారు. కుటుంబ రాజకీయ వారసత్వ రాజకీయాలతో దేశానికి ప్రమాదమని పేర్కొన్న కేంద్ర మంత్రి యువత రాజకీయాల్లోకి రావాల్సిన వచ్చి రాజకీయ సమీకరణలను మార్చాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా పాదయాత్రలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈరోజు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నెహ్రూ యువ కేంద్రం మేరా భారత్ ఆధ్వర్యంలో "సర్దార్ఏ150 యూనిటీ మార్చ్" పేరిట కార్యక్రమం నిర్వహించారు. నెహ్రూ యువ కేంద్రం మేరా భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా ఇంఛార్జీ కలెక్టర్ గరీమా అగర్వాల్, ఎస్పీ మహేశ్, అదనపు కలెక్టర్ నగేశ్, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి రాంబాబు తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో బండి సంజయ్ ఏమన్నారంటే... మన కుటుంబంలో విబేధాలుంటే....పక్కనున్న వాళ్లు ఆ విబేధాలను తమకు అనుకూలంగా మార్చుకుని లాభం పొందాలనుకుంటారు. అట్లాగే మన దేశం ఐక్యంగా లేకపోతే... పక్కనున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి ఉగ్రవాద దేశాలు మనలోని విబేధాలను వాడుకుని భారత దేశ ఐక్యతను దెబ్బతీసి విధ్వంసం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు. 2047లో భారత్ ను అన్ని విధాలా అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఎందుకంటే సంపదలో, శాంతిభద్రతల్లో, శాస్త్ర విజానంలో, కుటుంబ సంబంధాల్లో, సంస్కృతి సాంప్రదాయాల్లో పాకిస్తాన్, బంగ్లాదేశ్ కంటే అన్ని విషయాల్లో భారత్ అగ్రభాగాన ఉంది. కాబట్టి ఆ దేశాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. మన మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నాయి. ఆ రెండు దేశాలే కాదు... ప్రపంచ దేశాలతో పోలిస్తే కూడా మన సంస్కృతి, సాంప్రదాయాలు, శాస్త్ర విజానం చాలా గొప్పది. ఇది గుర్తించే అమెరికా, బ్రిటన్ సహా అగ్రదేశాలన్నీ మన యువతకు అపార అవకాశాలు కల్పిస్తోంది... సరిగ్గా ఇప్పుడు అమెరికావంటి పాశ్చాత్య దేశాల రూపంలో, పాకిస్తాన్ వంటి ఉగ్రవాద దేశాల రూపంలో మన భారతీయ సనాతన ధర్మానికి, కుటుంబ వ్యవస్థకు పెను ప్రమాదం ఎదురు కాబోతోంది. ఎందుకంటే ... ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో భారతదేశం అన్ని రంగాల్లో దూసుకుపోతోంది. అగ్రదేశాల అధినేతలే మన ప్రధానికి సాష్టాంగ ప్రణామాలు చేసే పరిస్థితికి వచ్చాయి. మన ఎదుగుదలను ఓర్వలేక కొన్ని పాశ్యాత్య దేశాలు మనపై లేనిపోని ఆంక్షలు విధిస్తున్నాయి. ఇగ పక్కనున్న పాకిస్తాన్ ఉగ్రవాదులు నిరంతరం మన దేశాన్ని సర్వనాశనం చేసేందుకు రకరకాల కుట్రలు చేస్తున్నారు. ఇది అర్థం చేసుకోవాలంటే.... ఈ దేశం కోసం, ఈ దేశ ప్రజల కోసం సర్దార్ పటేల్ చేసిన త్యాగాలను, కనబర్చిన ధైర్య, సాహసాలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలిసో తెలియక కొందరు అమాయక యువత పాకిస్తాన్ వంటి ఉగ్రవాద మూకల వలలో పడి వాళ్ల జీవితాలను, వాళ్ల కుటుంబాల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఇంకొందరు కార్పొరేట్ కల్చర్ పేరుతో డ్రగ్స్, పబ్ కల్చర్ కు అలవాటు తమ భవిష్యత్తును సర్వనాశనం చేసుకుంటున్నారు. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే.... భారత్‌లో డ్రగ్స్, మద్యం, గంజాయి వంటి వ్యసనాల వల్ల దాదాపు 5 కోట్ల 70 లక్షల మంది తీవ్రంగా నష్టపోతున్నారు. ఉగ్రవాదం ఉచ్చులో పడి ఏటా వందల మంది బలైపోతున్నారు. మన వ్యసనాలను, మన ఆశలను ఆసరాగా చేసుకుని తొలుత మనల్ని, ఆ తరువాత మన కుటుంబాన్ని, ఆ తరువాత మన దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు విదేశీ శక్తులు పొంచి ఉన్నాయి. ఎందుకంటే గత దశాబ్దంలో ఏ దేశం కూడా సాధించినంత ఆర్థిక ప్రగతి.... మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి నాయకత్వంలో భారతదేశం సాధించింది. ఆర్థిక ప్రగతిలో 4వ స్థానానికి చేరుకున్నాం. స్వావలంబన(స్వయం సమృద్ధి)లో ఊహించనంతంగా ముందుకు పోతున్నాం. విదేశీ ఉత్పత్తులపై ఆధారపడటం మానేసి...స్వదేశీ ఉత్పత్తులను ఎగుమతి చేయడంలో ముందున్నాం. పాకిస్తాన్ వంటి ఉగ్రవాద దేశాలు......మా ఉత్పత్తులను దిగుమతి చేసుకునే పనిలేకుండా... సొంతంగా ఉత్పత్తులను తయారు చేసుకోవడమే కాకుండా ఇతర దేశాలకు సైతం వాటిని ఎగుమతి చేస్తూ ఆర్థిక ప్రగతిలో దూసుకుపోతుండటాన్ని కొన్ని దేశాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. మనపై రకరకాల ట్యాక్స్ లు విధిస్తూ ఇబ్బంది పెట్టాలని చూస్తున్నాయి. వాటిని పట్టించుకోవాల్సిన అవసరమే లేదు. కొంత మంది నన్ను ప్రతిరోజు మీడియాలో, సోషల్ మీడియాలో హేళన చేస్తుంటారు. ఈ బండి సంజయ్ కు ఏ పనిలేదు. పొద్దున లేస్తే హిందూ ధర్మం గురించి మాట్లాడతడు. హిందు, ముస్లిం మధ్య చిచ్చు పెట్టాలని చూస్తడని అంటరు. నేను అవేమీ పట్టించుకోను. మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు, సనాతన ధర్మమే మన బలం. ఈ దేశ మట్టిలోనే ఆ బలం ఉంది. వాటివల్లే మన దేశం సంఘటితంగా ముందుకు పోతోంది. మతం పేరు చెప్పి అవయవాలు చూసి పాకిస్తాన్ ఉగ్రవాదులు హిందువులను హతమార్చితే... అట్లాంటి వాళ్లను ఆపరేషన్ సింధూర్ పేరుతో ఏరిపారేశాం. దానిని కూడా తప్పుపట్టేలా మాట్లాడటం సరికాదు. ఈ దేశానికి యువతే బలం. యువతతోనే దేశ ఐక్యత సాధ్యం. కాబట్టి యువత తప్పనిసరిగా రాజకీయాల్లోకి రావాలి. లేనిపక్షంలో కుటుంబ వారసత్వ రాజకీయాలే కొనసాగుతాయి. యువత రాజకీయాల్లోకి వచ్చి రాజకీయ సమీకరణలను మార్చడం ద్వారానే దేశాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతూ ఐక్యంగా ఉంచగలం. భారతీయ యువత, విద్యార్థులు ఐకమత్యంగా ఉంటూ మన ధర్మాన్ని, సంస్కృతిని కాపాడుకుంటే... 2047 నాటికి "వికసిత్ భారత్" కావాలని కలలు కంటున్న ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆశయాలు 2035 నాటికే నెరవేరే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి... అందుకే మన భారతీయ సనాతన ధర్మాన్ని, మన దేశ ఐక్యతను కాపాడాల్సిన బాధ్యత నేటి యువతపైనే ఉంది. దురదృష్టం ఏమిటంటే ఈనాటి యువత డ్రగ్స్, పబ్, మద్యం, కార్పొరేట్ కల్చర్ వలలో పడి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. హైదరాబాద్ పాతబస్తీలో ఓ స్కూల్ ను టార్గెట్ చేసుకుని మైనర్ అమ్మాయిలను డ్రగ్స్ కు అలవాటు చేసి వారి జీవితాలనే నాశనం చేస్తున్నారు. తెలిసో తెలియక యువత వారి వలలో పడుతున్నారు. ఈ పరిస్థితి మారాలంటే యువత రాజకీయాల్లోకి రావాలి. డ్రగ్స్ పై మనమంతా యుద్ధం ప్రకటిద్దాం. డ్రగ్స్ ను ఉక్కుపాదంతో అణిచివేసేందుకు మోదీ ప్రభుత్వం కంకణ బద్దులై ఉంది. మీరు చేయి అందిస్తే.... ఆ ఉద్యమంలో మీరు భాగస్వాములైతే... డ్రగ్స్ రహిత భారత దేశం (డ్రగ్స్ ముక్త్ భారత్) ఎంతో దూరంలో లేదు... నేటి యువతకు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ ఆదర్శం. ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలి. పటేల్ స్వార్థంగా ఆలోచించి ఉంటే 560 సంస్థానాలు భారత్ లో విలీనమయ్యే అవకాశమే ఉండేది కాదు. పటేల్ లేకుంటే తెలంగాణ పాకిస్తాన్ లో భాగమయ్యేది. లేదా శ్రీలంక మాదిరిగా స్వతంత్ర్య దేశమయ్యేది. మీరే చూశారు... శ్రీలంక, పాకిస్తాన్ వంటి దేశాలు ఏ విధంగా బిచ్చమెత్తుకుంటున్నాయో, ఏ విధంగా ఉగ్రవాదానికి, అరాచకాలకు బలైపోతున్నాయో. ఈరోజు మనం ఇంత ప్రశాంతంగా, ఆర్థికంగా, సామాజికంగా అగ్రభాగాన దూసుకెళుతున్నామంటే అది సర్దార్ పటేల్ చొరవే. భారత దేశ ఐక్యత కోసం తన జీవిత సర్వస్వాన్ని ధారపోసిన మహనీయుడు సర్దార్ వల్లభాయిపటేల్. దేశంలోని 560 సంస్థానాలను ఒకే జెండా కిందకు తీసుకొచ్చి భారతదేశాన్ని ఏకం చేసిన ధైర్యశాలి. తెలంగాణకు స్వాతంత్ర్యం రాకుండా స్వతంత్ర్య రాజ్యంగా ఉంటే భారతమాత కడుపులో కేన్సర్ ఉన్నట్లేనని ప్రకటించి 'ఆపరేషన్ పోలో' (పోలీస్ యాక్షన్) పేరుతో నిజాం కుట్రలను భగ్నం చేసి తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ పటేల్ మనందరికీ ఆరాధ్యుడు. దేశంలో ఆధునిక సివిల్ సర్వీసెస్ (ఐఏఎస్, ఐపీఎస్) వ్యవస్థను స్థాపించడంలో పటేల్ కీలక పాత్ర పోషించారు. దేశం కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, విమర్శలు వచ్చినా వెనకడుగు వేయకుండా కఠిన నిర్ణయం తీసుకునే గుండె ధైర్యం పటేల్ సొంతం. దేశం ఫస్ట్.... ఆ తరువాతే వ్యక్తిగతం అనేది ఆయన తత్వం. నేటి యువతకు పటేల్ స్ఫూర్తిదాయకం. ఆయనలోని ఆలోచనలు, ఆశయాలను, క్రమశిక్షణ, దేశభక్తిని ఈనాటి యువత అలవర్చుకోవాల్సిన అవసరం ఉంది. అలాంటి మహనీయుడిని 150 జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ స్మరించుకునేలా, ఆయన సిద్ధాంతాలను కొనసాగించాలనే మహత్తర ఆశయంతో ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ గారి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అక్టోబర్ 31 నుండి నవంబర్ 25 వరకు "సర్దార్ఏ150 ఐక్యతా మార్చ్" పేరిట అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ప్రతి జిల్లాలో విద్యార్థులను, యువతతో కలిసి ఎంపీలు, కేంద్ర మంత్రులు పాదయాత్రలు చేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లాలో "సర్దార్ఏ150 ఐక్యతా మార్చ్" పేరిట జరిగే పాదయాత్రలో పాల్గొనడం సంతోషంగా ఉంది. సర్దార్ పటేల్ ఈ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించి యువతలో ఐక్యతా స్ఫూర్తిని నింపాలని మీడియాను, సోషల్ మీడియా వారియర్స్ ను కోరుతున్నా.

# మావోయిస్టులారా... అర్బన్ నక్సల్స్ మాటలు నమ్మి ప్రాణాలు కోల్పోవద్దు

- అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో జల్సా చేస్తున్నారు...
- ఏ పార్టీ అధికారంలో ఉన్నా పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారు
- వాళ్ల మాటలు నమ్మి అమాయక పేదలు తుపాకీ పట్టి అడవుల్లో తిండి తిప్పలు లేక తిరుగుతున్నారు
- మావోయిస్టుల చావుకు అర్బన్ నక్సల్స్ కారకులు
- నక్సల్స్ కు సపోర్ట్ చేసిన అర్బన్ నక్సల్స్ ద్రోహులు
- తక్షణమే తుపాకీ వీడి జన జీవన స్రవంతిలో కలవండి
- మీకుమరో 4 నెలలు మాత్రమే గడువు
- వచ్చేమార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతాం
- వేములవాడలో కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
- వేములవాడ ఏరియా ఆసుపత్రికి రూ.1.5 కోట్ల విలువైన వైద్య పరికరాల అందజేత





**వేములవాడ వెలుతురు నవంబర్ 18:**

అర్బన్ నక్సల్స్ మాయలో పడి మావోయిస్టులు మోసపోయి ప్రాణాలు కోల్పోవద్దని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. "అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో కుటుంబ సభ్యులతో కలిసి జల్సా చేస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా పైరవీలు చేసుకుంటూ ఆస్తులు కూడగట్టుకుని కార్లలో తిరుగుతున్నారు. వాళ్ల మాటలు నమ్మిన అమాయకులు తుపాకీ పట్టుకుని అడవుల్లో తిరుగుతూ తిండీ తిప్పలేక ప్రాణాలు కోల్పోతున్నారు. అర్బన్ నక్సల్స్ చెప్పేదొకటి. చేసేదొకటి. వారి మాటలు నమ్మి మోసపోవద్దు. మంచి ఆలోచనలతో సమాజంలోకి రండి. ప్రజలకు సేవ చేయండి."అని పిలుపునిచ్చారు. మావోయిస్టులు జన జీవన స్రవంతిలో కలవడానికి మరో 4 నెలల సమయం మాత్రమే ఉందని, 2026 మార్చినాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని పునరుద్ఘాటించారు. మంగళవారం రోజున సిరిసిల్ల జిల్లా వేములవాడ ఏరియా ఆసుపత్రికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ నేషనల్ మినరల్ డెవలెప్ మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ) సహకారంతో సీఎస్సార్ నిధులతో కొనుగోలు చేసిన రూ.1.5 కోట్ల విలువైన వైద్య పరికరాలను ఆసుపత్రికి అందజేశారు. జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ తోపాటు వైద్యశాఖ అధికారులతో కలిసి ఆ పరికరాలను కేంద్ర మంత్రి బండి సంజయ్ పరిశీలించారు. ఆసుపత్రి అంతా కలియ తిరిగి రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్, అధికారులతో కొద్దిసేపు సమావేశమై ఆసుపత్రి అభివృద్ధి, పేదలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంలూ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని బండి సంజయ్ భరోసా ఇచ్చారు.



అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే... కేంద్ర ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ పేరుతో దేశంలోని అన్ని ఆసుపత్రులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోంది. ఆ నిధులతోనే ఆసుపత్రులు నడుస్తున్నాయి. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం ఖరీదైన నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు యత్నిస్తోంది. చాలా ఆసుపత్రుల్లో సూదులు, మందులు, కాటన్ కూడా లేని పరిస్థితి ఉంటే.... నా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఆసుపత్రుల్లో పేదలకు పూర్తిగా వైద్య సేవలందించేందుకు యత్నిస్తున్నా. అందులో భాగంగా అల్ట్రాసౌండ్, ఈసీజీ మిషన్ వంటి ముఖ్యమైన 16 వైద్య పరికరాలను అందించాను. వేములవాడ ఆసుపత్రిలో మొత్తం రూ.1.5 కోట్ల వ్యయంతో ఈ పరికరాలను కొనుగోలు చేశాం. దీంతోపాటు హుజూరాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట ఆసుపత్రులకు కూడా ఇదే స్థాయిలో వైద్య పరికరాలు అందిస్తున్నాం. అందుకోసం నేషనల్ మినరల్ డెవలెప్ మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ) సహకారంతో రూ.5 కోట్ల సీఎస్సార్ నిధులను సేకరించి ఈ వైద్య పరికరాలను కొనుగోలు చేసి ఆయా ఆసుపత్రులకు అందించాం. భవిష్యత్తులో ఈ ఆసుపత్రులకు అన్ని రకాల సహాయం అందిస్తా. యువ డాక్టర్లకు నా సూచన ఒక్కటే. డాక్టర్ల రిక్రూట్ మెంట్ కోసం కలెక్టర్ 89 వైద్య పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇచ్చారు. యువ డాక్టర్లంతా దరఖాస్తు చేసుకుని ఉద్యోగాలు పొందాలని కోరుతున్నా. కరీంనగర్ నుండి వేములవాడ ఎంతో దూరం కూడా లేదు. ఉద్యోగాల్లో చేరి ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు సేవ చేయాలని కోరుతున్నా. మీ చదువుకు సార్థకత, మీ తల్లిదండ్రుల రుణం తీరాలంటే పేదలకు సేవ చేయాలని కోరుతున్నా. కరీంనగర్ సహా ప్రభుత్వ ఆసుపత్రుల్లోని పేదలను ఆదుకుంటాం.



మావోయిస్టు నేత హిడ్మా ఎన్ కౌంటర్ పై స్పందిస్తూ....

తుపాకీ ద్వారా రాజ్యాధికారం సాధ్యం కాదు. తుపాకీ పట్టుకుని అమాయకులైన దళిత, గిరిజనులను చంపారు. పోలీసులను చంపారు. మా ప్రతాప రామక్రిష్ణను కూడా కాల్చి చంపేందుకు యత్నించారు. చావుదాకా వెళ్లొచ్చారు. జాతీయ జెండా ఎగరేయొద్దని నక్సలైట్లు బీజేపీ నేతలను ఎంతోమందిని కాల్చి చంపారు. జాతీయ జెండా ఎగరేసేటోడు భారతీయుడా? నల్లజెండా ఎగరేసేటోడు భారతీయుడా? నక్సలైట్లది ఏ సిద్ధాంతం? తుపాకీ ద్వారా మీరు సాధించిందేమిటి? మీరు సాధించిందల్లా అమాయకులను పొట్టన పెట్టుకున్నారు. మీరూ బలైపోయారు? మేం బ్యాలెట్ ను నమ్ముకుని ముచ్చటగా మూడోసారి దేశ ప్రజల ఆశీర్వాదంతో మోదీ ఆధ్వర్యంలో బీజేపీ అధికారంలోకి రాగలిగాం. మీరు తుపాకీ పట్టుకుని పోలీసులను, దళిత, గిరిజనులను చంపడం, మీరూ చనిపోవడం మినహా మీరు సాధించిందేమిటి? ఈ రోజు దేశంలో ఉన్నది ఆషామాషీ ప్రభుత్వం కాదు. మోదీ ప్రభుత్వం. దేశ సరిహద్దులో జవాను వద్ద, పోలీసుల వద్ద మాత్రమే తుపాకీ ఉండాలి. మావోయిస్టులను తుపాకులను వదిలి జన జీవన స్రవంతిలో కలవాలి. మావోయిజాన్ని అంతం చేయడమే మా లక్ష్యం. మావోయిస్టులు లొంగిపోవాలని అమిత్ షా అవకాశమిచ్చినా వినకుండా ప్రాణాలు కోల్పోతున్నారు. తుపాకీతో అసలు మీరు సాధించేదేమిటి? తుపాకీ పట్టుకుంటే కక్షమించే ప్రసక్తే లేదు. కలం పట్టి చదువుకునే అమ్మాయిలకు మాయమాటలు చెప్పి తుపాకులు పట్టి అడవుల్లోకి పంపితే... తిండి తిప్పలు లేక తిరుగుతున్నారు. చనిపోతున్నారు. ఎవరైనా లొంగిపోతే వాళ్లపై లేనిపోని దుష్ప్రచారం చేస్తున్నారు. మావోయిస్టులారా.... 4 నెలలు మాత్రమే మీకు సమయం ఉంది. 2026 మార్చిలోపు మావోయిస్టులను అంతం చేయడమే మా లక్ష్యం. అమిత్ షా మాట ఇస్తే నిలబెట్టుకునే నాయకుడు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా, ఆయన భార్య సాధించిందేమిటి? అర్బన్ నక్సల్స్ మాయలో పడి మీ ప్రాణాలు తీసుకోవద్దు. అర్బన్ నక్సల్స్ ఏసీల్లో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా పైరవీలు చేస్తూ ఆస్తులు సంపాదించుకుంటూ కార్లలో తిరుగుతున్నారు. మీరు మాత్రం అడవుల్లో తిండి తిప్పలు లేకుండా తుపాకీ పట్టుకుని తిరుగుతూ ప్రాణాలు కోల్పోతున్నారు. అర్బన్ నక్సల్స్ చెప్పేదొకటి. చేసేదొకటి. వారి మాటలు నమ్మి మోసపోవద్దు. మంచి ఆలోచనలతో సమాజంలోకి రండి. ప్రజలకు సేవ చేయండి. తుపాకీ పట్టుకుని చర్చలు జరుపుతామంటే ఒప్పుకునే ప్రసక్తే లేదు. తుపాకీ వీడాల్సిందే. జన జీవన స్రవంతిలో కలవాల్సిందే. తుపాకీ వీడి జనంలోకి వచ్చే వారికి కేంద్రం పూర్తిగా సహకరిస్తోంది. బుల్లెట్ ను నమ్ముకుంటే ప్రాణాలు తీసుకోవడం మినహా మీరు సాధించేదేమీ లేదు. బ్యాలెట్ ను నమ్ముకుంటే అధికారంలోకి రాగలమనే విషయాన్ని గుర్తుంచుకోండి.





# మహాత్మానగర్లో (ఎల్ ఎం డి) కొలువుదీరనున్న శ్రీ అయ్యప్ప స్వామి పుణ్యక్షేత్ర ప్రతిష్ట మహోత్సవ వేడుకల ముహూర్తానికి వేళాయే...

## ఈనెల 21 నుండి 23 వరకు శ్రీ శ్రీ హరి హర పుత్ర ధర్మ శాస్త్రా (అయ్యప్ప) స్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ, శిఖరధ్వజ ప్రతిష్ఠా మహాకుంభాభిషేక మహోత్సవాలు

## శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి కరకమలములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, మహా కుంభాభిషేక కార్యక్రమాలు....










**తిమ్మాపూర్ వెలుతురు నవంబర్ 18:** సమస్త జీవకోటిలో మానవజన్మ శ్రేష్టమైనది. తన జన్మను సార్ధకత చేసుకోవాలంటే, ముక్తిని సాధించాలనే ఉద్దేశంతో తీసుకునే దీక్ష "అయ్యప్ప స్వామి" దీక్ష. కలియుగంలో ఉత్తమమైన దీక్షగా భావించి కఠిన నియమాలను అనుసరిస్తూ బ్రహ్మచర్యాన్ని పాటిస్తూ నియమనిష్ఠలతో దీక్షను కొనసాగిస్తూ స్వామిని దర్శించే గొప్ప దీక్ష , గురు స్వామి మాటపై గురి కలిగి ఉండే దీక్ష , గురువుపై భక్తిని కలిగి ఉండే దీక్ష , బ్రహ్మ, విష్ణు, శివుల ప్రతిరూపముగా భావించి గురువు పైన విశ్వాసం కలిగి ఉండే దీక్ష "అయ్యప్ప స్వామి దీక్ష" , కులము, మతము, జాతి అనే భేదం లేకుండా తీసుకునే ఏకైక దీక్ష "అయ్యప్ప దీక్ష" ఇట్టి దీక్ష స్వీకరణ భాగ్యాన్ని సమస్త హిందువులకు, అయ్యప్ప దీక్షపరులకు కలిగించడానికి కరీంనగర్ జిల్లాలో కొలువుదీరిన వివిధ అయ్యప్ప స్వామి దేవాలయాలతో పాటు నేడు మహాత్మా నగర్ లో ఎన్నో ప్రత్యేకతలతో , వివిధ దేవత మూర్తుల దివ్యదర్శనాలతో కొలువుదీరనున్న శ్రీ అయ్యప్ప దేవాలయము సమస్త భక్త జనులకు, అయ్యప్ప దీక్షపరుల పాలిట ఓ దివ్య క్షేత్రం కానుంది తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్( ఎల్ ఎం డి) గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ పుణ్యక్షేత్ర ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలకు వేళయింది. ఈనెల 21 నుండి 23 వరకు శ్రీ శ్రీ హరి హర పుత్ర ధర్మ శాస్త్రా (అయ్యప్ప) స్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ, శిఖరధ్వజ ప్రతిష్ఠా, ప్రాణ ప్రతిష్ట మహాకుంభాభిషేకమహోత్సవాలను శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి కరకమలములతో అంగరంగ వైభవంగా నిర్వహించడానికి దేవాలయ కమిటీ శరవేగంగా తగిన ఏర్పాట్లు చేస్తుంది. శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్ఠా మహాకుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా 21 వ తేదీ శుక్రవారం రోజున ఉదయం 8:30 గంటల నుండి మంగళ వాయిద్యము, చతుర్వేదముల స్వస్తి, పుణ్యాహవాచనము, ఆచార్యది రుత్విక్ వర్ణములు, యజ్ఞశాల ప్రవేశము, యజ్ఞశాల సంస్కారము, నవగ్రహ, మాతృక, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, బ్రహ్మాది మండల దేవతా స్థాపనములు, హోమ కుండ సంస్కారము, అగ్ని ప్రతిష్ట ప్రధాన దేవతా హోమములు, సాయంత్రం 4:30 గంటల నుండి గణపతి, నవగ్రహ, ప్రధాన దేవత మూర్తుల, మూల మంత్ర వాహనములు, పంచగ వ్యాధి వాసపూర్వక జలాధివాసము, హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగములు 22వ తేదీ శనివారం రోజున ఉదయం 8:30 నుండి స్వస్తివాచనము, స్థాపితా దేవతా పూజలు, నవగ్రహ, మాతృక, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, బ్రహ్మాది మండల దేవత మంత్ర హవనములు, క్షీరాదివాసము, మూల మంత్ర హవనములు సాయంత్రం 4.30గంటల నుండి పంచసూక్త హవనములు , రుద్రహవనము, ప్రధాన దేవత మంత్ర హవనములు, మహాస్నపన ము, ధ్యానాది వాస, శయ్యదివాస, పుష్పాదివాస, ఫలాదివాసములు, షోడశ కళ్యాన్యాసములు, హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగములు, 23వ తేదీ ఆదివారం రోజున ఉదయం ఎనిమిదిన్నర గంటల నుండి స్వస్తి వాచనము, పాపితా దేవతా పూజలు, ప్రసాద వ్యాసము, బ్రహ్మ శిల సంస్కారము, రత్న న్యాస, దాతు న్యాస, బీజ న్యాసములు, మకర లగ్న శుభాంశమునందు సమయం ఉదయం 10.20 నిమిషాలకు శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి సువర్ణ కరకమలములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసములు , శాంతి పౌష్టిక, యంత్ర వాహనములు, జయాది హోమము, బలి ప్రధానము, పూర్ణాహుతి, మహా కుంభాభిషేకం, అలంకరణ, హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగముతో పాటు సాయంత్రం 6 గంటలకు మహా పడిపూజ అనంతరం అల్పాహార కార్యక్రమం, ప్రతిరోజూ అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. గురు స్వామి కావేటి పరమేశ్వర స్వామి మార్గనిర్దేశంలో, పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల్లో సమస్త హిందూ బంధువులు, అయ్యప్ప భక్తులు సకుటుంబ సమేతంగా హాజరై శ్రీ అయ్యప్ప స్వామివారి దివ్యకృప, ఆశీస్సులు పొంది, ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలను విజయవంతం చేయాల్సిందిగా దేవాలయ కమిటీ నిర్వాహకులు కోరారు.

# 21న జాతీయ రహదారుల దిగ్బంధం

తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడంలేదని కేటీఆర్‌కు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి రైతన్నలకు ఇచ్చిన హామీలన్నింటిని పక్కన పెట్టిందని, కనీసం పండిన పంటలను అమ్ముకోవడంలో కూడా సహకారం అందించడం లేదని తెలిపారు. రైతన్నల సమస్యల పరిష్కారానికి పోరాటాలు మాత్రమే మార్గం. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకువచ్చేందుకు అన్ని రకాల పోరాటాలను చేసేందుకు మా పార్టీ సంసిద్ధంగా ఉన్నది. పార్టీ రైతన్నలకు అండగా ఉంటుంది. మొన్న ఆత్మహత్య చేసుకున్న హడావు దీపక్ కుటుంబానికి పార్టీ తరపున కొంత ఆర్థిక సహాయం చేస్తాం. వెంటనే ప్రభుత్వం పంటల కొనుగోలు కోసం ఫింగర్పిం÷−రట్ల నిబంధన, కేవలం 12 శాతం తేమ ఉండాలన్న నిబంధన, ఎకరానికి ఏడు క్వింటాల మాత్రమే కొంటామన్న నిబంధన ఇవన్నీటిని వెంటనే ఎత్తివేయాలి. కిసాన్ కపాస్ యాప్ సంబంధం లేకుండా పంట కొనుగోలు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతులతో మాట్లాడిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదు అని అంటే ఎందుకు ఈ రోజు అదిలాబాద్ మార్కెట్ యార్డ్‌ని బంద్ పెట్టారు. మార్కెట్ యార్డులో రైతన్నలను కలుస్తామంటే ప్రభుత్వం ఎందుకు అడ్డంకులు కల్పించింది. చరిత్రలో ఎప్పుడు లేనంత దారుణంగా పత్తి కొనుగోలు సోయా రైతుల పరిస్థితి మారింది. కిసాన్ కపాస్ మొబైల్ అప్లికేషన్ అని తీసుకువచ్చి దాని ద్వారానే పంటలు కొంటాం అంటున్నారు. మరి కనీసం ఫోన్లు లేని రైతన్నల పరిస్థితి ఏమిటి? ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ నెట్‌వర్క్ కనెక్టివిటీ అన్నిచోట్ల ఉండదు. మరి ఇలాంటి సందర్భంలో రైతన్నల పరిస్థితి ఏమిటో చెప్పాలి అని కేటీఆర్ అడిగారు. రాష్ట్రంలో భారీగా అకాల వర్షాలు పడినందు వలన పత్తి తేమశాతం ఎక్కువగా ఉన్నది. చలి కూడా గతంలో కంటే ఎక్కువగా ఉన్నది అందుకే పత్తిలో తేమశాతం ఉన్నది. గతంలో మా ప్రభుత్వం ఉన్నప్పుడు కేంద్రం పైన ఒత్తిడి తీసుకొచ్చి 20 నుంచి 22 శాతం తేమ ఉన్న పంటను కూడా కొనిపించాము. కానీ ఇప్పుడు కేవలం 12 శాతం తేమ ఉంటే కూడా కొనుగోలు చేయము అని చేతులు ఎత్తేసింది. రైతులు పంటలు అమ్ముకోలేక ఆత్మహత్యలు చేసుకుంటే కూడా పట్టించుకునే వారు లేరు కనీసం అడిగే వారు కూడా లేరు. కనీసం ఇప్పటిదాకా లక్ష క్వింటాళ్ల పంట కూడా కొనలేదు. ప్రైవేట్ వాళ్లతో ప్రభుత్వం కుమ్మక్కై రైతుల పంటను దోచుకుంటున్నది అని అనిపిస్తున్నది. లేకుంటే రైతన్నలకు ఎన్ని సమస్యలు వచ్చిన స్పందించకుండా ఉండదు అని కేటీఆర్ పేర్కొన్నారు. కనీస మద్దతు ధర రూ. 8,100 రైతుకు దక్కాల్సింది కానీ ఐదారు వేలు కూడా దక్కడం లేదు. సోయాబీన్ అమ్మకానికి సంబంధించి ఫింగర్ ప్రింట్ కావాలని చెప్పి ఒక నిబంధన పెట్టి అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారు. సొంత తల్లిదండ్రుల పేరు మీద ఉన్న పంటలు బిడ్డలు అమ్మాలంటే కూడా కొనుగోలు చేయడం లేదు. పత్తి పంట ఎకరానికి కేవలం 7 క్వింటాళు మాత్రమే కొంటామనే ఒక అర్థరహితమైన నిబంధన పెట్టారు. ఆదిలాబాద్‌లో ఉన్న భూసార పరిస్థితుల వలన పది పదిహేను క్వింటాళ్ల వరకు ఎకరానికి పండుతుంది మరి మిగిలిన పంటను ఎక్కడ అమ్ముకోవాలి. ఈరోజు మేము రైతన్నలను కలవడానికి వెళు న్నామని తెలుసుకున్న ప్రభుత్వం నాటకాలు మొదలుపెట్టారు అని కేటీఆర్ మండిపడ్డారు. కేంద్రంతో వీడియో కాన్ఫరెన్స్ అంటూ నాటకాలు మొదలుపెట్టారు. కానీ నిన్న జరిగిన క్యాబినెట్లో 50 శాతానికి పైగా తెలంగాణ జిల్లాలో పండుతున్న పత్తి పంట పైన కనీసం మాట్లాడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు సరఫరా నుంచి మొదలుకొని యూరియా సప్లై దాకా చివరికి పంట అమ్మకానికి సంబంధించి కూడా తీవ్రమైన సమస్యలు ఉన్నాయి. రాష్ట్రంలో రైతన్నల పంటలు కొనుగోలు చేసే పరిస్థితులు కూడా లేవు. దేశంలోనే అత్యుత్తమ పంటను పండించే రాష్ట్రం తెలంగాణ కానీ ఇక్కడి తెలంగాణ ప్రభుత్వం మాత్రం పట్టి రైతన్నలను పట్టించుకోవడం లేదు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. దేశంలో అద్భుతమైన నాణ్యత కలిగిన పత్తి పంట పండుతుంటే కేంద్రంలోని బిజెపి మాత్రం విదేశాల నుంచి పత్తిని దిగుమతి చేయించుకుంటుంది. పైగా ఇప్పటిదాకా ఉన్న దిగుమతి సుంకాలన్నింటిని ఎత్తివేసింది. కేవలం ఇతర దేశాల్లోని సరఫరాదారులతో చేసుకున్న ఒప్పందాల కోసమే తేమ శాతం, మొబైల్ అప్లికేషన్ ,ఎకరాకు 7 క్వింటాళ్ల వంటి అర్థరహితమైన నిబంధనలు పెట్టి విదేశీ సరఫరాదారులతో చేతులు కలిపేందుకే దేశంలోని రైతన్నల నుంచి బిజెపి దేశంలోని రైతన్నల నుంచి పత్తి పంట కొనుగోలు చేయడం లేదు. కేంద్రం ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురాకుండా కేవలం ఎన్నికలు, రాజకీయాలపైన మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించడం వలన ఇన్ని సమస్యలు వచ్చాయి. ఇప్పటిదాకా పత్తి కొనుగోలు చేయాలని కనీసం కేంద్రం పైన రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురాలేదు అని కేటీఆర్ నిలదీశారు. అధిక వర్షాల వలన నష్టపోయిన రైతన్నలందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారం చెల్లించాలి. నష్టపోయిన ప్రతి రైతన్నకు ఎకరానికి 20000 చొప్పున కనీస నష్టపరిహారం చెల్లించాలని పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. స్థానిక బిజెపి, కాంగ్రెస్ నేతలు తమ ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకువచ్చి రైతన్నలకు న్యాయం చేయాలి. వెంటనే ఇక్కడి కేంద్ర మంత్రులు, తెలంగాణ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చేలా స్థానిక రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకుపోవాలి. లేకుంటే వారి పైన రైతన్నల పోరాటం తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు.

# రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు త్వరగా నిర్వహించేలా చూడండి..

## కేంద్రమంత్రి కట్టర్ కు మాజీ మేయర్ సునీల్ రావు వినతి...



**కరీంనగర్ వెలుతురు నవంబర్ 18:** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు త్వరగా నిర్వహించేలా చూడాలని బీజేపీ నాయకులు కరీంనగర్ నగరపాలక సంస్థ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను కోరారు. మంగళవారం రోజు హైదరాబాద్ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆద్వర్యంలో కాశాయబృంధం మర్యాద పూర్వకంగా కలసి... శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా కరీంనగర్ బీజేపీ నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను కలిసి పలు అంశాలతో కూడిన వినతి పత్రం అందజేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచనల మేరకు....కరీంనగర్ నగరపాలక సంస్థ సమస్యలతో పాటు కుంటుపడ్డ నగర అభివృద్ధి, 15 ఫైనాన్స్ నిధులు, డంపుయార్డు ప్రక్షాలనకు నిధుల విడుదల, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ తదితర అంశాల పై మనోహర్ లాల్ ఖట్టర్ కు వివరించి... వీటి పరిష్కారం కొసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.... కరీంనగర్ నగరపాలక సంస్థలో పలు రకాల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు... వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీస్కోవాలని మనోహర్ లాల్ ఖట్టర్ ను కోరినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో మున్సిపాలిటీ ఎన్నికలు త్వరగా నిర్వహించేలా చూడాలని కోరినట్లు తెలిపారు. అంతే కాకుండా కరీంనగర్ నగరపాలక సంస్థ లో పాలకవర్గం లేకపోవడంతో 15 ఫైనాన్స్ నిధులు విడుదల కాక నిరంతరంగా జరగాల్సిన నగర అభివృద్ధి కుంటుపడిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి నగరపాలక సంస్థ అభివృద్ధి కి ఎలాంటి నిధులు రాక అభివృద్ధి కార్యక్రమాలు జరగక నగర ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని వివరించినట్లు తెలిపారు. నగరంలో డంపుయార్డు సమస్య కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇచ్చిన హామీ మేరకు డంపుయార్డు ప్రక్షాలనకు తగిన నిధులను విడుదల చేసి... స్థానిక ప్రజల సమస్యలను తీర్చాలని కోరినట్లు తెలిపారు. అంతే కాకుండా కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించేలా చొరవ తీస్కోవాలని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అద్యక్షులు రాంచందర్ రావు తో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి సదస్సును విజయవంతం చేయండి

## జక్కే వీరస్వామిగౌడ్ బీసీ జెఎసి రాష్ట్ర కన్వీనర్



**జమ్మికుంట వెలుతురు నవంబర్ 18:** జమ్మికుంటలోని ఇందిరా నగర్ దినేష్ కన్వెన్షన్ హాల్ లో 19వ తేది ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు హుజురాబాద్ నియోజకవర్గంలోని బీసీలు పార్టీలకు అతీతంగా తరలి రావాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జక్కే వీరస్వామిగౌడ్ పిలుపునిచ్చారు. ఈ రోజు జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతు మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.తిరుపతయ్య గారి అధ్యక్షతన జరిగే ఈ సదస్సు కు రిటైర్డ్ ఐఏఎస్ టి.చిరంజీవులు కాకతీయ యూనివర్సిటీ ప్రొపెసర్ మురళి మనోహర్ ఎస్ జీవన్ కుమార్ గారు హాజరై బీసీ రిజర్వేషన్ల పై దశ నిర్దేశం చేయనున్నారని హుజురాబాద్ నియోజక వర్గంలోని బీసీ కుల సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు ఉద్యోగస్తులు నిరుద్యోగులు విద్యార్థినివిద్యార్థులు మహిళలు బీసీ సమాజం పెద్ద సంఖ్యలో హాజరై సదస్సు విజయవంతం చేయాలని వీరస్వామిగౌడ్ తెలిపారు.తరతరాలుగా 78 ఏళ్లుగా బీసీ లను విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో అగ్రవర్ణ పార్టీలు మోసం చేస్తూనే ఉన్నాయని ఈ మోసాలను గ్రామీణ ప్రాంతాల్లోని బీసీలకు తెలియాలనే ఉద్దేశంతోనే నియోజకవర్గ సదస్సు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.బీసీ రిజర్వేషన్లు కోరుకునే వారందరు కూడా ఈ సదస్సుకు స్వచ్ఛందంగా కదలి వచ్చి వారి మద్దతు తెలియ జేయాలని ఇంకా ఎన్ని రోజులు అగ్రవర్ణ పార్టీల జెండాలు మోస్తారని ఇకనైనా సోయి తెచ్చుకొని మన ఓట్లు మనం వేసుకున్న రోజు రాజ్యాధికారం హస్తగతం అవుతుందని మనం ఒకరిని రిజర్వేషన్ అడుక్కునే దిశ నుండి వారికి ఇచ్చే దిశగా సోయి తెచ్చుకొని అడుగులు వేయాలని పార్టీలకు అతీతంగా బీసీలు ఒక్కటై రిజర్వేషన్లను అడ్డుకుంటున్న పార్టీల భరతం పట్టాలని వీరస్వామిగౌడ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ కు కట్టుబడి అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధాని నరేంద్రమోడీ ని ఒప్పించి పార్లమెంటులో చట్టం చేసి 9వ షెడ్యూల్ లో చేర్పించిన తరువాతే స్థానిక ఎలక్షన్లు నిర్వహించాలని లేకుంటే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పక తప్పదని కాంగ్రెస్ బీజేపీ బిఆర్ఎస్ పార్టీల డ్రామాలు బీసీలు సమాజం గమనిస్తుందని రిజర్వేషన్లకు అడ్డు తగులుతున్న పార్టీలను బొంద పెట్టె రోజులు దగ్గరలోనే ఉన్నాయని పరోక్షంగా రాజకీయ పార్టీలను హెచ్చరించారు.

# ఎఐని గుడ్డిగా నమ్మి మోసపోవద్దు

- ప్రత్యామ్నాయాలను కూడా అన్వేషించాలి
- గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్



**లండన్,నవంబర్18( వెలుతురు):** ఎఐని గుడ్డిగా నమ్మి మోసోవద్దని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ గురించి గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ హెచ్చరిక చేశారు. ఏఐ ఇచ్చే సమాధానాలను గుడ్డిగా నమ్మొద్దంటూ యూజర్లకు సూచించారు. అలాగే, ఏఐ కంపెనీలకూ కీలక సూచన చేశారు. ఏఐ పెట్టుబడుల బూమ్ ఏ దశలోనైనా పగిలిపోవచ్చని, అందుకు కంపెనీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆ ప్రభావానికి ఎవరూ అతీతులు కాదని పేర్కొన్నారు. వచ్చే రెండేళ్లలో మౌలిక సదుపాయాలు, పరిశోధనలపై 5 బిలియన్ పౌండ్లను ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. బీబీసీకిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ప్రస్తుత ఏఐ మోడళ్లలో తప్పులు చేసే అవకాశం ఉందని, అందువల్ల ఇతర టూల్స్‌తోనూ సమాచారాన్ని ధ్రువీకరించు కోవడం అవసరమని సుందర్ పిచాయ్ అభిప్రాయపడ్డారు. ఏఐపైనే ఆధారపడకుండా, విభిన్న మాధ్యమాలతో కూడిన సమాచార వ్యవస్థ ఉండటం ముఖ్యం అని పేర్కొన్నారు. 'ఆ కారణంగానే ప్రజలు గూగుల్ సెర్చ్‌ను కూడా ఉపయోగిస్తున్నారు. కచ్చితమైన సమాచారాన్ని అందించేందుకు మేం చాలా కృషి చేస్తాం' అని ఆయన చెప్పారు. సృజనాత్మక రచన వంటి విషయాల్లో ఏఐ ఉపయోగకరమే అయినా.. ఏఐ చెప్పిందంతా నమ్మడం సరికాదని పిచాయ్ చెప్పారు. ఈ రంగంలో అత్యాధునిక ఏఐ సాంకేతికతలో కూడా కొన్ని పొరపాట్లు తప్పవని ఆయన తెలిపారు. ఇటీవల గూగుల్ తన జెమినీ చాట్‌బాట్ ఆధారిత ఏఐ మోడ్‌ను సెర్చ్‌లో ప్రవేశపెట్టింది. వినియోగదారులకు నిపుణులతో మాట్లాడుతున్న అనుభవం ఇవ్వడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. ప్రస్తుత ఏఐ పెట్టుబడుల వృద్ధి రోజురోజుకీ పెరిగిపోతున్నప్పటికీ, దానిలో అహేతుకత కూడా కనిపిస్తోందన్నారు. చిప్‌ల నుంచి యూట్యూబ్ డేటా వరకు, మోడళ్ల నుంచి ఫ్రాంటియర్ సైన్స్ వరకు అన్ని సాంకేతిక సెగ్మెంట్‌లను స్వయంగా కలిగి ఉండటం వల్లే ఏఐ మార్కెట్‌లో ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టుకునే స్థాయిలో గూగుల్ ఉందని పిచాయ్ అన్నారు. అలాగే యూకేలో తమ పెట్టుబడులు విస్తరిస్తున్నట్లు వెల్లడించారు.

## రాజశేఖర్ సరసన మరోమారు రమ్యకృష్ణ

యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ ఈమధ్య జోరు పెంచిన విషయం తెల్సిందే. హీరోగానే కాకుండా సపోర్టింగ్ రోల్స్ లో కూడా చేయడం మొదలుపెట్టారు. ఇప్పటికే ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన రాజశేఖర్ కు అదేమీ ఆశించిన ఫలితాన్ని అందించలేదు. ఇక ప్రస్తుతం బైకర్ సినిమాలో మంచి పాత్ర చేస్తున్నాడు. ఒకపక్క సపోర్టింగ్ రోల్స్ లో నటిస్తూనే ఇంకోపక్క హీరోగా కూడా రాబోతున్నాడు. తాజా సమాచారం ప్రకారం తమిళ్ లో సూపర్ హిట్ అయిన లబ్బరు పందు సినిమాను రీమేక్ చేస్తున్నట్లు తెలుస్తోంది. హరీష్ కళ్యాణ్, దినేష్, శ్వాసిక, సంజన కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి భారీ విజయాన్ని అందుకుంది. ఇక ఇదే సినిమా ఓటీటీలో తెలుగు వెర్షన్ లో కూడా రిలీజ్ అయ్యి ఇక్కడ కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఆ సినిమానే రాజశేఖర్ రీమేక్ చేస్తున్నాడు. ఇందులో దినేష్ పాత్రలో రాజశేఖర్ నటిస్తుండగా.. హరీష్ కళ్యాణ్ పాత్రలో విశ్వదేవ్ రాచకొండ నటిస్తున్నాడు. ఇక హీరోయిన్ గా రాజశేఖర్ కుమార్తె శివాని నటిస్తుంది. సినిమా మొత్తానికి హైలైట్ అంటే.. శ్వాసిక పాత్రనే అని చెప్పాలి. క్రికెట్ అంటే పిచ్చి ఉన్న భర్తను.. ఆ పిచ్చి మాన్పించి, అందరి ముందు గౌరవంగా నిలబడాలని, ప్రేమించి పెళ్లి చేసుకొని బయటకు వచ్చాకా.. తన కుటుంబానికి అల్లుడును గొప్పగా చూపించాలని ఆరాటపడే పాత్రలో ఆమె ఎంతో అద్భుతంగా నటించింది. ఆ పాత్ర ఎవరు చేస్తారు అనే డైలమా నేటితో తీరిపోయింది. రాజశేఖర్ భార్యగా శివగామి రమ్యకృష్ణను అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ పాత్రకు ఆమె పర్ఫెక్ట్ అని చెప్పొచ్చు. అంతేకాకుండా రాజశేఖర్- రమ్యకృష్ణ



జోడీకి సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. అల్లరి ప్రియుడు లాంటి హిట్ తరువాత వీరిద్దరి కాంబోలో దీర్ఘ సుమంగళీ భవ, బలరామ కృష్ణులు సినిమాలు వచ్చాయి. 1998 తరువాత ఈ జంట మళ్లీ కలిసి కనిపించలేదు. దాదాపు 27 ఏళ్ళ తరువాత మరోసారి ఈ జంట ఈ రీమేక్ తో కలవనున్నారు. అప్పటి కెమిస్ట్రీ ఇప్పుడు కూడా వర్క్ అవుతూ అవుతుందని అంటున్నారు. మరి ఇందులో ఎంత నిజముంది అనేది తెలియాల్సి ఉంది.

## పట్టాలకెక్కనున్న జై హనుమాన్

తేజా సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన 'హనుమాన్' కి సీక్వెల్‌గా 'జై హనుమాన్' చిత్రాన్ని ప్రకటించారు దర్శకుడు ప్రశాంత్. ఇందులో ప్రధాన పాత్రలో కన్నడ స్టార్ నటుడు రిషబ్ శెట్టి పోషించనున్నారు. ఈ సినిమాను అనౌన్స్ చేసి చాలా కాలమే అయింది. దీనికి సంబంధించి రిషబ్ లుక్‌ను కూడా విడుదల చేశారు. కానీ ఇంకా కార్యరూపం దాల్చలేదు. అయితే రిషబ్ బిజీగా ఉండటం, డేట్స్ కుదరక ఈ సినిమా ఇంకా సెట్స్ మీదకి వెళ్లలేదని టాక్. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం పట్టాలెక్కేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. వచ్చే ఏడాది జనవరి నుంచి రిషబ్ వరుసగా ఐదారు నెలలు ప్రశాంత్ వర్మకి కాల్షీట్స్ ఇచ్చినట్లు చిత్ర బృందం నుంచి సమాచారం అందింది. ఈ చిత్రం కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది శుభవార్తే అవుతుంది.అయితే ఈ సినిమా డిలే అవ్వడానికి దర్శకుడు ప్రశాంత్ వర్మ, ÷-రెమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నిరంజన్ రెడ్డితో ఉన్న విభేదాలు, ఆర్థిక లావాదేవీలు కూడా ఓ కారణమని తెలుస్తుంది. అయితే దర్శకనిర్మాతలు ఇద్దరు ఆ రచ్చను ఫిల్మ్‌ఛాంబర్‌లో పెట్టారు. వారే ఇష్యూకి సొల్యూషన్ ఇస్తారని దర్శకుడు ఇటీవల ఓ లేఖ ద్వారా తెలిపారు.




## NBK111 మూవీలో బాలయ్య సరసన లేడీ సూపర్ స్టార్ నయనతార.




**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) నవంబర్ 18 :**
నందమూరి బాలకృష్ణ – గోపీచంద్ మాలిని కాంబినేషన్లో కొత్త చిత్రం NBK111 ప్రకటించారు. భారీ బడ్జెట్ తో వృద్ధి సినిమాస్ నిర్మిస్తున్న ఈ సినిమా హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా రూపొందిందుకుంటుంది. ఇందులో బాలయ్య ద్విపాత్ర అభినయం చేస్తారని సమాచారం, ఇవాళ నాయనతార పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ స్పెషల్ వీడియోను రిలీజ్ చేశారు NBK111 ప్రాజెక్ట్ లోకి క్వీన్ కు స్వాగతం అని రాసుకొచ్చారు . శ్రీరామరాజ్యం, జైసింహ ,సింహ తర్వాత బాలయ్య – నయనతార కాంబోలో మళ్లీ కలవడం అభిమానుల్లో భారీ క్రేజీ నింపింది.

## ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి కొత్త అప్డేట్ : హరీష్ శంకర్


**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) నవంబర్ 18 :**

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో తెరకెక్కిస్తున్న "ఉస్తాద్ భగత్ సింగ్"" మూవీ నుంచి డిసెంబర్ లో సాంగ్ రిలీజ్ చేస్తామని దర్శకుడు హరిశంకర్ తెలిపారు. హరిహర వీరమల్లు , ఓజి తరవాత పవన్ కళ్యాణ్ నుంచి వస్తున్న మూవీ "ఉస్తాద్ భగత్ సింగ్". ఈ ప్రాజెక్టు ఎట్టికెలకు పూర్తయింది . పవన్ కళ్యాణ్ సంబంధించిన పార్ట్ పూర్తయింది. గబ్బర్ సింగ్ వంటి బ్లాక్ బాస్టర్ తర్వాత హరి శంకర్ – పవన్ కళ్యాణ్ కలయికలో లో రానున్న సినిమా కాబట్టి భారీ అంచనాలున్నాయి. వచ్చే ఏడాది ప్రథమార్తం లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. రాశిఖన్నా, శ్రీ లీల హీరోయిన్లుగా నటిస్తుండగా, దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.




## జక్కన్న వ్యాఖ్యలపై వానరసేన మండిపాటు




ఇటీవల హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన 'వారణాసి' సినిమా టైటిల్స్ గ్లింప్స్ వేడుకలో జక్కన్న చేసిన వ్యాఖ్యలు తమ మనోభావాలను దెబ్బతీశాయని రాష్ట్రీయ వానరసేన ఎస్ఎస్ రాజమౌళిపై సరూర్ నగర్ పోలీసుకు ఫిర్యాదు ఫిర్యాదు చేశారు. ఆయన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని, రాజమౌళి పై కేసు నమోదు చేయాలని వినతి పత్రం అందజేశారు. భవిష్యత్తులో ఎవరూ హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ వానరసేన సంఘం సభ్యులు పోలీసులను కోరారు. రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన కార్యక్రమంలో సాంకేతిక సమస్య తలెత్తింది. రాజమౌళి బాధతో పాటు అసహనానికి గురయ్యారు. స్టేజి మీద ఆయన మాట్లాడుతూ.. 'నాకు దేవుడి మీద నమ్మకం లేదు. నా తండ్రి విజయేంద్రప్రసాద్ నాతో మాట్లాడుతూ.. 'టెన్షన్ పడకు. అంతా హనుమ చూసుకుంటాడు. వెనకుండి నడిపిస్తాడు' అన్నారు. కానీ, సాంకేతిక లోపం కారణంగా ఈవెంట్ ఆగినపుడు ఇలాగేనా నడిపించేది అని కోపం వచ్చింది. నా భార్య రమాకు హనుమాన్ అంటే చాలా ఇష్టం. కానీ, ఎందుకిలా అయిందని నాకు కోపం వచ్చింది' అని అన్నారు. ఇదిలా ఉండగా మరో చిక్కులో ఇరుక్కున్నారు రాజమౌళి. హనుమంతుడిపై చేసిన వ్యాఖ్యలు వివాదం కొనసాగుతుండగా 'వారణాసి' టైటిల్ పై ఫిల్మ్‌చాంబర్‌లో మరో నిర్మాత ఫిర్యాదు చేశారు. ఈ టైటిల్ తాను ఎప్పుడో రిజిస్టర్ చేసినట్లు తెలిపారు.

## నటి హేమ తల్లి కన్నుమూత.. వెక్కి వెక్కి ఏడ్చిన సీనియర్ నటి



తెలుగు చిత్ర పరిశ్రమలో లేడీ కమెడియన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ప్రేక్షకులను నవ్విస్తూ, భావోద్వేగాలకు గురిచేస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి హేమ దుఃఖ సాగరంలో మునిగిపోయింది. ఆమె తల్లి కోళ్ల లక్ష్మి (80) కన్నుమూశారు. సమాచారం ప్రకారం, గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధులతో పాటు పలు అనారోగ్య సమస్యలు భాదపడుతున్న లక్ష్మి సోమవారం రాత్రి (నవంబర్ 17) ఆకస్మికంగా తుదిశ్వాస విడిచారు. తల్లి మరణవార్త తెలిసిన హేమ వెంటనే తన స్వగ్రామం రాజోలు చేరుకున్నారు. హేమ తల్లి పార్థివ దేహాన్ని చూసి ఆమె బోరున విలపించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇప్పటికే సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు పెద్ద ఎత్తున సంతాపం తెలియజేస్తున్నారు. గతంలో డ్రగ్స్ కేసులో అరెస్టై బయటకు వచ్చిన సమయంలో కూడా హేమ మాట్లాడుతూ,నేను జైలుకెళ్లడం చూసి మా అమ్మ తట్టుకోలేకపోయింది%ా% అప్పటి నుంచి ఆమె ఆరోగ్యం క్షీణించింది" అని చెప్పిన విషయం మరోసారి గుర్తు చేసుకుంటున్నారు అభిమానులు. లక్ష్మి అంత్యక్రియలు నేడు రాజోలులో ఆమె కుమారుడు కోళ్ల శ్రీనివాస్ వద్ద నిర్వహించారు. తల్లి మరణంతో తీవ్ర వేదనలో ఉన్న హేమ తన తల్లితో దిగిన పలు పాత ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. హేమ కుటుంబానికి సెలబ్రిటీలు, ఫ్యాన్స్ తరపున అనేకమంది సంతాపం తెలియజేస్తున్నారు. అప్పుడెప్పుడో వచ్చిన క్షణ క్షణం నుంచి మొన్నటి దాకా సినిమాలు చేస్తూనే ఉందీ హేమ. దాదాపు 250కు పైగా సినిమాల్లో లేడీ కమెడియన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా అద్భుతంగా నటించిన హేమ కాంట్రవర్సీస్‌తో వార్తలలో నిలుస్తుంది. మా ఎలక్షన్స్ సమయంలో హాట్ హాట్ కామెంట్స్ చేసిన హేమ గతేడాది సంచలనం సృష్టించిన బెంగళూరు రేవ్ పార్టీ కేసులో పాల్గొందని అనేక వార్తలు నెట్టింట హల్‌చల్ చేశాయి. ఆ సమయంలో ఆమెని అరెస్ట్ చేసి విడుదల చేశారు. కెరీర్ పీక్ లో ఉండగానే ఓ అబ్బాయిని ప్రేమించి పెళ్లి చేసుకుంది హేమ.

## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న బాలకృష్ణ, బోయపాటి శ్రీను




టాలీవుడ్ కథానాయకుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దర్శకుడు బోయపాటి శ్రీను కలిసి మంగళవారం ఉదయం సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. వీరితో పాటు చిత్ర నిర్మాత గోపీ అచంట కూడా ఉండడం విశేషం. బోయపాటి శ్రీను, బాలకృష్ణ కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం అఖండ 2, అఖండ చిత్రానికి సీక్వెల్‌గా ఈ చిత్రం రాబోతుంది. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ విజయవంతం కావాలని చిత్రబృందం సింహాచలం అప్పన్న స్వామిని దర్శించుకుంది. అంతకుముందు బాలయ్య కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకొని బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆయనను ఆశీర్వదించి స్వామి వారి ప్రసాదం అందించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలను చిత్రబృందం ఎక్స్ వేదికగా విడుదల చేసింది.

## 'ఉరి' దర్శకుడితో రణ్‌వీర్ సింగ్ మూవీ.. 'ధురంధర్' ట్రైలర్ రిలీజ్

బాలీవుడ్ స్టార్ నటుడు రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ధురంధర్' . ఈ సినిమాకు నేషనల్ అవార్డు విన్నర్ ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. 'ఉరి: ది సర్జికల్ స్ట్రైక్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్న రెండవ చిత్రం ఇది. దీంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ ట్రైలర్ చూస్తుంటే రణ్‌వీర్ సింగ్ ఇందులో రా ఏజెంట్‌గా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. స్పైగా పాకిస్తాన్‌కి వెళ్లిన రణ్‌వీర్ సింగ్ జీవితంలో ఎదురైన సంఘటనలు ఏంటి అనేది ఈ సినిమా స్టోరీ. ఫుల్ యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. రణ్‌వీర్ సింగ్‌తో పాటు సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్ వంటి భారీ తారాగణం ఈ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు.



# మాదక ద్రవ్యాల వినియోగ దుష్పరిణామాల పై ప్రజలు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు

**- నషా ముక్త భారత్ అభియాన్ ప్రోగ్రామ్ ను విజయవంతంగా నిర్వహించాలి..**

**- దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ రాష్ట్ర సంచాలకులు బి. శైలజ**




**వెలుతురు హైదరాబాద్ నవంబర్ 18:**
నషా ముక్త్ భారత్ అభియాన్ 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగ దుష్పరిణామాల పై ప్రజలు, విద్యార్థులలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రములో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్రంలో ఉన్న అన్ని శాఖల ప్రత్యేక కార్యదర్శులకి, కార్యదర్శులకి, జిల్లా




కలెక్టర్ ల కు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుటకు ఆదేశాలు జారీ చేశారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి మన రాష్ట్రంలో నోడల్ ఏజెన్సగా సంచాలకులు, దివ్యాంగులు, వయోవృద్ధులు , ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ, తెలంగాణ ప్రభుత్వం ఉందని సంచాలకులు బి శైలజ తెలిపారు.. ఈ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యక్రమము గాంధీ మెడికల్ కాలేజీ లో ఇట్టి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమములో డ్రగ్ ది –ఏడిక్షన్ కల్చరల్ ప్రోగ్రామ్, వీధి నాటకాలు, మొదలగునవి వీటి తో పాటు అవగాహన ప్రతిజ్ఞ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఈ కార్యక్రమములో (3000) మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారని తెలిపారు. యస్ సి, యస్ టి , దివ్యాంగులు, వయోవృద్ధులు , ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ, ఆధ్వర్యములో ప్రోగ్రాం జరిగిందని , రాష్ట్ర నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ సందీప్ శాండిల్య , అనిత రామచంద్రన్ ఐ. ఏ. యస్, కార్యదర్శి, బి. శైలజ, సంచాలకులు, దాసరి. హరి చందన , జిల్లా కలెక్టర్, హైదరాబాద్ తదితరులు పాల్గొన్నారని ఆమె తెలియజేశారు.

**ప్రోగ్రాం హైలెట్స్ :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు సెక్రటిరియట్ నందు అన్ని విభాగాలు, అన్నీ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రతిజ్ఞ కార్యక్రమాలు , రాష్ట్రమంతటా విజయవంతంగా కొనసాగాయి.. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, స్వయం సహాయక సంఘాలలో, మున్సిపాలిటీలలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాటశాలలో, కళాశాలలో ఈ కార్యక్రమం కొనసాగింది.. అన్ని జిల్లా కేంద్రాలలో, మండల కేంద్రాలలో జిల్ల సంక్షేమ అధికారుల ద్వారా ప్రోగ్రాం నిర్వహించారు. ఈ ప్రతిజ్ఞ కార్యక్రమములో ప్రభత్వ ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ లు, ఇతర జిల్లా అధికారులంతా పాల్గొన్నారు. ఈ మాస్ ప్రతిజ్ఞ కార్యక్రమములో సుమారుగా (50) లక్షల నుండి (60) లక్షల మంది మరియు ఆన్లైన్ ద్వారా ప్రోగ్రాంలో పాల్గొన్నారు.








# చిన్న పిల్లల మిస్సింగ్ కేసులు

**- దత్తత నిబంధనలు సరళీకరించాలని సుప్రీం సూచన**




**న్యూఢిల్లీ,నవంబరు18( వెలుతురు):**
ఇటీవల పలు రాష్ట్రాల్లో చిన్నారుల మిస్సింగ్ పై మీడియాలో వార్తలు సుప్రీంకోర్టు దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో చిన్నారుల మిస్సింగ్‌పై న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. ప్రతి ఎనిమిది నిమిషాలకొక చిన్నారి మిస్ అవుతున్నారనే వార్తలు వస్తున్నాయని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న తెలిపారు. ఈ క్రమంలో దత్తత నిబంధనలు సరళీకృతం చేయాలని సూచించారు. పిల్లల దత్తత నిబంధనలు కఠినతరంగా ఉండటం వల్ల అక్రమ పద్ధతుల్లో దత్తత తీసుకుంటున్నారని వ్యాఖ్యానించారు నాగరత్న. చిన్నారుల మిస్సింగ్ అంశంపై జిల్లాకు ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేయాలని గత విచారణలో సూచించింది సుప్రీంకోర్టు. తెలంగాణలో అక్రమ దత్తత వ్యవహారంలో పలు కేసులు బయటకు వచ్చాయని న్యాయవాది గుర్తుచేశారు. ఈ విషయంపై అన్ని రాష్ట్రాలతో సమావేశాలు నిర్వహించేందుకు కొంత సమయం ఇవ్వాలని కోరారు అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి.

# అదుపుతప్పి ప్రమాదానికి గురైన బస్సు

**- 8మంది ప్రయాణజకులకు తీవ్ర గాయాలు**



**విజయవాడ,నవంబరు18( వెలుతురు):**
మరో ట్రావెల్స్ బస్సు రోడ్డు ప్రమాదానికి గురైంది. జాతీయ రహదారిపై లారీని ఓవర్‌టేక్ చేస్తుండగా అదుపు తప్పిన బస్సు దానిని ఢీకొట్టింది. దీంతో ఎనిమిది మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన ఎన్టీఆర్ జిల్లా నందిగామ వద్ద జరిగింది. కే. కావేరీ ట్రావెల్స్‌కు చెందిన స్లీపర్ బస్సు హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తున్నది. ఈ క్రమంలో నందిగామ వద్ద జాతీయ రహదారిపై లారీని ఓవర్ టేక్ చేస్తుండగా బస్సుపై డ్రైవర్ అదుపు కోల్పోయాడు. దీంతో అది లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం ధాటికి బస్సు ఎడమ వైపు నుజ్జునుజ్జు అయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని దవాఖానకు తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నారని చెప్పారు. కాగా, ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# రాజధాని ఢిల్లీలో మరోమారు బాంబు బెదరింపులు

**- పాటియాల కోర్టు తదితర ప్రాంతాల్లో స్క్వాడ్ తనిఖీలు**

**న్యూఢిల్లీ,నవంబరు18( వెలుతురు):**
దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. రాజధానిలోని పలు కోర్టులు, పాఠశాలలే లక్ష్యంగా బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన పోలీసులు వెంటనే భద్రతా చర్యలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. సాకేత్ కోర్టు, పాటియాలా హౌస్ కోర్టు, తీస్ హజారీ కోర్టు సహా ఇతర జిల్లా కోర్టులకు మంగళవారం ఉదయం బాంబు బెదిరింపులు వచ్చాయి. అంతేకాదు నగరంలోని ద్వారకా, ప్రశాంత్ విహార్ ప్రాంతాల్లోని సీఆర్‌పీఎఫ్ పాఠశాలలను లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడ్డారు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే భద్రతా చర్యలు చేపట్టారు. బృందాలుగా విడిపోయి కోర్టులు, పాఠశాలల ప్రాంగణాలకు చేరుకున్నారు. ముందు జాగ్రత్త చర్యగా కోర్టు ప్రాంగణాలతోపాటూ పాఠశాలలను ఖాళీ చేయించిన అధికారులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. అంతేకాదు, నగరంలోని అన్ని జిల్లా కోర్టుల్లోని సిబ్బందిని అప్రమత్తం చేసి భద్రతా తనిఖీలు చేపట్టారు. ప్రస్తుతం సోదాలు కొనసాగుతున్నాయి. మరోవైపు ఈ బెదిరింపు మెయిల్‌పై అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రాజధానిలో భారీ ఉగ్ర కుట్రకు ప్లాన్ అంటూ వార్తలు వస్తున్న వేళ బాంబు బెదిరింపులు కలకలం రేపాయి.

# ఆత్మాహుతిని సమర్థిస్తూ సంచలన వీడియో

**- బయటపడ్డ డాక్టర్ ఉమర్ నబీకి చెందిన వీడియో**



**న్యూఢిల్లీ,నవంబరు18( వెలుతురు):**
ఢిల్లీ పేలుడు కేసులో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. తాజాగా ఎర్రకోట వద్ద ఆత్మాహుతి దాడికి పాల్పడిన డాక్టర్ ఉమర్ నబీకి చెందిన సంచలన వీడియో బయటకు వచ్చింది. పేలుడుకు ముందు అతడు సూసైడ్ బాంబింగ్ గురించి మాట్లాడాడు. అందులో అతడు ఆత్మాహుతి దాడిని సమర్థిస్తూ మాట్లాడాడు. సూసైడ్ బాంబింగ్ గురించి అందరూ తప్పుగా అర్థం చేసుకుంటారని.. వాస్తవానికి అదొక బలిదాన ఆపరేషన్‌గా అతడు అభివర్ణించారు. 'ఆత్మాహుతి బాంబు దాడికి వ్యతిరేకంగా అనేక వాదనలు ఉన్నాయి. మరణంపై ఉన్న సహజ అంచనాలకు వ్యతిరేకంగా ఓ వ్యక్తి నిర్దిష్ట సమయంలో, నిర్దిష్ట ప్రదేశంలో కచ్చితంగా చనిపోతాడని భావించడాన్ని బలిదాన ఆపరేషన్ అంటారు' అంటూ ఉమర్ ఆ వీడియోలో వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ వీడియో సంచలనం రేపుతోంది.







Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com